సంపుటము - IV
నెం: 1

29 ఆగస్టు, 1996,
గురువారము,
(శక సం. 1918,
భాద్రపదం - 7)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. వాయిదా తీర్మానము గురించి. | .. | 1 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. | 3 |
| 3. | స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు. | .. | 29 |
| 4. | సభా కార్యక్రమము : అల్మట్టి డ్యాం గురించి. | .. | 33 |
| 5. | జీరో అవర్. | .. | 50 |
| 6. | అర్జీల సమర్పణ. | .. | 60 |
| 7. | రూలు - 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన విషయము : రాష్ట్రంలో వచ్చిన తుఫాను వలన కలిగిన నష్టం గురించి. | .. | 62 |
| 8. | 1996-97 సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ. (నాల్గవరోజు). | .. | 78 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఎనిమిదవ సమావేశము : ఏడవ రోజు)

---

గురువారము, 29 ఆగస్టు, 1996.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానం గురించి

(All the Hon. Members of Congress, C.P.I. and C.P.M. rose from their seats and tried to speak at a time)

Sri P. Nageshwar Rao (Khammam):- Sir, we have given an Adjournment Motion. Karnataka says, it will not allow anobody to see the Almatti. Andhra's interest will be defeated. Situation has completely changed. There is vast change.

Mr. Speaker:- I have received.

Sri Kanna Lakshminarayana (Pedakurapadu):- Sir, one mention.

Mr. Speaker:- No mention.

Sri P. Nageshwar Rao:- Sir, thee is a vast change. We have given an Adjournment Motion.

Mr. Speaker:- Let me tell.

(Interruptions)

Let me read. I am not allowing anything. I have received an Adjournment Motion notice from : Sarvasri Ch. Vittal Reddy, P. Nageshwar Rao, Vanka Satyanarayana, K. Subba Raju, Ch. Rajeshwar Rao regarding the statement of the Karnataka Chief Minister, which appeared in the papers, with regard to Almatti dam. It has been disallowed. If you want to raise it, you can rise during Zero Hour and I will give you chance.

Sri P. Nageswar Rao:- Sir, there is vast change in the situation.

Mr. Speaker:- Already it has been discussed twice. You can raise after Question Hour.

(Repeated interruptions)

After Question Hour I will permit you. Please let us save time. It has been discussed twice.

Sri M. Kodanda Reddy:- One small submission, Sir.

Mr. Speaker:- No submission now. I don't permit anything. After Question Hour I will hear you. Now Question No. 2369.

(The Minister for Major Irrigation started reading the Answer amidst repeated interruptions from Oppositon).

Sri M. Kodanda Reddy:- Sir, one minute. There is one submission.

Mr. Speaker:- After Question Hour you can tell. I will hear you after Question Hour. Please resume your seat. Let us not waste time. We have discussed the issue twice.

(The Opposition Members resumed their seats)

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు నీటి కేటాయింపు

51–

*2363–(బి).– సర్వశ్రీ పి. రామసుబ్బారెడ్డి (జమ్మలమడుగు), జీ. వీరశివా రెడ్డి (కమలాపురం):– పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తుంగభద్ర ప్రాజెక్టునుండి కడప జిల్లా మైలవరం ఆనకట్టకు ఏటా 4 టి.ఎం.సి.ల నీటిని వదలుతున్నారా; లేనిచో, అందుకుగల కారణాలేమి;

(ఆ) మైలవరం ఆనకట్టనుండి రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు కేటాయించిన నీటి పరిమాణమెంత;

(ఇ) రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు నీటిని మళ్ళించినందున మైలవరం ఆనకట్ట ఆయకట్టుకు ఏర్పడిన నీటి కొరతను ఎదుర్కొనేందుకు తీసుకొన్న చర్యలేమి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) కృష్ణా జిల్లా వివాదాల ట్రిబ్యునలు తీర్పు ప్రకారం, తుంగభద్ర ప్రాజెక్టు ఎగువస్థాయి కాలువ వ్యవస్థకు 32.50 టి.ఎం.సి.ల నీటిని కేటాయించడమయింది. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువస్థాయి కాలువ వ్యవస్థ క్రింద, మైలవరం డ్యామ్ ఒక భాగంగా ఉంది. మైలవరం డ్యామ్‌కు 4 టి.ఎం.సి.ల నీటిని కేటాయించడం జరిగింది. కాలంగడిచిన కొద్దీ, తుంగభద్ర డ్యామ్ క్రింద వినియోగించుకోదగు నీటి పరిమాణం, మొట్టమొదటొ ఆశించిన 212 టి.ఎం.సి.ల పరిమాణంలో, సుమారు 80 శాతానికి తగ్గిపోయింది. అందు వేత, 4 టి.ఎం.సి.ల అసలు కేటాయింపుకుగాను దామాషా కేటాయింపు ప్రకారం 3.20 నుండి 3.25 టి.ఎం.సి.ల వరకు మైలవరం డ్యామ్‌కు ప్రతి సంవత్సరం నీటిని విడుదల చేయడమవుతున్నది.

(ఆ) రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు, 1వ దశకు 1.30 టి.ఎం.సి.ల నీటి పరిమాణాన్ని కేటాయించడమయింది.

(ఇ) సమగ్ర నీటి లభ్యతను, ఇతర ప్రాజెక్టుల అవసరాలను పరిగణనలోకి తీసుకొన్న తరువాత, ఎగువ స్థాయి కాలువ వ్యవస్థకు నీటి కేటాయింపును పెంచవలసిందిగా ఎప్పటికప్పుడు తుంగభద్ర బోర్డును కోరడమవుతున్నది.

శ్రీ జి. వెంకటనాయుడు (ధర్మవరం):– అధ్యక్షా, తుంగభద్ర బోర్డునుంచి హెచ్.ఎల్.సి. ద్వారా అనంతపూర్‌కి 32 1/2 టి.ఎం.సి.ల నీరు కేటాయించడం జరిగింది. అయితే ఇందులో నాలుగు టి.ఎం.సి.ల నీరు మైలవరం డ్యాంకి వదులుతున్నారు. అయితే ఈ 32 1/2 టి.ఎం.సి.ల నీటికి బదులుగా ఇప్పుడు 23 1/2 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే అనంతపూర్‌కి తుంగభద్ర డ్యాంనుంచి కేటాయించడం జరిగింది. ఈ నాలుగు టి.ఎం.సి.ల నీటినుంచి మూడు టి.ఎం.సి.ల నీరు మైలవరం డ్యాంకి పోవాల్సి ఉంది. అయితే, అనంతపురం జిల్లాలో బనకచర్ల డ్యాంకి, 122 కిలో మీటర్ల దూరంలో మైలవరం డ్యాం ఉంది. ఈ 122 కిలో మీటర్ల దూరంలో పెన్నా నదికి నీరు వదులుతున్నారు. ఆ నీరు అంతా ఏటిలో ఇంకిపోతోంది. నాలుగు టి.ఎం.సి.లకు గాను ఒక్క టి.ఎం.సి. నీరు మాత్రమే మైలవరం చేరుకోంటోంది.

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న అడిగండి.

శ్రీ జి. వెంకటనాయుడు:– అందుకని పి.ఎ.బి.ఆర్. డ్యాం రైట్ కెనాల్ త్రవ్వారు. దానిగుండా ఈ మైలవరంకి నీటిని ఇవ్వడం జరిగితే 85 కిలో మీటర్ల దూరం తగ్గుతుంది. కేవలం 42 కిలో మీటర్లు చిత్రావతి నదినుంచి పోతుంది. ఆ విధంగా నీటిని సేవ్ చేయ వచ్చు. ప్రభుత్వం చర్యలు గైకొని ఆ నీటిని పెన్నా నది ద్వారా కాకుండా చిత్రావతి ద్వారా ఇప్పించినట్లయితే బాగుంటుంది. ఆ విధంగా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– గౌరవ సభ్యులు చెప్పినట్లు హెచ్.ఎల్.సి.కి గతంలో వచ్చిన విధంగా వస్తే రావలసినది 32.5 టి.ఎం.సి.లు అయితే సిల్‌టేషన్ వల్ల తుంగభద్ర డ్యాంలో నీటి పరిమాణం తగ్గడం వల్ల ఇప్పుడు 26.61 టి.ఎం.సి.లు మాత్రమే వస్తోంది. ప్రోరేటా ప్రకారంగా 4 టి.ఎం.సి.ల నీరు మైలవరం డ్యాంకి, తుంగ భద్ర డ్యాం లెవెల్‌కి అలకేట్ చేస్తే 105 కిలో మీటర్ల కర్నాటక బార్డర్‌వరకు, అక్కడనుంచి 189 కిలో మీటర్లు మిడ్ పెన్నార్ రిజర్వాయర్‌కి, అక్కడనుంచి 100 కిలో మీటర్లకు పైగా పెన్నానదిగుండా మైలవరం డ్యాంకు ప్రయాణం చేయాల్సి ఉంది. ఎవాపరేషన్ లాస్‌లు కానీ, సీపేజ్ కానీ తగ్గిన నీటి పరిమాణం ప్రోరేటా ప్రకారం సుమారుగా 2.5 టి.ఎం.సి.లు వచ్చే అవకాశం ఉంది. గౌరవ సభ్యులు సూచించినట్లు పి.ఎ.బి.ఆర్. నుంచి షార్ట్‌గా చేయడానికి ఏమైనా అవకాశం ఉందేమో పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియచేయడం జరిగింది.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):– అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే 32.5 టి.ఎం.సి.ల నీరు హెచ్.ఎల్.సి.కి అలాట్ చేసినప్పటికీ ఇంతవరకు ఎప్పుడు అంత నీరు రాలేదు. కేవలం 26 టి.ఎం.సి.లు మాత్రమే వచ్చింది. కర్నాటక ప్రాంతములో గండ్లు కొడుతున్నందున అది కూడా రాని సందర్భాలు ఉన్నాయి. ఎం.పి.ఆర్. నుంచి డిసెంబరు, జనవరి నెలలలో నీరు వదలడం వల్ల ఎప్పుడు రియలైజేషన్ జరుగలేదు. పెన్నా రివర్‌లోనే నీరు ఇంకి పోతోంది. ఎస్.ఆర్.బి.సి. నుంచి మైలవరం కెనాల్ ఎక్స్‌టెండ్ చేయడానికి అవకాశం ఉందని ఇందాక చెప్పారు. దానిని మీరు టేకప్ చేస్తారా? హెచ్.ఎల్.సి. నుంచి

మ్యైలవరంకి నాలుగు టి.ఎం.సి.ల నీరు వదులుతున్నారు. దానిని అనంతపూర్ జిల్లాకి కేటాయించడానికి అవకాశం ఉందా? శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేటాయించడానికి అవకాశం ఉందని చెప్పారు. దానిని ఈ ప్రభుత్వం పరిశీలిస్తుందా? ప్రత్యేకించి థర్మల్ పవర్ ప్రాజక్టుకి ఇచ్చే నీటినుంచి షేరు అదనంగా కేటాయించే అవకాశం ఉందా లేదా? తెలియజేయాలని కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 2.5 టి.ఎం.సి.ల నీరు ఏద్నైతే హెచ్.ఎల్.సి.కి ఉందో, అది చాలా సంవత్సరాలుగా రాని మాట వాస్తవమే. మ్యైలవరం డ్యాంకి కేటాయించిన నాలుగు టి.ఎం.సి.లు కూడా పెన్నా నదిలో సుదీర్ఘ ప్రయాణం చేయడంవల్ల రాని మాట కూడా వాస్తవమే. అదే విధంగా రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజక్టుకి 1.3. టి.ఎం.సి.ల నీటిని జనరేషన్ కోసం కేటాయించడం జరిగింది. ఈ లాస్లను తగ్గించడానికి తుంగభద్ర బోర్డు వారితో ఎప్పటికప్పుడు సంప్రదించి, నీటి పరిమాణం పెంచడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరడం కూడా జరిగింది. దీనితోబాటు
8.40 గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎస్.ఆర్.బి.సి. కానీ లేక కృష్ణా జలాలను దీనికి
ఉ. అనుసంధానం చేసి ఈ మ్యైలవరం డ్యాంకు 9 టి.ఎం.సి.ల కెపాసిటీ వున్న నీటి పరిమాణాన్ని టేకప్ చేయడానికి అవకాశం వుందని, అందుకొరకు ప్రయత్నం చేస్తున్నామని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):– అధ్యక్షా, ఇప్పుడు తుంగభద్ర డ్యాంకు 212 టి.ఎం.సి.ల నీరు రావలసి వుండగా, అది 80 శాతం తగ్గిపోయింది. అందుకు కారణాలు ఏమిటి? ఈ మ్యైలవరం డ్యాం క్రింద వున్న ఆయకట్టు ఎంత? మొదటి ఆయకట్టు ఎంత? ఇప్పుడు నీటి పరిమాణం తగ్గిన తరువాత ఆయకట్టు క్రింద ఎంత భూమి సాగులోకి వస్తుంది? ఈ డ్యాం కట్టినప్పుడు రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు నీటిని మనం ఎంత కేటాయించుకున్నాము?

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– తుంగభద్ర డ్యాంనుంచి మనకు నీరు తగ్గిపోవడానికి కల కారణాలను యింతకుముందు తమకు తెలిపాను. మొదటి కారణం ఇసుక మేట వేయడం. అలాగే సుమారు 105 కి.మీ. ఈ హెచ్.ఎల్.సి. కర్నాటకలో ప్రయాణం చేస్తున్నది. అక్కడ కొన్నిచోట్ల నీరు ట్యాపింగ్ చేయడం జరుగుతున్నది. అందుమూలంగా మనకు నీటి కేటాయింపులు తగ్గడం జరిగింది. మ్యైలవరం డ్యాం క్రింద కడప జిల్లాలో ఆయకట్టు క్రింద 75 వేల ఎకరాల భూమిని నిర్దేశించడం జరిగింది. అంటే మనకు 9 టి.ఎం.సి.ల నీరు కావలసి వుంది. అందులో 4 టి.ఎం.సి.ల నీరు హెచ్.ఎల్.సి. ద్వారా తుంగభద్ర నీరు లోకల్ క్యాచ్మెంట్ ద్వారా మిగతా నీరు నిలువ చేసుకుని ఈ 75 వేల ఎకరాలకు నీరు యివ్వాలని నిర్దేశించారు. అయినప్పటికీ సుమారు 40, 50 వేల ఎకరాల భూమి మాత్రమే ఇరిగేట్ చేయబడుతున్నది. మిగతాది కాల్వల చివరి భూములు. కనుక అవి సాగు కాబడడం లేదు. అక్కడి వారికి నీరు సరిగా అందని మాట వాస్తవం

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నెక్రికల్):– అధ్యక్షా, ముప్పైరెండున్నర శతకోటి ఘనపటడుగుల నీరు మనకు కేటాయించారు. అది సిల్టేష్ ద్వారా 26 శతకోటి ఘనపుటడుగులకు తగ్గడం జరిగిందని చెప్పారు. అయితే ఈ తగ్గిన 6 శతకోటి ఘనపుటడుగుల నీటిని మనం కనీసం వరద నీరు వచ్చినప్పుడైనా రిజర్వాయరు కట్టుకుని నిల్వచేసుకునే అవకాశం ఉంటుంది. కనుక మన హక్కును మనం కాపాడుకునేందుకు వరదనీరు నిలువ చేసుకుని మలుపుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారా? కర్నాటక ప్రభుత్వంలో ఈ పద్ధతిలో వరదనీరు వాడుకునేందుకు మీరు చర్చించారా? రెండో విషయం మైలవరం రిజర్వాయరుకు 4 టి.ఎం.సి.లకుగాను 1.30 లు కేటాయించారు. మిగతా 9 టి.ఎం.సి.లు నీరు మనకు అవసరం అవుతాయి. అసలు నీరు తగ్గిపోయిందంటున్నారు, మరి ఇందుకు ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేస్తున్నారా? ఏ విధంగా చేస్తున్నారు?

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– మనకు నీరు రావలసిన దానికన్నా తగ్గిన మాట వాస్తవం. తుంగభద్ర డ్యాంలో సిల్ట్ వేసినందువల్ల కర్నాటక వారికి కూడా రావలసిన 138.9 టి.ఎం.సి.లకు గాను, 111.454 మాత్రమే వస్తున్నది. మరి ఆ దామాషా ప్రకారం మనకు రావలసిన నీరు 73.1 టి.ఎం.సి.కి గాను....

శ్రీ. ఎన్. రాఘవరెడ్డి:– వాళ్ళు మిగతా రూపంలో ఉపయోగించుకుంటున్నారు? మనకు కూడా అలా చేసుకునే....

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– మనం కూడా ప్రోరేటా ప్రకారం తగ్గించుకున్నాము. దానితోబాటు మన దగ్గర కూడా పెన్నా అహోబిలం రిజర్వాయరుకానీ, మైలవరం డ్యాంకానీ, మిగతా కొన్ని డ్యాములు, మిడ్ పెన్నార్ డ్యాం రిజర్వాయరు నీటిని స్ట్రెంగ్తెన్ చేసుకుని తుంగభద్ర డ్యాం ప్రాజెక్టు నీటితోబాటు స్థానికంగా వచ్చే నీటిని లోకల్ క్యాచ్‌మెంట్ ద్వారా నిలువచేసుకుంటే ప్రాబ్లం కొంత సాల్వ్ చేసుకునే అవకాశం ఉంటుంది. అదేవిధంగా తుంగభద్ర డ్యాంవరకు వరద నీరు వచ్చినప్పుడు ఎక్కువ నీరు కావాలని కర్నాటక వారిని కోరడం, ఈ విషయంలో, చర్చించడం జరిగింది. కొంతవరకు ఫలితాలు వస్తున్నాయి. పూర్తి ఫలితం రావడంలేదని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):– అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు స్పష్టంగా సమాధానములు యివ్వడం చాలా బాధాకరమైన విషయం. తుంగభద్ర డ్యాం ద్వారా 32 టి.ఎం.సి.ల నీరు రావలసి వుండగా అది 26 టి.ఎం.సి.ల నీరు మాత్రమే మనక వస్తున్నది. 6 టి.ఎం.సి.ల నీరు తగ్గింది. ఈ 6 టి.ఎం.సి.ల నీటిని, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు కోల్పోతున్నాయి. మరి ఈ విషయమై సమగ్రమైన చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు కూడా వున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం ఏవిధమైన చర్యలు చేపడుతున్నది? అసలు యిప్పుడు మనకు వస్తున్నాయంటున్న ఈ 26 టి.ఎం.సి.ల నీరైనా కరెక్టుగా మన బార్డరు వద్దకు చేరుతున్నాయా? ఎందుకంటే మన

వద్ద సరైన గేజ్ రీడింగ్స్ లేవు. కనుక ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించవల సిందిగా కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– మనకు హెచ్.ఎల్.సి. ద్వారా రావలసిన 32.5 టి.ఎం.సి.ల నీరుకొరకు మనం ప్రయత్నం చేస్తున్నాము. తుంగభద్ర ప్రాజెక్టు, తుంగభద్ర బోర్డు, జాయింట్ బోర్డు వుంది. దానికి ఆంధ్రప్రదేశ్ అధికారులు, కర్నాటక అధికారులు వున్నారు. వారు ఎప్పటికప్పుడు అవైలబిలిటీని-బట్టి, డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ వాటర్ను బట్టి చర్చలు చేసి మనకు రావలసిన నీరు వీలైనంత సక్రమంగా తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. మధ్యలో నీరును ట్యాప్ చేస్తున్నారంటున్నారు. మన వాక్కులను మనం కాపాడుకునేందుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మూడవ ప్రశ్నకు సరైన సమాధానం కావాలి. మైలవరం డ్యాం క్రింద వున్నటువంటి ఆయకట్టు భూముల సేద్యం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి. అసలు రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ వద్ద కావలసిన నీటి కోసం చర్యలు చేపట్టాలి. అసలు నష్టం వస్తున్నదా, లేదా? నష్టం జరగకపోతే ఫరవాలేదు. రెండో విషయం సిల్ట్ నేసిన దానిని తీయడానికి ఏదైనా ప్రయత్నాలు చేస్తున్నారా? అందుకోసం మోడర్నైజ్డ్ టెక్నాలజీని ఏమైనా అప్లయి చేస్తున్నారా, లేదా?

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– ఇప్పటివరకు వున్నటువంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మేజర్ డ్యాంలైన తుంగభద్రగానీ, ఎస్.ఆర్.ఎస్.పి. గానీ, నిజాంసాగర్ ప్రాజెక్టు గానీ సిల్ట్ రిమూవల్ సాధ్యం కాదని తెలియచేస్తున్నాను. భవిష్యత్తులో అవకాశం వుంటే తప్పకుండా ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అలాగే మైలవరం డ్యాంకు నీరు సరిపోకపోవడం మాట వాస్తవం. అందువల్ల ఈ 9 టి.ఎం.సి.ల నీటి కోసం లోకల్ క్యాచ్మెంట్ ద్వారాగానీ, లేక కృష్ణా జలాలను మళ్లించేందుకుగాను ఒక ప్రతిపాదన వుంది. దాని ద్వారా ఈ సమస్య పరిష్కరించడానికి అవకాశం వుంటుందని కూడా తమ ద్వారా మనవిచేస్తున్నాను.

## సింగరేణి బొగ్గు గనులనుండి బొగ్గు రవాణా

52–

*2849– శ్రీ వై. కృష్ణమూర్తి (పార్వతీపురం), శ్రీమతి వై. సీతాదేవి (ముదినే పల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) సింగరేణి బొగ్గుగనులనుండి బొగ్గును గూడ్సురైలు ద్వారా కాకుండా రోజుకు 250 లారీలద్వారా రవాణా చేస్తున్నందువలన విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం సంవత్సరానికి పదిలక్షల రూపాయలకు నష్టపోతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ధనరూపేణా నష్టాన్ని నిరోధించడమే కాక తక్కువ తూకాన్ని మరియు మార్గ మధ్యంలో గోప్యంగా జరిగే దొంగతనాలను అరికట్టుటకు గాను సింగరేణి బొగ్గుగనుల నుండి బొగ్గు రవాణా నిమిత్తం వ్యాగన్ల కేటాయింపును పొందుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

ముఖ్యమంత్రి తరపున, మద్యపాన నిషేధం అమలు శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) లింకేజి కమిటీ, 1995–96 సంవత్సరంలో విజయవాడ థర్మల్ విద్యుత్తు కేంద్రానికి ఈ క్రింది లింకేజిని ఆమోదించింది:

(ఎ) రైలుద్వారా తాల్చేర్‌లోని మహానంది బొగ్గు క్షేత్రాలనుండి 5·50 లక్షల మెట్రిక్ టన్నులు;

(బి) రోడ్డుద్వారా మణుగూరు సింగరేణి కాలరీలనుండి 1·2 లక్షల మెట్రిక్ టన్నులు. తదనుసారంగా, తాల్చేర్‌నుండి రైలుద్వారాను, సింగరేణి కాలరీలనుండి రోడ్డు ద్వారాను బొగ్గును రవాణా చేయడమవుతున్నది. ఒకలక్ష మెట్రిక్ టన్నుల బొగ్గును రోడ్డుద్వారా రవాణాచేస్తే అయ్యేవ్యయం, అదే పరిమాణాన్ని రైలుద్వారా రవాణాచేస్తే అయ్యే వ్యయంకంటే రూ. 52,00,000/– లు ఎక్కువగా వుంటుందని ఈ సందర్భంగా పేర్కొనడమయింది. అందుచేత, సింగరేణి కాలరీలనుండి విజయవాడ థర్మల్ విద్యుత్తు కేంద్రానికి రోడ్డుద్వారా 1·2 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణాచేస్తే రూ. 62,40,000 లను అదనంగా వ్యయం చేయాల్సిన అవసరముంటుంది.

(ఆ) విజయవాడ థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గును రవాణా చేయడంకోసం రైల్ వ్యాగన్ల కేటాయింపును పెంచాలనీ, రైలుద్వారా మాత్రమే పూర్తి లింకేజిని సమకూర్చాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ క్రమబద్ధంగా రైల్వే అధికారులను కోరుతున్నది. అయినప్పటికీ, అవసరమయిన మేరకు రైల్ వ్యాగన్లను సమకూర్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నందున, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ చేసుకొన్న విజ్ఞప్తిని అంగీకరించడానికి వీలుకాలేదు.

తూకంవేసిన తర్వాత మాత్రమే గమ్యస్థానం వద్ద చెల్లింపులను చేయడం జరుగుతున్నందున, తూకం తక్కువగా చేయడం, మార్గమధ్యంలో దొంగిలించడం అనే ప్రశ్న ఉత్పన్నంకాదు.

8·50 ఉ. డాక్టర్ జి. విజయరామారావు (గజ్వేల్):– అధ్యక్షా, బొగ్గును సింగరేణి గనులనుండి విజయవాడకు కాని విశాఖపట్నానికి కాని రవాణా చేస్తే రవాణా ఛార్జీలు అదనంగా మన మీద పడుతున్నాయి. రవాణా చేస్తున్న సందర్భంగా దొంగతనాల వల్ల, కొంత సరుకు పోతుంది. విద్యుత్ యూనిట్ రేటు పెరిగిపోతుంది. యూనిట్ విద్యుత్ రేటు పెరిగిన తరువాత, తెలంగాణా జిల్లాలు అయిన నిజామాబాదు, కరీంనగర్, హైదరాబాదు

ప్రాంతాలకు విద్యుత్‌ను తరలించడంవల్ల ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు, డిస్ట్రిబ్యూషన్ ఛార్జీలు వినియోగదారుని మీద పడుతున్నాయి. బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేసే బదులు ఎక్కడైతే బొగ్గు ఉత్పత్తి చేస్తున్నామో అక్కడ – రామగుండంలో, కాని వరంగల్ జిల్లాలోని భూపాల పల్లిలో, కాని విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏమైన ప్రతిపాదనలతో, ప్రభుత్వం ముందుకు వస్తుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇప్పుడు కొత్తగూడెం, రామంగుండంలో, ఉన్నటువంటి ఎన్.టి.పి.ఎస్., కె.టి.పి.ఎస్. విద్యుత్ కేంద్రాలే కాకుండా మనకు ఉన్నటువంటి ఇతర అవకాశాలనుబట్టి ఏర్పాటు చేసినటువంటి విజయవాడకు కాని, రాయల సీమ థర్మల్ పవర్ స్టేషన్‌కు కాని బొగ్గు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. మేము ప్రతి సంవత్సరం పూర్తిగా రైల్వేల మీదనే ఆధారపడి కోల్ లింకేజ్ ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అయినా సరే ఉన్నటువంటి వేగన్ల కొరత దృష్ట్యా కొంత రోడ్డు ద్వారా కూడా తీసుకొని వెళ్ళమన్నారు. కొత్తగూడెంనుంచి విజయవాడ థర్మల్ స్టేషన్‌కు పోయిన సంవత్సరం బొగ్గును తీసుకొని రావడం జరిగింది. వాళ్ళు ఇచ్చినటువంటి 1.2 మెట్రిక్ టన్నులు కూడా మేము వాడుకొంటూ పూర్తిగా రైల్వే ద్వారా వాడుకొన్న తరువాతనే అవసరం అయినప్పుడు రోడ్డు ద్వారా తీసుకోవడం జరుగుతున్నది. గత సంవత్సరం వి.టి.పి.ఎస్. భారతదేశంలోనే అత్యధికమైనటువంటి పి.ఎల్.ఎఫ్.ను సాధించింది. 91.7 పి.ఎల్.ఎఫ్.ను సాధించడం ద్వారా గత సంవత్సరం రాష్ట్ర అవసరాన్ని ఆదుకొన్న వి.టి.పి.ఎస్. కోసం మేము రోడ్డు ద్వారా బొగ్గును తీసుకొన్నామని చెప్పి మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కోనేరు నాగేశ్వరరావు:– అధ్యక్షా, బొగ్గును లారీల ద్వారా ట్రాన్స్‌పోర్టు చేస్తున్నారు. మా ఖమ్మం జిల్లాలో, మణుగూరు, ఇల్లందు, రెండుచోట్ల మైన్సు ఉన్నాయి. ఇల్లందునుంచి విజయవాడ 160 కిలోమీటర్లు ఉంటుంది. మణుగూరు నుంచి విజయవాడకు 200 కిలోమీటర్లు ఉంటుంది. మణుగూరునుంచి కొత్తగూడెం కె.టి.పి.ఎస్.కు ట్రాన్స్‌పోర్టు చేస్తే కొన్ని లక్షల రూపాయలు ఆదాయం మిగులుతుంది. విద్యుచ్ఛక్తి బోర్డు వారు కాంట్రాక్టర్లతో కుమ్మక్కుఅయి ఇల్లందు, మణుగూరు నుంచి విజయవాడకు కాకుండా కొత్తగూడెంకు ట్రాన్స్‌పోర్టు చేసే అవకాశం ఉందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, మణుగురునుంచి విజయవాడకు 170 కిలోమీటర్లు, ఇల్లందునుంచి విజయవాడకు 150 కిలోమీటర్లు దూరం ఉన్నది. బొగ్గు లభ్యతను బట్టి మనకు కావలసినటువంటి 1.2 మెట్రిక్ టన్నులు తీసుకొంటున్నాము. బొగ్గు నిల్వలు సమృద్ధిగా ఉన్నప్పుడు మేము రోడ్డుద్వారా ట్రాన్స్‌పోర్టును ఎంకరేజ్ చేయడంలేదు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం మణుగూరునుంచి తీసుకోవడం జరిగింది.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్):- అధ్యక్షా, మణుగూరునుంచి రోడ్ ట్రాన్స్‌పోర్టు ద్వారానూ, తాళ్చేర్‌నుంచి రైల్వేల ద్వారాను బొగ్గు వస్తున్న కారణంగా 62 లక్షల 40 వేల రూపాయలు నష్టం వస్తుందని చెప్పారు. లారీల ద్వారా వచ్చే బొగ్గుకి యూనిఫారంగా రేటు ఉందా? లేదా వేరియేషన్సు ఉన్నాయా? ఇంత తీవ్రమైన నష్టం వస్తుంది కాబట్టి నష్టాన్ని భర్తీచేయడం కోసం ప్రభుత్వం ఏమైనా చొరవ తీసుకొని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖద్వారా మాట్లాడి తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉందా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఓపెన్ టెండర్స్ పిలవడం, ఓపెన్ బిడ్సు ద్వారా మాత్రమే ఏది తక్కువ ఉంటే అది తీసుకొంటాము. గత సంవత్సరం ముఖ్య మంత్రిగారు రెండుసార్లు పర్సనల్‌గా రైల్వే మంత్రిగారిని కలవడం జరిగింది. చీఫ్ సెక్రటరీ రెండుసార్లు రైల్వే సెక్రటరీకి లెటర్సు వ్రాయడం జరిగింది. గత సంవత్సరం 12 సార్లు కేంద్ర ప్రభుత్వానికి వివిధ దశలలో, వ్యక్తిగతంగా కాని లెటర్ల ద్వారా కాని వేగన్ల కోసం సంప్రదించడం జరిగింది.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, అనేక టన్నుల బొగ్గును అక్కడ పనిచేస్తున్నటువంటి కార్మికులు వంటకొరకు ఉపయోగిస్తున్నారు. దానివల్ల వాళ్ల ఆరోగ్యాలు చెడిపోతున్నాయి. దుబారా కూడా జరుగుతున్నది. వారికి వంట గ్యాస్ సప్లయి చేసి బొగ్గుని ఆదా చేయడానికి ప్రభుత్వం ఏమైనా ముందుకు వస్తుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, చినమల్లయ్యగారు చెప్పినట్లుగా, సింగరేణి కాలరీస్ వారితో సంప్రదించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వారు ఏమి సమాధానం ఇచ్చారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము ప్రతి సంవత్సరం రైల్వే వేగన్ల ద్వారానే బొగ్గు రావాలని కోరుతున్నాము. అయితే లారీల ద్వారా కూడ కొంతవరకు లింకేజి ఇస్తున్నారు. గత సంవత్సరం 45 వేల మెట్రిక్ టన్నులకు లింకేజి ఇచ్చారు. 1993-94 48.90 లక్షల మెట్రిక్ టన్నులు లింకేజి ఇచ్చారు. 1994-95లో 64 లక్షల టన్నులు లింకేజి ఇచ్చారు. ఈ సంవత్సరం 78 లక్షల మెట్రిక్ టన్నులు లింకేజి ఇచ్చారు. ఎప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం అడిగే దానిని ఇచ్చే పరిస్థితిలో లేదు. మిగిలింది దానిని మాత్రం మనకు అవసరం అయిన మేరకు లారీల ద్వారా తెచ్చుకొంటున్నాము.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, లారీలనుంచి ట్రాన్సుపోర్టు అయ్యే బొగ్గుకు బోర్డు వారు అత్యధిక మొత్తంలో ట్రాన్సుపోర్టు ఛార్జీలు ఇచ్చారనే అభియోగం

ఉన్నది. అది ఎంతవరకు వాస్తవం? ట్రాన్సుపోర్టు ఇంతకుముందు తక్కువ ధరకు చేస్తామని చెప్పి ట్రాన్సుపోర్టు వారు విన్నపం చేసిన విషయం వాస్తవమేనా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఓపెన్ బిడ్సు ద్వారా తీసుకొన్నామని గతంలో చెప్పాను. తక్కువ ధరకు వచ్చిన వాళ్లను తీసుకోవడం జరిగింది. పురుషోత్తమ రావుగారూ, ఇంకా తక్కువ ధరకు పంపిస్తే తీసుకోడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ఇందులో ప్రధానమైన రెండు విషయాలు ఉన్నాయి. రైల్వే ద్వారా ట్రాన్సుపోర్టు కంటే రోడ్డు ద్వారా ట్రాన్సుపోర్టు చేసుకొంటే లక్ష మెట్రిక్ టన్నులకు సుమారు 52 లక్షల రూపాయలు అదనంగా చెల్లించవలసి వస్తుందని ప్రభుత్వం వారు చెబుతున్నారు. అంతేకాకుండా రోడ్డు ద్వారా ట్రాన్సుపోర్టు చేయడంవల్ల బొగ్గు దొంగతనం జరుగుతా వుంది. సరైన తూకం రావడం లేదు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిసారి బోగీలు ఇవ్వమని అడగడం, వారు ఇవ్వమని స్పష్టంగా చెప్పడం జరుగుతున్నది. గత సంవత్సరం రోడ్డుద్వారా ఎన్ని లక్షల టన్నులను ట్రాన్సుపోర్టు చేశారు? ట్రాన్సుపోర్టులో దొంగతనం జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకొన్నారో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గత సంవత్సరం 11.87 లక్షల మెట్రిక్ టన్నులు మేము లారీల ద్వారా ట్రాన్సుపోర్టు చేయడమైనది. గౌరవ సభ్యులు దొంగతనం విషయం చెబుతున్నారు. మేము అక్కడ దిగుమతి చేసేటప్పుడు తూకంవేసి ఇవ్వడం జరుగుతా వుంది. కాబట్టి దొంగతనం జరిగే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఇన్ని టన్నులు రైల్వే ద్వారాను ఇన్ని టన్నులు రోడ్డు ద్వారాను తీసుకోమని చెప్పి ఒక లింకేజి కేంద్ర ప్రభుత్వం స్పెసిఫిక్‌గా ఇస్తుంది. దాని ద్వారా తీసుకోవడం తప్ప మనకు వేరే మార్గం లేదని చెప్పి గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, సమస్య ఏమిటంటే 52 లక్షల రూపాయలా అంటే కాదు 62 లక్షల రూపాయలు అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితిలో వున్నపుడు ట్రాన్సుపోర్టుకు అదనంగా ఖర్చు పెడుతున్నామని చెప్పి రైల్వే మంత్రిగారి మీద ఒత్తిడిచేసి అడగాలని కోరుతున్నాను. దొంగతనం జరగడంలేదు, స్టాక్ డెలివరీ అప్పుడు మేము తూకం వేసి తీసుకొంటున్నామని అన్నారు. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు బియ్యం తూకంవేసి ఇవ్వవలసి వున్నది. కాని అక్కడ 90 కిలోలే వుంటాయి అన్నది మన అందరి అనుభవం. ఏమి ఉన్నా తీసుకోవలసి వుంటుంది. నష్టం ప్రజల నెత్తి మీద కొట్టాల్సిందే. ఎన్నిసార్లు చెప్పిన ప్రభుత్వం రెక్టిఫై చేయలేకపోతున్నది. ఇది కూడా అట్లాగే జరుగుతుందని నా అనుమానం. అక్కడ ఉన్నటువంటి నిజాయితీ గల ఆఫీసరు మీద ఆధారపడి ఉంటుంది. ఇవాళ రాష్ట్రంలో ఉన్నటువంటి అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్న దశలో, ఈ ప్రమాదం కూడా ఉంది. దానికి తగు జాగ్రత్తలు తీసుకోమని కోరుతున్నాను.

9.00 ఉ.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది.

Mr. Speaker:- Question No. 53 (1980) is postponed at the request of the Minister.

భారతీయ వైద్యాన్ని ప్రాచుర్యమొనర్చుట

54–

*2457– శ్రీ అసదుద్దీన్ ఒవైసి (చార్మినార్):– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భారతీయ వైద్య విధానాలను గ్రామస్థాయివరకూ ప్రాచుర్యమొనర్చుటకై రాష్ట్రాలకు సహాయమొనర్చుటకు కేంద్ర ప్రభుత్వమేదైనా పథకాన్ని రూపొందించిందా;

(ఆ) అయినచో, దానిని ఉపయోగించుకొని రాష్ట్రంలో భారతీయ వైద్య విధానాలను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి;

(ఇ) భారతీయ వైద్యాన్ని ప్రాచుర్యమొనర్చు నిమిత్తం, ప్రభుత్వోద్యోగులకు అల్లోపతిక్ ఔషధాల విషయంలోవలె భారతీయ వైద్య ఔషధాల ధరనుకూడా తిరిగి చెల్లించుటకు ప్రభుత్వం యోచిస్తుందా?

ఆరోగ్య, వైద్య శాఖమంత్రి (డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు):– (అ) లేదండి. అయినప్పటికీ, భారతీయ వైద్య విధానాల క్రింద బోధనా సంస్థలను మెరుగుపరచేందుకు నిర్దిష్టమయిన పథకం వుంది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) అవునండి. భారతీయ వైద్య విధానాలను జనరంజకం చేసేందుకు వీలుగా, ఈ వైద్యానికి అయ్యే వ్యయాన్ని, అలోపతిక్ వైద్య విధానాల సరళిలో ప్రభుత్వం ఉద్యోగులకు తిరిగి చెల్లించడమవుతున్నది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు):– కర్నూలులో యునాని వైద్యశాల ఒకటి ఉంది. రాష్ట్రములో ఉండేటటువంటి యునాని వైద్యశాలల్లో ఒకటి ప్రభుత్వ అధ్వర్యములో నడుస్తోంది. ఒకటి మాత్రం గ్రాంట్–ఇన్–ఎయిడ్ ద్వారా నడుస్తోంది. ప్రభుత్వం ఒకవైపు భారతీయ వైద్య విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని చెపుతూ రెండో వైపు ఈ యునాని వైద్య శాలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వరుసగా గ్రాంటు ఇవ్వడం లేదు. ఇవ్వకపోవడంవల్ల క్లోజ్ చేయడం జరుగుతోంది. వారు నోటీసు కూడా ఇచ్చారు.

ప్రభుత్వం వెంటనే దానికి గ్రాంట్స్ రిలీజ్ చేస్తారా? రాష్ట్రములో ఎన్ని యునాని, ఆయుర్వేద వైద్యశాలలు డాక్టర్స్ లేక మూతపడి వున్నాయి?

డాక్టర్ మెట్ల సత్యనారాయణ:- కర్నూలులో ఉన్నటువంటి యునాని వైద్యశాలకు, అలాగే మిగతా వైద్యశాలలకు పదకొండు కోట్ల రూపాయల చిల్లర నిధులు కావాలని చెప్పేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించడం జరిగింది. అది ఇంకా రాలేదు, వచ్చిన వెంటనే చూస్తాము. వైద్యుల కొరత ఉన్న మాట వాస్తవమే. సాధ్యమైనంత త్వరలో వైద్యుల పోస్టులు భర్తీచేయడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, through you, I would like to put a question to the Hon'ble Minister for Health. Still vacant posts of Compounders are lying in dispensaries. 80 Posts of Compounders are lying vacant for the last four years. The grant being given to them is not sufficient. The Unani Hospital at Charminar is exclusively for Unani. Ayurvedic Hospitals are also run there but we are not opposed to that. There is a proposal to shift it to a different place in the City. What is the Government thinking about it, Sir?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అక్కడ యూనానీకి సంబంధించి 180 పడకలు, ఆయుర్వేదానికి సంబంధించి 180 పడకలు మొత్తం 360 పడకలు ఉన్న మాట వాస్తవం. దానిని ఎర్రగడ్డకు తరలించాలనే ఒక ఆలోచనా సరళితో, అక్కడ ఒక భవన నిర్మాణం జరిగింది. ఆ భవనం నిర్మాణం పూర్తి అయి ఒక సంవత్సరం అయింది. ఇప్పటికి అక్కడ ఆక్యుపెన్సీ 40 పడకలవరకు పూర్తిచేయడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో దశల వారీగా ఇక్కడినుంచి షిఫ్టు చేయడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- ఈ భారతీయ వైద్య విధానంపట్ల కేంద్ర ప్రభుత్వం కూడా చాలా శ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది. మరి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంనుంచి గ్రాంట్స్ అందడం లేదంటున్నారు. కేంద్ర ప్రభుత్వం యునానీ, ఆయుర్వేదం, ఇంకా మిగతా భారతీయ వైద్యాలకు సంబంధించి గ్రాంట్స్ ఇస్తోందా, లేదా అన్నది స్పష్టంగా చెప్పాలి. హైదరాబాదు సిటీలో, రోజురోజుకు జనాభా పెరుగుతోంది. మేము ఆరోజు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు కానీ, గతములో, తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు కానీ, ఇప్పుడు తెలుగు దేశం ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా అక్కడ ఉన్న యునానీ, ఆయుర్వేద వైద్యశాలలు రెండూ కలిసి ఉన్నాయో దానిని మార్చకూడదని మేము మొదటినుంచి చెపుతున్నాము. ఎందు కంటే ఆయుర్వేద వైద్య పేద ప్రజలకు అందుబాటులో, ఉండడానికి వీలుగా ఆయుర్వేద వైద్య శాలను పాత పట్టణంనుంచి మార్చడం విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఒకరు మార్చాలి అంటారు, ఇంకొకరు మార్చకూడదు అంటే గవర్నమెంటు ఏమి చేస్తుంది?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– భారతీయ వైద్య విధానానికి కేంద్రం ఒక్కొక్క కాలేజీకి రూ. 10 లక్షల చొప్పున అయిదు సంవత్సరాలపాటు వైద్య కాలేజీకి ఇవ్వడం జరుగుతుంది. దీని కాలపరిమితి అయిదు సంవత్సరాలు దాకా పెట్టడం జరిగింది. ఈ అయిదు సంవత్సరాలల్లో, సంవత్సరానికి కాలేజీకి రూ. 10 లక్షల చొప్పున 1992–93 నుంచి ఇస్తే కాలపరిమితి అయిదు సంవత్సరాలు అయిన తరువాత అది రాష్ట్ర ప్రభుత్వ పథకంగా రూపొందించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తమద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– రాష్ట్రం మొత్తం మీద కర్నూలులో, ఒక్కచోటనే యునాని మెడికల్ కాలేజి ఉంది. అది మూడు సంవత్సరాలనుంచి మూతపడి ఉంది అని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఉన్నారు. అది మైనార్టీస్ కాలేజి. ఇదేనా మైనార్టీస్పై ప్రభుత్వ ప్రేమ అని మంత్రిగారిని అడుగుతున్నాను. గ్రాంటు ఇవ్వకుండా, దానిని తెరిపించడానికి ప్రయత్నం చేయకుండా దానికి సమాధానం కూడా చెప్పలేదు. ఎప్పుడు తెరిపిస్తారు? గ్రాంటు మంజూరు చేయిస్తారా? భారతీయ వైద్యం మీద సవతితల్లి ప్రేమ, అల్లోపతి మీద మోజు కనపరుస్తున్నారు. యునాని వైద్యం మీద శ్రద్ధ ప్రభుత్వానికి లేక పోవడం అనేది దీనివల్ల స్పష్టమవుతోంది. అనేక హాస్పిటల్స్ మూతపడ్డాయి. ఆ కాలేజీ ఎప్పటిలోగా తెరిపిస్తారు?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– కర్నూలులో ఉన్నటువంటి యునాని కాలేజీకి గ్రాంట్–ఇన్–ఎయిడ్ ఈ సంవత్సరం రిలీజ్ చేయడం జరిగింది. దీనిని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– చేయలేదు....

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– ఒకటి ఏమిటంటే ట్రూ అఫ్ ది స్టేట్ ఒక హాస్పిటల్ చార్మినార్ దగ్గర ఉన్న దాని గురించి ఈ హౌస్లోనే త్రి ఇయర్స్ బ్యాక్ హెల్త్ మినిస్టర్గారు ఒక అస్యూరెన్స్ ఇచ్చారు. ఆయుర్వేదానికి ఎర్రగడ్డలో బిల్డింగ్ కనస్ట్రక్షన్ అయింది మేము షిఫ్టు చేస్తున్నామని చెప్పారు. దానికన్నా ముందు శ్రీనివాసులరెడ్డిగారు హెల్త్ మినిస్టర్గా ఉన్నప్పుడు కూడా ఈ హౌస్లో అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. అక్కడినుంచి షిఫ్టు చేస్తున్నామన్నారు. ఒరిజినల్గా యునాని మెడిసన్స్ గురించి యునాని హాస్పిటల్ షిఫాఖానాకి చార్మినార్ దగ్గర ఉన్న బిల్డింగ్ చాలడం లేదు. పడకలు తక్కువగా ఉన్నాయి. స్టూడెంట్స్కి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు అక్కడ స్టార్ట్ అయింది. బిల్డింగ్ డిలాపిడేటెడ్ కండిషన్లో ఉంది. సి.ఎమ్.గారు కూడా అక్కడికి పోయి ఇనస్పెక్షన్ చేశారు. ఆయుర్వేద హాస్పిటల్ ఓల్డ్ సిటీలో పెట్టండి, వేరేచోట ఒక్కడయినా పెట్టండి, కాని అక్కడినుంచి షిఫ్టు చేయండి. ట్రూ అఫ్ ది స్టేట్ ఒక ప్రైవేటు హాస్పిటల్

యునానీ కాలేజి కర్నూలులో, ఉస్మానియాది ఉంది. నాలుగు సంవత్సరాలనుంచి గ్రాంటు లేక మూతపడింది. గ్రాంటు ఇవ్వడం లేదు. అది ఇస్యూ చేశారా, ఎంత ఇచ్చారో క్లియర్‌గా

9.10 ఉ. చెప్పండి. మూడవది ఏమిటంటే జనరల్‌గా డిస్ట్రిక్ట్‌లలో కూడా యునానీ హాస్పిటల్స్‌లో, అపాయింట్‌మెంట్స్ జరగడం లేదు, దీనివల్ల యునానీ పాస్పైన వారు ఎలోపతి విధానంలో, ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నారు. యునానీ హాస్పిటల్స్‌లో ఎపాయింట్‌మెంట్స్ లేవు.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, కర్నూలులో, వున్న యునానీ కళాశాలకు ఈ సంవత్సరం గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వడం జరిగింది. ఇక గౌరవ సభ్యులు చెప్పిన విషయాలపై సాధ్యమైనంత త్వరలో, చర్య తీసుకొంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మేము ముఖ్యమంత్రిగారికీ, ఫైనాన్స్ మినిస్టర్‌గారికీ, హెల్త్ మినిస్టరుగారికీ గ్రాంట్-ఇన్-ఎయిడ్ గురించి రిప్రజెంటేషన్స్ ఇచ్చాం. గత నాలుగు సంవత్సరాలనుంచి కర్నూలులోని యునానీ హాస్పిటల్స్‌కు గ్రాంట్ ఇవ్వడంలేదు.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, the Regional Deputy Director's post is lying vacant since two or three years. Is the Government going to fill up the vacant post? Secondly, if a Government servant falls sick he gets re-imbursement if he gets treatment in allopathic medicine. Is the Government going to give reiumbursement if he uses the Unani medicine? Thirdly, is the Government going to create more posts in Indian Medicine? The M.B.B.S. doctors are not going to serve in rural areas in Primary Health Centres. Even if they go there, they apply for leave. Is the Government going to create more posts?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, సాధ్యమైనంత త్వరలో ఈ పోస్టులను భర్తీచేయడం జరుగుతుందని తమద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, చార్మినార్‌నుంచి ఎర్రగడ్డకు ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను షిఫ్ట్ చేస్తామని ఈ హౌస్‌లో గవర్నమెంట్ మూడుసార్లు ఎస్యూరెన్స్ కూడా ఇచ్చింది. ఎర్రగడ్డలో బిల్డింగ్ కూడా తయారుగా వుంది. ఎర్రగడ్డ దూరం అయితే ఓల్డ్ సిటీలోనే ఇంకెక్కడికైనా ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను షిఫ్ట్ చేయండి, మాకు అభ్యంతరం లేదు.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– కర్నూలు కాలేజికి ఈ సంవత్సరం గ్రాంట్ ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– ఎప్పుడు ఇచ్చారు? ఎన్ని సంవత్సరాలైంది? గ్రాంట్ ఇవ్వక నాలుగు సంవత్సరాలైంది....

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– ఈ సంవత్సరం కర్నూలు మెడికల్ కాలేజీకి గ్రాంట్-ఇన్-ఎయిడ్ యివ్వడం జరిగిందని తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– యునానీ హాస్పిటల్ ప్రెమిసెస్‌నుంచి ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను షిఫ్ట్ చేస్తామన్నారు, ఎప్పుడు షిఫ్ట్ చేస్తారు?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, నేను ఇంతకుముందే తమద్వారా మనవిచేశాను, ఎర్రగడ్డలో నిర్మించిన భవనంలో ఇదివరకు 40 పడకలు ఏర్పాటుచేయడం జరిగింది. మిగిలినవి దశలవారీగా చేయడానికి చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):– ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతోందని ఎర్రగడ్డలో, జనరల్ హాస్పిటల్‌ను ఏర్పాటుచేస్తామని ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు కూడా చెప్పారు. కాని ఇంతవరకూ చేయలేదు.

మిస్టర్ స్పీకర్:– ప్రస్తుతం అడుగుతున్నది ఆయుర్వేదిక్ హాస్పిటల్ షిఫ్టింగ్ గురించి, మీరు జనరల్ హాస్పిటల్ ఏర్పాటు గురించి అడుగుతున్నారు, అది సపరేట్ క్వశ్చన్.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– ఇంతకుముందే తెలిపాను, ఎర్రగడ్డలో హాస్పిటల్ నిర్మాణం జరిగింది.....

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను చార్మినార్‌నుంచి ఓల్డ్ సిటీలోనే ఇంకెక్కడికైనా మార్చండి, మాకు అభ్యంతరంలేదు....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఎన్నో ఏళ్లనుంచి అక్కడ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఉంది, దానిని షిఫ్ట్ చేస్తే ప్రజలకు ఇబ్బంది వస్తుంది.....

Sri Asaduddin Owaisi:- Sir, the Minister is giving vague answer. I want to know whether the hospital is being shifted or not, whether new posts are going to be created or not and whether sanction of re-imbursement is going to be given.

(Interruptions)

Mr. Speaker:- I called Sri Janardhana Reddy.... Please take your seats. He will reply to your questions....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదులో జనాభా పెరుగుతున్నది. చార్మినార్ దగ్గర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఉంది. ఇప్పుడు ఎర్రగడ్డలో బిల్డింగ్ కట్టారు. అయితే హాస్పిటల్‌ను అక్కడినుంచి మార్చడంకంటే ఎక్స్‌పాన్షన్ చేస్తే మంచిది. ఇక ఎర్రగడ్డలో ఒక జనరల్ హాస్పిటల్‌ను కడతామన్నారు. ఆ విషయం ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. హాస్పిటల్స్‌ను ఇంక్రీజ్ చేయాలి తప్ప ఉన్నవాటిని తగ్గిస్తే ఎలా?

Mr. Speaker:- That is a separate question.... Please....

(Interruptions)

Let the Minister say.... He is on his legs....

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్ష, ఇంతకుముందే చెప్పాను. ఎర్రగడ్డలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ నిర్మాణం జరిగింది. 40 బెడ్స్‌తో హాస్పిటల్‌ను ప్రారంభించడం కూడా జరిగింది. దశలవారీగా దానిని అభివృద్ధిపరచడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జనరల్ హాస్పిటల్ గురించి చెప్పమనండి....

మిస్టర్ స్పీకర్:- అందుకు సపరేట్ క్వశ్చన్ వేయండి....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- తరువాత టైం ఉండదు, ఇప్పుడే చెప్పమనండి.... అలాగే ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేస్తారో, లేదో, చెప్పమనండి....

మిస్టర్ స్పీకర్:- రెండింటినీ మిక్స్ చేయకండి. డిమాండ్స్‌పై వివరంగా మాట్లాడ వచ్చు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- స్పెసిఫిక్ క్వశ్చన్ అడిగాం. గతంలో నాలుగుసార్లు ఈ క్వశ్చన్ అడిగాం. ఆనాడు వున్న హెల్త్ మినిస్టరుగారు కొత్త బిల్డింగ్ రెడీగా వుంది కాబట్టి అక్కడికి షిఫ్ట్ చేస్తామన్నారు. అయితే కొత్త బిల్డింగ్ దూరం అవుతుందని బద్దం బాల్‌రెడ్డిగారు అంటున్నారు. ఎర్రగడ్డకు షిఫ్ట్ చేస్తే ఇబ్బంది అవుతే ఓల్డ్ సిటీలోనే పెద్ద బిల్డింగ్ కట్టి అక్కడికి షిఫ్ట్ చేయండి. మాకు అభ్యంతరం లేదు. ఎందుకంటే ఇప్పుడు యునానీ హాస్పిటల్‌కు జాగా చాలడంలేదు. చీఫ్ మినిస్టరుగారు కూడా చూశారు, ఆ బిల్డింగ్ డిలాపిడేటెడ్ కండిషన్‌లో ఉంది, చీఫ్ మినిస్టరుగారు లాస్ట్ టైం ఓల్డ్ సిటీలో వచ్చినప్పుడు చూపించాం. చీఫ్ మినిస్టర్‌గారు అక్కడినుంచి ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను షిఫ్ట్ చేస్తామన్నారు. ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఉండవద్దని మేము అనడం లేదు, ఆయుర్వేదిక్

హాస్పిటల్ ఉండాలి, యునానీ హాస్పిటల్ వుండాలి. కాని అక్కడ జాగా సరిపోవడం లేదు కాబట్టి అక్కడినుంచి మాత్రం షిఫ్ట్ చేయండి.

9.20 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, నేను కూడా అడిగిన తరువాత ముఖ్య మంత్రిగారిని చెప్పమనండి. మాకు అవకాశం ఇవ్వండి. మా అభిప్రాయం వినండి. నాకు అవకాశం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్, కూర్చోండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సి.ఎం.గారు రెడీగా వున్నారు చెప్పడానికి. వారికి తరువాత ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. చెప్పనివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, అమానుల్లాఖాన్‌గారు కానీ బాల్‌రెడ్డిగారు క ే హాస్పటల్ మీద చాలా ఇంట్రెస్ట్‌తో మాట్లాడుతున్నారు. అమానుల్లా ఖాన్‌గారు కోరినట్లు ఓల్డ్ సిటిలో యునానీ మరియు ఆయుర్వేదిక్ హాస్పటల్స్‌ను యధాతథంగా ఉంచి, క్రొత్తగా డెవలప్ చేద్దాము. ఇంకా ఎక్కువ కావాలనే దానికంటే ఉండేది స్టెబిలైజ్ చేసి, బాగా అభివృద్ధి చేసి, ఫర్దర్ ఎక్స్‌ప్యాన్షన్ చేస్తాము. పాత నగరంలోని సెంటిమెంట్స్ నాకు తెలుసు కనుక అక్కడున్నది అక్కడే ఉంటే, ఇక్కడ క్రొత్తగా ఏర్పాటు చేస్తాము.

## కమలాపురం లింక్ ఛానల్

55-

*2544- శ్రీమతి ఎ.వి. లక్ష్మీదేవమ్మ (తంబళ్లపల్లి), శ్రీ జి. వీరశివారెడ్డి (కమలాపురం):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడపజిల్లా, మైలవరం ఆనకట్టనుండి కమలాపురం చెరువువరకు లింక్ ఛానల్ పనులు ప్రస్తుతం ఏ దశలో వున్నాయి;

(ఆ) ఆ లింక్ ఛానల్ నిర్మాణంకోసం సేకరించిన భూమియొక్క రైతులకు నష్ట పరిహారం చెల్లించినారా;

(ఇ) ఇప్పటివరకు కమలాపురం లింక్ ఛానల్ కోసం కేటాయించిన మొత్తమెంత; అందు నిమిత్తం ఖర్చుచేసిన మొత్తమెంత;

(ఈ) ఎప్పటిలోగా మిగిలిన పనిని పూర్తి చేస్తారు?

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:- (అ) కమలాపురం పిల్లకాలువ మొత్తం పొడవు 11.30 కి.మీ.లు కొన్ని చిన్నచిన్న పనులు మినహా క్రాస్ మేసనరీ, క్రాస్ డ్రైనేజి పనులు, డ్రాపులు చాలామటుకు పూర్తయినాయి. భూసేకరణలోను, (1) పాగేరునది, (2) గొల్లపల్లివంకలపై రెండు క్రాసు డ్రైనేజి పనుల నిర్మాణంలోను ఇబ్బందులేర్పడి నందున, పిల్లకాలువ త్రవ్వకం పనులు ఇంకా చేపట్టలేదు.

(ఆ) లేదండి. భూసేకరణ ప్రతిపాదనలను రెవిన్యూ శాఖ ఖరారు చేస్తున్నది.

(ఇ) కమలాపురం పిల్లకాలువకోసం ప్రత్యేకంగా బడ్జెటును కేటాయించలేదు. మైలవరం ప్రాజెక్టుక్రింద కమలాపురం పిల్లకాలువకోసం ఇంతవరకు రూ. 27.50 లక్షల మొత్తాన్ని ఖర్చుచేయడమయింది.

(ఈ) పై (అ) సమాధానంలో తెలియచేసిన ఇబ్బందులు తొలగిపోయిన పిదప, కాల వ్యవధిని నిర్ణయించడం జరుగుతుంది.

Sri K.R. Suresh Reddy (Balkonda):- Speaker Sir, what is the total cost of the project which is not mentioned here? Secondly, land acquisition seems to be the main problem in executing the works. So what are the reasons for this land acquisition problem? Primarily today most of the works are held up because of that. Without acquiring land, works have been taken up knowing pretty well that there is some land acquisition problem.

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:- అధ్యక్షా, మైలవరం డ్యాం - సౌత్ కెనాల్‌నుంచి కమలాపురం ట్యాంకుకు మొత్తం సుమారు 11.3 కి.మీ. దూరం గల దానికి ఎస్కలేషన్ కాస్టు రూ. 64.53 లక్షలు అవుతుంది. దీనికోసం ఇప్పటివరకు రూ. 28 లక్షలు ఖర్చు చేశాము. పాత బాకీలు రూ. 3.7 లక్షలున్నాయి. 68 ఎకరాలు ఇంకా ల్యాండ్ ఎక్విజిషన్ చెయ్యాలి. దానికి రూ. 30 లక్షలు ఖర్చవుతుంది.

## REVIVAL OF CO-OPERATIVE JUNIOR COLLEGES

56-

*718-Q.- Sarvasri G. Babu Rao (Cheepurupalli), N. Anjaneyulu (Yellareddy), Smt. Y. Sita Devi (Mudinepally), Sarvasri

C. Krishna Yadav (Himayatnagar), Vanka Satyanarayana (Penugonda), K. Subba Raju, K. Rama Krishna and E. Pratap Reddy:- Will the Minister for Higher Education be pleased to state:

(a) whether there is any proposal to revive Co-operative Junior Colleges under the management of the parents body; and

(b) if so, the details of the composition of the management?

Minister for Higher Education (Sri Basheeruddin Babu Khan):- (a) No, Sir.

(b) As per the rules governing Co-operative Junior Colleges, the management of the Society of the Co-operative Junior Cllege shall vest in a Committee consisting of 8 members.

Five 'A' Class members to be elected by Parent members.

Two 'B' Class members to be elected by the Donar members; and

The Principal of the College who shall be an ex-officio member of the Society without right to vote.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు 'నో' అన్నారు. రెండవ దానికి 8 మెంబర్స్ అని చెప్పారు. కండిషన్స్ ఏమిటి? విద్యా విధానంలో కో-ఆపరేటివ్ కాలేజీలను ప్రయివేటుపరం చేస్తామన్నారు. చాలా చోట జూనియర్ కాలేజీలు డిమాండ్ చేస్తున్నారు. ఆ మేరకు కన్సల్టేషన్ తీసుకుని, పర్మిషన్ ఇచ్చే బదులు దానికి విరుద్ధంగా సమాధానం చెబుతున్నారు. కారణమేమిటి?

Sri Basheeruddin Babu Khan:- Speaker Sir, the Government of the day has not closed down any college. It is the Co-operative Societies who started these colleges and who have closed down these colleges. But still 120 are running in Co-operative sector. But the Intermediate Board in 1993 has made provision for these colleges. So far, only 20 Co-operative Colleges have converted themselves into private sector. So,

there is no point in closure of any colleges. They can always run the colleges or continue to run them as Co-operative Colleges. 120 are still running out of a total of 196 originally sanctioned.

Smt. Y. Sita Devi:- Speaker Sir, I would like to know when they have been converted and what exactly are the norms fixed. I would also like to know what type of fee structure etc., is there and what are all the conditions you have fixed. I would also like to know as to how many are actually functioning as on today.

Sri Basheeruddin Babu Khan:- Sir, I have already given the figure. 120 Colleges are still continuing to function in the Co-operative Sector. The Government directed the Board of Intermediate Education to run these colleges under new guidelines, whereunder they require Rs. 6.25 lakhs and 2 acres of land in the urban areas and 1 acre of land in the rural areas, and 8000 Sq.ft. of building.

శ్రీ కె· సుబ్బరాజు:- అధ్యక్షా, సహకార జూనియర్·కళాశాలలలో సహకారం లేని కారణంగా సంవత్సరాల తరబడి మూతపడుతున్న మాట వాస్తవమేనా? ఈ కాలేజీలు ప్రయివేటు కాలేజీలుగా మారిన తరువాత మొత్తం నియమనిబంధనలు ఎత్తివేసి, వ్యాపారాత్మకంగా మారిన విషయం వాస్తవమేనా? దీనిపై తీసుకునే చర్యలేమిటి?

Sri Basheeruddin Babu Khan:- Sir, there is no question of commercial view as far as the Board is concerned. The Government has already fixed as to what kind of fee should be collected by these Private Junior Colleges also. If they are collecting anything more, that is illegal. That is for the Society concerned to point out, the students' body to point out and the parents' body to point out. Government will take suitable action if they charge anything more.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ప్రయివేటురంగంలో, ఈ సంవత్సరం 1996లో జూనియర్ కాలేజీలకు ఏమయినా పర్మిషన్ ఇచ్చారా? ఎంతమంది అప్లయ్ చేశారు? ఏ విధంగా ఇచ్చారు?

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న కోఆపరేటివ్ జూనియర్ కాలేజీలది.

Sri Basheeruddin Babu Khan:- The question pertains to Co-operative Junior Colleges.

Mr. Speaker:- Difference is there between Co-operative Colleges and Private Colleges

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- డబ్బులు ఇచ్చిన వారికి కాలేజీలు ఇచ్చారు. ఎవరికి ఇచ్చారో చెప్పమనండి. మళ్లీ ఎప్పుడు వస్తుంది అవకాశం? చెబితే అయిపోతుంది కదా? క్లారిఫికేషన్ ఇస్తే తప్పేమిటి?

Sri Basheeruddin Babu Khan:- Sir, I do not have the figures. I will get the figures.

Mr. Speaker:- Please pass on the information to the Member. (Looking at the Members). At present he has no particulars.

Smt. Y. Sita Devi:- Speaker Sir, I want to know the details of fee structure.

Mr. Speaker:- You furnish the details to the HOn'ble Member.

Sri Basheeruddin Babu Khan:- Sir, I will furnish.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- చెప్పమనండి సర్.

మిస్టర్ స్పీకర్:- ఎడ్యుకేషన్ డిమాండ్ మీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇట్లా చేస్తే ఎట్లా అధ్యక్షా?

శ్రీ కె. బాపిరాజు:- అవసరమయితే మీరు ఆన్సర్ చెప్పించాలి.

మిస్టర్ స్పీకర్:- వేరే ప్రశ్న వెయ్యండి. Minister for Higher Education, have you got any answer?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మా క్వశ్చన్స్ ఎలక్ష్ చెయ్యడం లేదు· ఎవరికి ఇచ్చారో చెప్పమనండి· వాళ్ళకు కావలసిన వారికి ఇచ్చుకున్నారు·

(ఇంటరప్షన్స్)

Sri Basheeruddin Babu Khan:- Sir, I can provide the answer later. I do not have the list. I can provide if the Hon'ble Member wants. But let him come with a separate question.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- పేరెంట్స్ పెట్టుకున్నా ఒక పద్ధతిలో ఉండేవి· గైడ్‌లైన్స్ ఫుల్‌ఫిల్ చేసిన వారికి ఇవ్వలేదు·

శ్రీ సి· కృష్ణయాదవ్:- సహకార జూనియర్ కాలేజీలను గతంలో ప్రారంభించారు· వాటిని ప్రయివేటుగా కన్వర్ట్ చేశామన్నారు· అడ్మిషన్స్‌లో అధికంగా ఫీజులు వసూలుచేస్తున్న విషయం మీకు తెలుసా? ఎవరయినా ఈ సహకార కళాశాలలు పెట్టడానికి ముందుకు వస్తే ప్రభుత్వం పరిశీలిస్తుందా? పర్మిషన్ ఇస్తారా?

Sri Basheeruddin Babu Khan:- Speaker Sir, if there are any complaints against any college, Government will take action. If there are any complaints against any privarte or Co-operative College, Government will take suitable action.

(Interruptions from Smt. Y. Sita Devi)

Mr. Speaker:- Here after only one single supplementary. Already 9.30 a.m. is over.

### నల్లబజారులో టి·టి·డి· లడ్డూల అమ్మకం

57-

*1684- సర్వశ్రీ ఎం· కోదండరెడ్డి, కె· రామభూపాల్‌రెడ్డి (పాణ్యం):- దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీ వెంకటేశ్వరస్వామి పవిత్ర ప్రసాదమైన లడ్డూలను, దేవస్థానపు ఉద్యోగులు తిరుములలో, నల్లబజారులో, అమ్ముచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని అదుపుచేయుటకు దేవాలయాధికారులు తీసుకున్న చర్య యేమి;

(ఇ) యాత్రికులు వసతిని పొందుటలో ఇబ్బందిపడుతున్న విషయం కూడా వాస్తవమేనా; అయినచో, తగినన్ని సత్రాలను, కాటేజీలను నిర్మించుటకు తీసుకున్న చర్యలేమి?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ సింహాద్రి సత్యనారాయణ):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) సాధారణ రోజులకంటే జాతరలు, పండుగల రోజులలోను, వేసవి కాలంలోను తిరుమలకు చేరుకునే యాత్రికుల సంఖ్య నాలుగు లేదా అయిదింతలు ఎక్కువగా వున్నపుడు తప్ప, తిరుమలలో యాత్రికులకు వసతి సదుపాయాల సమస్య ఏదీ లేదు.

తిరుమలలో ఇంకా ఎక్కువ అతిథి గృహాలను, సత్రాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, రెండు విషయాల మీద స్పష్టంగా మంత్రిగారి నుంచి జవాబు రాలేదు. ఒక విషయం. ప్రసాదం - లడ్డూలను ఎవరు తయారుచేస్తున్నారు? మిరాశీదారులా, ఉద్యోగులా లేద దేవస్థానం వారా? భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదం ఇస్తున్నారా? మరొకటి. జాతర, వేసవికాలంలో, ప్రత్యేక సమయాలలో దేవాలయానికి వస్తున్న భక్తుల సంఖ్య ఎంత?

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:- ఇప్పటివరకు లడ్డూలు మిరాశీదార్లు తయారు చేస్తున్నారు. భక్తులకు ఫ్రీగా ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మంత్రిగారి వద్ద సరైన సమాచారం లేనట్లుంది. ప్రశ్న వాయిదా వెయ్యండి.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:- ఉంది. చెబుతాను. 1995 జూన్‌లో వచ్చిన వారి సంఖ్య 19,58,000. జూలైలో 16,55,709 మంది. ఆగస్టు, 1995లో 18,52,811. అన్ని వివరాలు ఉన్నాయి. వసతికి కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. నాలుగు వేల మందికి వసతి ఇచ్చేందుకు రూ. 2 కోట్లతో, హాల్స్‌ని నిర్మించడానికి టెండర్స్ పిలిచాము. కాంట్రాక్టరుకు ఎంట్రస్ట్ చేశాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను అడిగిన దానికి సమాధానం రాలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వాయిదా వెయ్యండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ పెట్టి నాలుగవ రోజు· ఆరు రోజుల సమయం ఉంది· ఇద్దరే స్పీకర్స్ ఇంతవరకు మాట్లాడారు· టైం సేవ్ చేసుకుందాము· బడ్జెట్ ముఖ్యం·

శ్రీ ఎం· కోదండరెడ్డి:- మీకు సహకరించడానికి తయారుగా ఉన్నాము· ఇది చాలా ప్రధానమైన ప్రశ్న· వారి సమాధానం మీకయినా తృప్తిగా ఉందా? ప్రధానంగ ప్రసాదం భక్తులకు ఉచితంగా ఇస్తున్నారా? లడ్డూలు బ్లాక్‌లో అమ్ముతున్నట్లు మాకు సమాచారం ఉంది· వసతి గురించి అడిగాము· రోజుకి సుమారుగా ఎంతమంది వస్తున్నారు?

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:- ఎంప్లాయీస్ అమ్మడం లేదు· ప్రయివేటు వారు కొని యాత్రికులకు అమ్ముతున్నారు· ఉద్యోగులుకారు· విజిలెన్స్ పెట్టి 19 కేసులు పెట్టారు· పెండింగ్‌లో ఉన్నాయి· యాత్రికులే అమ్ముతున్నారు· They are not employees; they are all private persons. They enter as pilgrims and purchase. Nobody could object to them, Sir.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· బాపిరాజు (అత్తిలి):- ఎంతో బాధగా ఉంది· అవకతవకలు జరుగుతున్నాయి· తెలియనది కాదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- లడ్డూల కోసం మర్డర్స్ జరిగాయి· ఇది చాలా పవిత్రమైన దేవస్థానం· వాయిదా వెయ్యండి·

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న వాయిదా వేస్తున్నాను·

**మెదక్ జిల్లాలోని అల్లాపూర్ గ్రామ బాధిత కుటుంబాలకు పునరావాసం**

58-

*3075- శ్రీ ఎం· రాజయ్య:- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ జిల్లా, మునిపల్లె మండలం, అల్లాపూర్ గ్రామంలోని కొన్ని కుటుంబాలు పునరావాస విషయంలో, నిర్లక్ష్యం చేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణాలేమి; ఎప్పటిలోగా బాధితులకు పునరావాసం కల్పించుటను చేపడతారు?

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:- (అ) లేదండి·

శ్రీ ఎం. రాజయ్య:– ఈ ప్రశ్నకు సింపుల్‌గా సమాధానం చెప్పారు. ఈ సింగూరు ప్రాజెక్టు క్రింద ముంపుకు గురయిన గ్రామాలు చాలా వున్నాయి. ఎంతోమందికి పునరావాసం కల్పించవలసిన అవసరం ఉంది. అల్లాపూర్ గ్రామంలో ఇప్పటికి 10 సంవత్స రాలనుంచి ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇంకా 60 ఇళ్ళకు రీహాబిలిటేషన్ చెయ్య వలసిన అవసరం ఉంది. రిజర్వాయరు పూర్తిగా నిండితే గ్రామం పూర్తిగా మునిగిపోయే దశలో ఉంది. ఎటువంటి నిర్లక్ష్యం చెయ్యలేదని మంత్రిగారు చెబుతున్నారు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి మంత్రిగారు పునరాలోచన చేస్తారా?

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– అధ్యక్షా, సింగూరు క్రింద 65 గ్రామాలు ముంపుకి గురి అయినాయి. అందులో 32 గ్రామాలు పూర్తిగా ముంపుకి గురి అయినాయి. 32 గ్రామాలలో అల్లాపూర్ కూడా ఉంది. ఇక్కడ 93 ఇళ్ళు ముంపుకి గురి అయినాయి. 63 ఇళ్ళకు కాంపెన్‌సేషన్ ఇచ్చాము. 30 ఇళ్ళు ముంపుకి గురి అయిన ప్రాంతం కంటే ఎత్తుగా వున్నాయి కనుక తీసుకోలేదు. వాళ్ళు కూడా తమకు ఉండి ఉపయోగం లేదు కనుక వెళ్ళిపోతాము అంటే వాటికి కూడా చెల్లించాలని నిర్ణయించాము. అతిత్వరలో చర్య తీసుకుని, వేరే చోట వారికి కూడా ఇళ్ళు కడతాము. వెంటనే పునరా వాసం ఇస్తాము.

శ్రీ ఎం. రాజయ్య:– సింగూరు గ్రామానికి సంబంధించి చెప్పాలంటే ఇది డ్యాంనుంచి 60 మీటర్ల దూరంలో ఉంది. ఇది పూర్తిగా మునిగిపోయేటట్లుగా ఉంది. పునరావాసం కల్పించాలని అప్లికేషన్ పెట్టడం జరిగింది. దీనిని కన్సిడర్ చేస్తారా?

9.40 ఉ. డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:– సింగూరు గ్రామం నేను కూడా చూడడం జరిగింది. దాదాపుగా ప్రతి ప్రాజెక్టు సమీపంలో వున్న క్యాంపులు కానీ, గ్రామాలు కానీ, సాంకేతిక కారణాల దృష్ట్యా అలాంటి వాటికి ఇవ్వడానికి వీలుకాదు. అయినప్పటికి గ్రామస్తులంతా కూడా మేము ఇక్కడ వుండము, వేరేచోటికి వెడతామని చెబితే దానిని పరిశీలించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

### పట్టణ ప్రాంతాలలోని మురికివాడల నివాసులకు పక్కా ఇళ్ళ నిర్మాణం

59–

*2809– సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, కె. రామకృష్ణ, కె. భీక్షం (బూర్గంపహాడ్), జి. మల్లేష్ (అసిఫాబాద్), ఎం. ఆంజనేయులు, పి. జనార్ధన్‌రెడ్డి, ఎం. కోదండరెడ్డి, ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట), డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), కె.ఆర్. సురేష్ రెడ్డి, కె. లక్ష్మీనారాయణ, సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు), డి. నాగేందర్ (ఆసిఫ్ నగర్), ఇ. ప్రతాపరెడ్డి, జి. వెంకటరెడ్డి (పర్చూరు), వై.ఎస్. వివేకానంద రెడ్డి (పులివెందుల), ఎం. నారాయణరెడ్డి:– గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పట్టణ ప్రాంతాలలోని మురికివాడల నివాసులకొరకు నిర్మించు పక్కా ఇళ్ల నిర్మాణాన్ని ప్రైవేటు నిర్మాణదారులకు అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో, అందు నిమిత్తం ఎంపిక చేసిన స్థలాలతోపాటుగా నిర్మించవలసిన ఇళ్ల సంఖ్య ఎంత?

గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ కె. జయరాం):- (అ) లేదండి.

(ఆ) ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, మంత్రిగారు లేదు, ఉత్పన్నం కాదని చెప్పారు. ముఖ్యంగా మహారాష్ట్ర ప్రభుత్వం బొంబాయి నగరంలో ప్రయివేట్ బిల్డర్స్‌కు ఇచ్చి పక్కా ఇళ్ళు నిర్మించడంలో అక్కడ సత్ఫలితాలు వచ్చాయి అన్నారు. అది ఏమయినా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ప్రయివేట్ బిల్డర్స్‌కు యివ్వకపోయినా ప్రభుత్వం ఏమయినా నిర్మిస్తుందా? ఎందుకంటే రూరల్ హౌసింగ్ ప్రోగ్రాం బాగా జరుగుతూ వున్నది. సంతోషమే, మరి వేలాదిమంది పేద కార్మికులకు పట్టణ ప్రాంతాలలోని మురికివాడలలో నివసించే వారికి పక్కా ఇళ్ళు ఏమయినా ప్రభుత్వం నిర్మిస్తుందా? ప్రచారం చేసుకునే పద్ధతులలో పట్టణ ప్రాంతాలలోని మురికివాడలలో ప్రభుత్వం నిర్మించిన ఇళ్ళు ఎన్ని?

శ్రీ కె. జయరాం:- అధ్యక్షా, బొంబాయి విషయం మా దృష్టికి రాలేదు. దాని వివరాలు ఏమయినా వస్తే తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. 1996వ సంవత్సరం జూలై నాటికి పట్టణ ప్రాంతాలలో 1,21,408 ఇళ్ళు అర్బన్ హౌసింగ్ క్రింద, పర్మనెంట్ హౌసింగ్ క్రింద, షెల్టర్ అప్‌గ్రేడేషన్ స్కీము క్రింద 96,574 ఇళ్ళు నిర్మించడం జరిగింది.

శ్రీ కె. రామకృష్ణ:- మేము అడిగినది ఒకటి, వారు చెప్పేది ఒకటి.

మిస్టర్ స్పీకర్:- గం. 9.30 తరువాత సింగిల్ సప్లమెంటరీనే ఎలౌవ్ చేస్తాను కూర్చోండి.

### ఉద్యాన కృషికొరకు డిగ్రేడెడ్ అటవీభూమి

60-

*2887- సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య (నిడుమోలు), జక్కా వెంకయ్య (అల్లూరు), ఎన్. రాఘవరెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి (జనగాం), కె. రాములు (ఇబ్రహీంపట్నం), కె. భొజ్జి (భద్రాచలం):- అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉద్యానపు మొక్కల పెంపకానికి డిగ్రేడెడ్ అటవీభూమి ఉమ్మడి యాజమాన్యం కోసం ప్రభుత్వం ఏదైన పథకమును రూపొందించినదా;

(ఆ) భూమిలేని పేదలతోసహా, ఎస్.సి.లు, ఎస్.టి.లు కూడా ఆ పథకంలో పాలుపంచుకునేలా చేస్తారా;

(ఇ) ఈ పథకం క్రింద అభివృద్ధి చేయతలపెట్టిన డిగ్రేడెడ్ అటవీభూమి విస్తీర్ణ మెంత?

అటవీ శాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి):— (అ) ఉద్యానవన మొక్కలను పెంచ టానికి అంతరించిపోతున్న అటవీ భూముల ఉమ్మడి అటవీ నిర్వహణకు ప్రభుత్వం ఎట్టి పథకాన్ని రూపొందించ లేదు. అయితే, ఉమ్మడి అటవీ నిర్వహణ క్రింద అంతరించిపోతున్న అటవీ భూములను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడమయింది. ఈ పథకం క్రింద కలప కానట్టి అటవీ రకాలను పెంచడం జరుగుతుంది. 15 శాతానికి మించకుండ, మిశ్రమ తోటల పెంపకంలో భాగంగా, సహజ అడవులలో కన్పించే పండ్ల మొక్కలను కూడ పెంచడ మవుతుంది. అటవీ భూములలో తోటల పెంపకాన్ని అవలంభించడం జరుగదు.

(ఆ) ఉమ్మడి అటవీ నిర్వహణ ప్రాజెక్టులో, మొత్తం గ్రామస్థులందరికి ప్రమేయం ఉంటుంది. భూమి లేని నిరుపేదలకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తరగతులు మొదలైన బలహీనవర్గాలకు చెందిన ప్రజలకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది.

(ఇ) ఉమ్మడి అటవీ నిర్వహణ క్రింద గ్రామస్థుల ప్రమేయంతో అభివృద్ధి చేయాలని ప్రతిపాదించిన మొత్తం విస్తీర్ణం 14 లక్షల హెక్టార్లు. ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాజెక్టు క్రిందగల 2.5 లక్షల హెక్టార్ల ప్రాంతం ఇందులో చేరి వున్నది. ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాజెక్టు కొనసాగుతున్న పథకం. 1994 నుండి 2000 వరకు ఆరు సంవత్సరాలలో ఈ పథకాన్ని అమలుపరచవలసి వున్నది. దానికి ప్రపంచ బ్యాంకు నిధులు సమకూరుస్తున్నది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— ఈ ప్రశ్న చాలా కీలకమైనది. దీనిలో ప్రభుత్వ విధానం ఇమిడి వున్నది. కీలకమైన సమస్య రాష్ట్రవ్యాప్తంగా వున్నది. దయచేసి దీనికి ఒక అర్ధ గంట సమయాన్ని కేటాయించి చర్చించేందుకు అవకాశం యివ్వమని నేను తమరికి లిఖిత పూర్వకంగా వ్రాసి పంపించాను.

మిస్టర్ స్పీకర్:— పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:— పోస్ట్‌పోన్‌మెంట్ అడిగాము. దానితోబాటు ఒక రిక్వెస్ట్ వున్నది. ప్రభుత్వం వన సంరక్షణ సమితిద్వారా 35 లక్షల ఎకరాలను పేద వాళ్ళ ఫలసాయాన్ని అనుభవించడానికి గవర్నమెంట్ పాలసీని అనౌన్స్ చేస్తానని ముఖ్యమంత్రిగారు

అంటూ వుంటే ఏ పాలసీ లేదని మంత్రిగారు చెబుతున్నారు · అలాంటప్పుడు రూ · 70 కోట్లు యూత్ క్రింద కేటాయించినది కూడా వేస్ట్ అన్నమాట · అందుకని దేయఫేసి ఇది లింక్డ్ ఇష్యూ కాబట్టి ఒక అర్థగంట షార్ట్ డిస్కషన్ యివ్వమని మేమంతా కోరుతున్నాము ·

మిస్టర్ స్పీకర్:– అరగంట చర్చకు అనుమతిస్తున్నాను ·

శ్రీ పి · నాగేశ్వరరావు:– కృతజ్ఞతలు ·

## స్వల్ప వ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

3596(X)-Q- Sarvasri Mohd. Amanullah Khan and Mumtaz Ahmed Khan:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that wakf property worth Rs. 40 crores and registered and notified by Wakf Board belonging to Idgah at Guttala Begumpet, Hyderabad has been grabbed by one Sri K.S.N. Murthy and his associates;

(b) whether it is also a fact that the graves have been demolished and construction is going on till this date (21.3.1996) illegally by one Shalivahana Constructions;

(c) if so, the action the Government is going to take in this regard; and

(d) if not, the reasons therefor?

Minister for Higher Education, on behalf of Chief Minister (Sri Basheeruddin Babu Khan):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The District Collector, Ranga Reddy District, the Andhra Pradesh State Wakf Board, the Superintendent of Police, Ranga Reddy District have been directed to book encroachers under Land Grabbing Act and all concerned shall be punished. They have been directed to take steps to protect the vacant land.

(i) The District Collector and Superintendent of Police have been addressed to initiate action for the protection of Wakf Land.

(ii) The sign Board has been displayed at the site for public information that the land to an extent of 90.17 acres in Survey Numbers 1 to 9 Guttala Begumpet belongs to Wakf Board.

(iii) A Police case has been registered in the Police Station Dargah Hussain Shavali against the land grabbers.

(iv) District Collector, Ranga Reddy District has also issued instructions to the Revenue Divisional Officer, Chevella for immediate action.

(v) The Wakf Board has also filed case in Land Grabbing Tribunal against eight land grabbers on 28.8.1996.

(d) Does not arise. nobody is

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– సర్, మా అదృష్టం, ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు. క్వశ్చన్ చదవండి.

"Whether it is a fact that wakf property worth Rs. 40 crores and registered and notified by Wakf Board belonging to Idgah at Guttala Begumpet, Hyderabad has been grabbed by one Sri K.S.N. Murthy and his associates?"

దానికి 'యస్ సర్' అన్నారు. ఒప్పుకుంటున్నారు. గుట్టల భేగంపేట దగ్గర వక్ఫ్ ప్రాపర్టీ రూ. 40 కోట్లు విలువచేసే రిజిస్టర్డ్ ప్రాపర్టీ వున్నది. 1988వ సంవత్సరంలో వక్ఫ్ బోర్డులో రిజిస్టర్ అయిన నోటిఫికేషన్ గజెట్ కూడా నా దగ్గర వున్నది. దాని తరువాత–

"Whether it is also a fact that the graves have been demolished and construction is going on till this date (21.8.1996) illegally by one Shalivahana Constructions?"

యస్ సర్ అంటున్నారు. నా దగ్గర ఫోటోలు కూడా వున్నాయి. సమాధులను పడగొట్టి శాలివాహన హౌసింగ్ సొసైటీ ద్వారా కె.ఎస్.ఎన్. మూర్తి అనే ప్రయివేట్ వ్యక్తి
3.50 ని. కట్టడాలు కొనసాగిస్తున్నాడు. రూమర్స్ వస్తున్నాయి. ఇది అంతా పొలిటికల్‌గా చేస్తున్నాడు. నాకు పవర్ వుందని, నా వెంట గవర్నమెంట్ వున్నదని, నా వెంట చీఫ్ మినిస్టరుగారు వున్నారని అంటున్నారు. అది హార్టు ఆఫ్ ది సిటీలో వుంది. చీఫ్ మినిస్టర్‌గారి రెసిడెన్సునుంచి ఫర్లాంగు కూడా లేదు ఆ ప్రాపర్టీ. సి.ఎం.గారు దయచేసి వినండి? మీ యింటి ప్రక్కనే వున్నది 90 కోట్లు విలువైనది. తమరు రిప్లయిలో మోర దాన 40 క్రోర్స్ అంటున్నారు. ఫస్టు క్వశ్చన్‌కు 'యస్ సార' అంటున్నారు. ఇది 1988నుంచి వున్నది. ముఖ్యమంత్రిగారికి రికార్డు పంపిస్తాను. లాండు గ్రాబింగు యాక్టు క్రింద ఏమైనా యాక్షన్ తీసుకుంటున్నారా? కలక్టరుకు చెప్పాము. ఎస్.పి. గారికి చెప్పాము, సంబంధిత పోలీసులకు చెప్పాము అంటున్నారు: మోర్ దాన్ 40 క్రోర్సు అండి – గవర్నమెంట్ ఒప్పుకుంది. ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రిగారు రిప్లయి యిస్తే మంచిది. దాని గురించి (సి) ప్రశ్నకు సమాధానంగా కలక్టరుకు వ్రాసి ఇచ్చాము,

ఎస్.పి.కి వ్రాసి ఇచ్చాము, ట్రిబ్యునల్‌లో కేసు పెట్టాము అంటున్నారు. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గారు ఇన్‌స్పెక్షన్‌కు పోతే సంబంధిత పోలీసు స్టేషన్ వారు....

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ వేయండి?....

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– గవర్నమెంటు ఒప్పుకుంది. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గారు పోతే పోలీసులు చలానా చేశారు. ఇట్లా అయిపోయింది. పాపం, హోం మినిస్టర్‌గారు ఇంటర్‌వీన్ కాకుంటె లాకప్‌లో వేసి కొట్టిపడేసేవారు ఛైర్మన్‌ను. ఇట్లా గతి పట్టింది? నా దగ్గర ఫోటోస్ ఉన్నాయి. (ఫోటోస్ పంపివారు). 20న క్వశ్చన్ వేశాను. 28 వరకు కన్‌స్ట్రక్షన్ జరుగుతా వున్నది. కాస్రా పహాని రికార్డు కూడా వున్నది. రికార్డు ఫ్యాబ్రికేట్ చేశారండి. రికార్డు అంతా నా దగ్గర వున్నది.

Sri Asaduddin Owaisi:- Action should be taken against the revenue officials who have manipulated the records.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ముఖ్యమంత్రిగారికి నా మనవి ఏమిటంటే, ఒక సిట్టింగు జడ్జిచేత ఎంక్వయిరీ చేస్తే యీ గవర్నమెంటుకు మంచిది. చాలా సందర్భాలలో చాలాసార్లు ఎంక్వయిరీకి ఆర్డర్స్ ఇచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– తమరు చెప్పకముందే న్యూస్ పేపర్‌లో ఐటెమ్ వచ్చింది. జూన్ 29న న్యూస్ పేపర్‌లో వచ్చింది. అరోజే కాల్‌ఫర్ చేశాను. నాకు ఫైల్ వచ్చింది. క్లియర్‌గా మేము యాక్షన్ తీసుకుంటున్నాము. I had endorsed on the file stating that "action should be taken under land grabbing provisions and all the concerned should be punished. Necessary steps should be taken to protect the vacant land. The District Collector is hereby instructed to attend to this work immediately and action taken in the matter be reported to this Office within a week's time." నేను 15.8.96న పంపిచాను. హామీ ఇస్తున్నాను. యీ లాండును ప్రొటెక్టు చేసి తీరతాము; అన్ని చర్యలు తీసుకుంటాము. ఈరోజు హౌసులో చెపుతున్నాను. ఇమ్మీడియేట్‌గా లాండు గ్రాబింగు యాక్టు కింద బుక్ చేసి....

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఇప్పుడు కూడా పని జరుగుతా వున్నది అక్కడ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కోర్టులో ఒకప్రక్క వున్నది. లాండు గ్రాబింగు యాక్టు క్రింద బుక్ చేశాము. ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకుని, అరెస్టు చేయడమే కాకుండా,....

Sri Asaduddin Owaisi:- The concerned M.R.O. who had manipulated the records should be arrested immediately.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– లాండు గ్రాబింగు కోర్టులో ఫైల్ చేశాము. అన్ని చర్యలు తీసుకుంటున్నాము. అరెస్టు కూడా చేస్తాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– సిటింగ్ జడ్జిచేత ఎంక్వయిరీ పెట్టండి?

శ్రీ ఎన్. చంద్రబాబానాయుడు:– ప్రూవ్ అయిన తరువాత....

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– వారికి పోలీసు సపోర్టు చేస్తున్నది.

Sri Asaduddin Owaisi:- The Dy. Superintendent of Police of that area is actively supporting Shalivahana Construction people.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– వక్ఫు బోర్డు ఛైర్మనుకు చలానా చేశారు. హోం మినిస్టరుగారు ఇంటర్‌వీన్ అయి విత్‌డ్రా చేశారు. వక్ఫు బోర్డు ఛైర్మన్‌కు చలానా చేస్తారా అండి?

Sri Asaduddin Owaisi:- Let the Government name the persons who are aiding the encroachers. In order to stop the construction works there, the Government should immediately arrange for police picketing. The M.R.O., and D.S.P. are actively helping the construction company by manipulating the revenue records.

Mr. Speaker:- Please take your seats.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను యీరోజే వర్కు స్టాప్ చేయడానికి పోలీసును పంపించడానికి యిప్పుడే ఆర్డర్స్ ఇస్తున్నాను. వర్కు స్టాప్ చేయాలని, లాండును పోలీసు కస్టడిలో తీసుకుని యాక్షన్ తీసుకోవాలని ఆర్డర్సు ఇస్తున్నాను.

## సభా కార్యక్రమము

### ఆల్మట్టి డ్యాం గురించి

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇందాక మేము ఆల్మట్టి వ్యవహారంలో వాయిదా తీర్మానాన్ని యిస్తే జీరో అవర్లో స్పెషల్ మెన్షన్ చేయాలని చెప్పారు. ఆల్మట్టి వ్యవహారం రోజుకు ఒక మలుపు తిరుగుతూ వున్నది. చాలా తీవ్రమైన సమస్య ఉత్పన్నం అయింది. ఇప్పటికే మూడుసార్లు అసెంబ్లీలో తీర్మానాలను చేసిన తరువాత ఎక్కడికి వచ్చాము అంటే, మొదటికే వచ్చాము. అన్ని పొలిటికల్ ఎఫర్ట్సు, అన్ని ఇన్వాలిడ్ అయ్యే పరిస్థితులు వచ్చాయి. అలా కర్నాటక ముఖ్యమంత్రిగారి స్టేట్మెంటు వున్నది. నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ఒక కమిటీని అప్పాయింటు చేశాము. వేరే మార్గంగా అన్ అథరైజ్డ్‌గా చేశారు. వారిని పంపించకపోయినా, ఇక్కడ ఎలా చేయమని చెప్పారు. పూర్తిగా వెనక్కు పోయి ఏ ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన వారిని కూడా ఎలాంటి సమస్య లేదని కర్నాటక ముఖ్యమంత్రిగారు స్టేట్మెంటు ఇచ్చారు. జలసంఘం వారిని పంపించ దలచుకుంటే ఆలోచిస్తారంట. ఎలా చేయాలా లేదాయని ఆలోచిస్తారంట. ఆయన మాట మారుస్తున్నారు. రోజుకు ఒక మాట మార్చి మనలను కాలక్షేపంలో పెట్టి ఆల్మట్టిని కట్టుకుపోతున్నారు. We will have to take some action immediately. పొలిటికల్ డైలాగ్ వున్నది. ఏమి చేసినా, విలువలేని పరిస్థితుల్లో స్టేట్మెంట్ వున్నది. కాబట్టి, దయచేసి యీ ప్రభుత్వం స్పందించి ఇతర మార్గాలను కూడా అన్వేషించాలి. ఆల్మట్టి ద్వారా రాష్ట్ర ప్రయోజనాలకు కలిగే భంగాలను, నష్టాలను నివారించడానికి ప్రభుత్వం వెంటనే స్పందించడానికి చర్యలు తీసుకునే వైపు ప్రయాణం చేయాలి. రెజల్యూషన్స్ వేస్టు అవుతున్నాయి. ముఖ్యమంత్రిగారి ఎఫర్ట్సు వేస్టు అవుతాయి. ఈ భూ ప్రపంచంలో వినము అనే పరిస్థితుల్లో చెప్పడం వుంటే అది చాలా బాధాకరమైన పరిస్థితి. ఆంధ్రదేశంయొక్క ప్రయోజనాలు పూర్తిగా నిర్లక్ష్యం చేసే పరిస్థితి వచ్చింది. ఎన్ని తీర్మానాలను చేసినా ప్రయోజనం లేదు. ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది చాలా ముఖ్యమైన ఇష్యూ. మన రాష్ట్ర ప్రజలకు దీనివల్ల చాలా నష్టం జరుగుతుంది. ఇంతకుముందు ఆల్మట్టి డ్యాం గురించి ఒక డిస్కషన్ చేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ముఖ్యంగా మన రాష్ట్ర ముఖ్య మంత్రిగారు అధికార పక్షం వారి పాత్ర వహిస్తున్నారు. అలాగే ప్రతిపక్షం తరఫున కూడా వారు పాత్ర వహిస్తున్నారు. దానివల్ల సమస్య తేలడం లేదు. యీ ఇష్యూ మీద 22 మార్చిన ఇక్కడ రెజల్యూషన్ పాసుచేయడం జరిగింది. తరువాత, ఎన్ని మాటలు మాట్లాడినా, ఎన్నిసార్లు ముఖ్యమంత్రిగారు చెప్పినా పట్టించుకోకుండా వున్నారు. ముఖ్యమంత్రిగారు పార్టీ తరఫున అక్కడికి వెళ్ళి వచ్చినా లాభం లేదు. ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారిని కూడా కలిసారు. ఏమి మాట్లాడారో తెలియదు. 17 జూలైన ముఖ్యమంత్రిగారు సమావేశం ఏర్పాటుచేసి ప్రతిపక్ష నాయకులను పిలిస్తే వచ్చాము. ఆరోజు మీటింగుతో

మాట్లాడడం జరిగింది. నేను షే ద్వారా మనవిచేసేది ఏమంటే, ఢిల్లీలో దేవేగౌడ ప్రధాన

10.00 ఉ. మంత్రిగా వచ్చిన తరువాత, మన రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా అయిన తరువాతనే కేంద్రంనుండి 15.5 మీటర్ల ఎత్తున రేడియల్ గేట్స్ పెట్టుకోవడానికి అనుమతి వచ్చింది. గేట్స్ హైట్ యింత ఎత్తున పెంచినప్పటికీ మన తరఫున ప్రభుత్వం ఏమీ స్పందించలేదు. ఆ యిస్యూ గురించి మాట్లాడడం తప్ప, ఏరకంగా కాపాడాలనే విషయంలో ఆలోచన చేయడం లేదు. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ ఏర్పాటుచేసిన సమావేశానికి, ప్రధానమంత్రి, మన ముఖ్యమంత్రి అన్ని పార్టీలవారము వచ్చాము. ఆ సమావేశం తరువాత మేము ముఖ్యమంత్రిగారితో మాట్లాడాము. ఆల్మట్టి పని వెంటనే ఆగే విధంగా చేయండి, ఆంధ్రుల ప్రయోజనాలను కాపాడండి. మా అందరి సహకారం వుంటుంది అని ఫ్లోర్ లీడర్స్ అందరం చెప్పాము. 'యునైటెడ్ ఫ్రంట్ స్టీరింగ్ కమిటీలో యీ యిస్యూను రెయిజ్ చేసి మిగతా ముఖ్యమంత్రులందరికీ వివరిస్తాను' అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈదేశంలోని చాలా పెద్ద రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కమిటీలో వున్నారు. వెస్టు బెంగాల్ చీఫ్ మినిస్టర్ వున్నారు.

Mr. Speaker:- This is not the way to solve the problem.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వినండి సర్. ఇంత ముఖ్యమైన ఇస్యూలో రెండు మాటలు మాట్లాడి ఎలా వూరుకుంటాము? నాలుగు పెద్ద రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు ఈ కమిటీలో వున్నారు. యునైటెడ్ ఫ్రంట్‌కు సపోర్టు చేసే ముఖ్యమంత్రులు ఐదారుగురు వున్నారు. వీరంతా చెప్పినా ప్రధానమంత్రి వినడంలేదంటే ఆశ్చర్యకరంగా వుంది.

Mr. Speaker:- Please...., that is not the problem.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాట్లాడనీయకుండా కూర్చోమంటే ఎట్లా? ఈ యిస్యూను డైవర్టు చేయనీయకుండా వినండి సర్. మేము యిస్యూను హైలైట్ చేస్తున్నాము. ప్రధానమంత్రిగారే స్వయంగా ఐదారుగురు ముఖ్య మంత్రులతో కమిటీ పెడితే, ఆ కమిటీ కర్నాటకకు వస్తే, కర్నాటక చీఫ్‌మినిస్టర్ రానీయను అని చెబుతున్నారు సర్.

Mr. Speaker:- Please hear me first.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పూర్తిగా వినండి సర్.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- సమస్యను పక్కదారి పట్టించవద్దు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అన్ని పక్షాలు ప్రభుత్వానికి సహకారం అందించాలనే అను కుంటున్నాయి. మా ఉద్దేశాలను మేము వ్యక్తం చేస్తాము. వారెవరండీ (సి.పి.ఐ. సభ్యులనుద్దేశించి) కాదనడానికి? మా అభిప్రాయం వినండి సర్.

శ్రీ బి వెంకటేశ్వరరావు:- సమస్యను పక్కదారి పట్టిస్తున్నారు. మేము మాట్లాడ వద్దని అనలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము వారి డైరెక్షన్స్ ప్రకారం మాట్లాడాలా? ప్రజ లందరికీ సంబంధించిన ఈ సమస్య ఎట్లా పరిష్కారం అవుతుంది?

Mr. Speaker:- I am not allowing you. You hear me first. Unless, you hear me, I do not allow anybody to speak. నేను చెప్పేది వినండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రభుత్వం తప్పు చేస్తోంది. ఆ రకంగా చేయకూడదు అని చెప్పడానికే నిలబడ్డాము.

(ఇంటరప్షన్స్)

(At this juncture, Hon'ble Speaker repeatedly requested the Hon'ble Members to resume their seats)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఎప్పుడెప్పుడు పర్మిషన్స్ యిచ్చిందో, పేపర్సను టేబుల్ పైన పెట్టమనండి. ఈ ప్రభుత్వం ఉండగా 15.5. మీటర్ల ఎత్తున రేడియల్ గేట్స్ పెట్టడానికి పర్మిషన్ యిస్తే, ఏమి చేస్తున్నారు?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, వన్ సబ్మిషన్.

(ఈ దశలో శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారి మైకును డిస్‌కనెక్ట్ చేయడం జరిగింది)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు మైక్ తీసివేస్తారా సర్? మమ్ములను ఎందుకు మాట్లాడనివ్వరు?

Mr. Speaker:- In continuation of the statement made by the Chief Minister of Karnataka, adjournment motion has been given by some Hon'ble Members. I had informed them that I would allow them to make a mention after the completion of the

question hour. So I have allowed him to make a mention. But that does not mean that you have to take the entire time of the House. I had permitted to make a mention on the statement made by the C.M., Karnataka. If you want to discuss it again you come in another form.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇంతకంటే ముఖ్యమైన యిష్యూ అసెంబ్లీలో మరొకటి ఏమి వుంది? ఆల్మట్టి డ్యాం కడితే 35 లక్షల ఎకరాల సేద్యపు భూమి దెబ్బతింటుంది.

Mr. Speaker:- Already the issue was discussed twice in the House. Please resume your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సమస్య తీవ్రతను బట్టి, ప్రజా ప్రాముఖ్యత దృష్ట్యా, మేము మాట్లాడడం జరుగుతోంది. కొలతబద్ద పెట్టి యింతే మాట్లాడండి అంటే మాకు బాధ కలుగుతుంది.

(శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారికి మైక్ యివ్వడం జరిగింది)*

Mr. Speaker:- You take seat. Let the Government say.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దేశ ప్రధానమంత్రి నలుగురు ముఖ్యమంత్రులతో స్క్రీనింగ్ కమిటీ వేస్తే, ఆ కమిటీ ఏర్పాటు చేసిన ఇంజనీర్స్‌ను కర్నాటకకు పంపించి ఆల్మట్టి డ్యాం చూడండంటే, కర్నాటక ముఖ్యమంత్రి హెచ్ జె. పటేల్ ఇంజనీర్స్‌కు ఏమి తెలుసు? వెళ్ళిపోండి' అంటే, ఆ ఇంజనీర్లను పంపించిన ముఖ్యమంత్రుల గతి ఏమిటి? ప్రధానమంత్రి విలువ ఏమిటి? ఏమి విలువ వుంది? ప్రధానమంత్రిని, నలుగురు ముఖ్యమంత్రులను లెక్క చేయడం లేదు. మన ముఖ్యమంత్రి, నలుగురు ముఖ్యమంత్రులు కలిసి నాటకం ఆడి, వచ్చినట్లు పోయినట్లు చేస్తే ఎలా?

(అధికార పార్టీ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతూ ఉంది. ప్రధానమంత్రిని కూడా ఎందుకు సర్ లెక్క చేయడం లేదు?

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు సభనుండి బైటకు వెళ్ళిరి)

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జవాబు యివ్వకుండానే వెళ్ళిపోతున్నారు.

(ఇంటరప్షన్స్)

వినండి సర్. డ్యాం పని ఆగడం లేదు. మేమంతా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని చెప్పడం జరిగింది. అయినప్పటికీ డ్యాం వర్కు ఆపడం లేదు. ఇంజనీర్స్‌తో కూడిన ఎక్స్‌పర్ట్స్ కమిటీని కర్నాటక ముఖ్యమంత్రి వెనక్కు పంపాడంటే, ఇంతకంటే సిగ్గుచేటు ఏమి వుంది?

**Sri P. Ashoka Gajapathi Raju:-** Speaker Sir, this is totally unbecoming on the part of the Hon'ble Member. If the issue is important for them, then nobody is stopping them from giving notice of adjournment. First of all, they sleep over on it. They did give notice to you. The other opposition Members gave a notice to you and you are kind enough to give them permission to make a special mention. Now, they (addressing Sri P. Janardhan Reddy) are using the tool to beat the Government.

Our Government is very much aware of the interests of the State. We are doing every thing possible to protect the interest of our State.

Whatever they have to do, there is a way. My request through you to them is to abide by democratic practices. Filibustering the House is neither good for you nor for the House.

**Mr. Speaker:-** (Addressing Sri P. Janardhan Reddy) Kindly conclude the special mention. We have lot of business to complete.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** అధ్యక్షా, నేను తమ ద్వారా మనవిచేసేది ఏమంటే, ప్రధానమంత్రిగారు ఏర్పాటుచేసిన కమిటీ, ముఖ్యమంత్రులు ఏర్పాటుచేసిన ఇంజనీర్ల ఎక్స్‌పర్ట్స్ కమిటీని పంపితే, పటేల్‌గారు వెళ్ళిపొమ్మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? డ్యాం పని ఆపుతారా, లేక యిలాగే ప్రొలాంగ్ చేస్తూ పోతారా? లేక గవర్నమెంట్ వారు నిద్రపోతూ వుంటారా? చెప్పమనండి సర్.

**శ్రీ టి. వెంకటేశ్వరరావు:-** అధ్యక్షా, ఆల్మట్టి డ్యాం విషయం అందరం చెప్పాము. ఇది రాజకీయం చేయకూడదు. ఇది అందరికీ సంబంధించిన సమస్య. ఇప్పటివరకు ఈ సమస్య మీద ప్రభుత్వం టైమ్ టు టైమ్ సరియగు దిశలోనే ప్రయాణం చేస్తూ, ఆ రకంగానే చర్యలు తీసుకోవడం జరిగింది. కర్నాటక ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా వుందో ఈనాడు

10-10 ఉ. కర్నాటక ముఖ్యమంత్రి చేసిన ప్రకటననుబట్టి అర్థం అవుతోంది. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రధానమంత్రి ఆల్మట్టి విషయంపై బాధ్యత వహించాలి. దీనిని రాజకీయం చేస్తున్నందుకు ఆయన బాధ్యతవహించాలి. ఆయన నిపుణుల కమిటీని వేస్తున్నాను అని ప్రకటన చేసిన తర్వాత, నిపుణుల కమిటీకి చట్టబద్ధత లేదని, విషయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది కాబట్టి, నిపుణుల కమిటీ వేయడానికి వీల్లేదని న్యాయశాఖ చెప్పిందని చెప్పగా, మేము ఆ విధంగా సలహా ఇవ్వలేదని తరువాత న్యాయశాఖ చెప్పింది. తరువాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడ చాల స్పష్టంగా చెప్పింది – ఆల్మట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని. కాబట్టి, ఈవేళ ప్రభుత్వం తీసుకొనే ప్రతి చర్య కూడ ప్రజలు గమనిస్తారు. అందుకే ఈ విషయం మీద అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చి, ఏ రకమైన చర్యలు తీసుకోవాలో తీసుకోమని ఆ అధికారాన్ని ఇస్తూ ఇంతకుముందే తీర్మానం చేశాం. ఇప్పుడు కూడ ముఖ్యమంత్రిగారు అదేరకంగా స్పందించి చర్యలు తీసుకొంటారనే నమ్మకం మాకు ఉంది. ఇప్పటి వరకు వారు సరైన చర్యలు వైపే ప్రయాణం చేస్తున్నారు.

అయితే, ఇక్కడ నేను కాంగ్రెస్ పార్టీ మిత్రులకు మనవిచేసేదేమిటంటే, రాజకీయం చేస్తున్నారు రాజకీయం చేస్తున్నారు అంటూ ఒక విషయాన్ని మరచిపోతున్నారు. మొన్న పార్లమెంట్‌లో ఏమి జరిగిందో చూశాం. కర్నాటకలో ఏమి జరిగిందో చూశాం. ఆత్మవిమర్శ చేసుకోవాలి. దీనికంతటికీ కారణం 47 సంవత్సరాలపాటు కాంగ్రెస్ వాళ్ళే అధికారంలో ఉండి, ఇటువంటి వాటికి పర్మిషన్లు ఇచ్చినందుకు వారే దీనికి కూడ బాధ్యతవహించాలి. ఇంతకుముందు జనార్ధన్‌రెడ్డిగారి మీటింగ్ పెట్టి పిలిస్తే మేము కూడా వెళ్ళి చెప్పాం. కాబట్టి మీరు (కాంగ్రెస్) కూడ ఒక జాతీయ పార్టీగా వ్యవహరించి, ఉచితూచి వ్యవహరించాలని ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తూ, దీనిని రాజకీయం చేయవద్దని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, ఈ సమస్య యొక్క ప్రాధాన్యతను ఇందివరకే రాష్ట్ర ప్రజలందరూ కూడ గుర్తించడం జరిగింది. కర్నాటక ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకొని పువ్వాడ నాగేశ్వరరావుగారు మెన్షన్ చేయడం జరిగింది. అయితే దీనిమీద మనమందరం చర్చల్లో పాల్గొనడం కేవలం ఒక కౌంటర్ మాదిరిగా పేపర్లో మాత్రమే వస్తుంది కాని ఇంతవరకు ఈ సమస్య పరిష్కారంకోసం మనం మార్గాలను అన్వేషించలేకపోయాం. కర్నాటక ముఖ్యమంత్రి, కర్నాటక ప్రజలు ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద కానివ్వండి, ఆల్మట్టి ప్రాజెక్టుకు సంబంధించిన విషయం మీద కానివ్వండి మనల్ని అవమానిస్తే, దానిని రాష్ట్ర ప్రజలందరూ స్వీకరించవలసిన అవసరం ఉంది. అన్ని ప్రతిపక్షపార్టీలు, పాలకపక్ష సభ్యులు దీని గురించి ఆలోచించాలి. ఈనాడు మళ్ళీ ఈ సమస్య ప్రస్తావనకు వచ్చింది. హైకోర్టులో స్టాటస్ కో, అట్లాగే పెండింగ్‌లో ఉంది. నలుగురు ముఖ్యమంత్రుల కలయిక సందర్భంగా వేసిన నిపుణుల కమిటీని లెక్క చేసే పరిస్థితిలో కర్నాటక లేదు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ వస్తే, కర్నాటక ప్రభుత్వం వారిని అనుమతించలేదు. కాబట్టి సమస్య పరిష్కారంకోసం సుప్రీంకోర్టుకు

వెళ్ళాలా వద్దా అనే విషయం గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. ఈ సందర్భంగా ఒక విషయం మనవిచేస్తున్నాను అధ్యక్షా, ఈ సమస్య పరిష్కారానికి సుప్రీంకోర్టును ఇన్వాల్వ్ చేయాలా, లేక ప్రెసిడెంట్‌ను ఇన్వాల్వ్ చేయాలా లేక ప్రధానమంత్రిని ఇన్వాల్వ్ చేయాలా అనే విషయం ఇంతవరకు తేలలేదు. కేవలం హైకోర్టువరకు ఈ విషయాన్ని పరిమితం చేసుకొంది తప్ప, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మళ్ళీ సుప్రీంకోర్టుకు పోవడం వంటి చట్టబద్ధమైన చర్యలు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేదు. కేవలం నలుగురు ముఖ్య మంత్రులు కలిసి కమిటీ వేసినంతమాత్రాన అది ఒక పార్టీ ఇష్యూగా మాత్రమే మిగిలి పోతుంది. అదే విధంగా ముఖ్యమంత్రిగారు మరొకసారి చర్యతీసుకొని ప్రధానమంత్రి, ప్రెసిడెంట్, సుప్రీంకోర్టు తలుపు తట్టే పరిస్థితిని ముఖ్యమంత్రిగారు చేయాలి. లేక పోతే, ఏమి చేసినా కూడా ఉపయోగం లేదు. అదృష్టవశాత్తు, ఈ ఇస్యూ వచ్చినప్పుడల్లా రాష్ట్రంలో వర్షాలు బాగా కురిసి, జలశయాలన్నీ నిండిపోవడంతో, ఈ ఇస్యూ కొంత అణిగిపోవచ్చు కాని శాశ్వత పరిష్కారం కోసం మీ యొక్క నిరంతర పోరాటం కొనసాగ వలసిందే. అదే విధంగా ఈ ఆల్మట్టి నిర్మాణం నిలుపుదల చేయడం కోసం పాలకపక్ష సభ్యులకు ముఖ్యమంత్రికి ఎంత బాధ్యత ఉందో, ప్రతిపక్ష సభ్యులకు కూడా అంతే బాధ్యత ఉంది. కాంగ్రెస్ పార్టీకి కూడ దీనిలో బాధ్యత ఉంది అని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, బాధ్యతలనుండి తప్పించుకొంటే సమస్య పరిష్కారం కాదు. అధ్యక్షా, ఈనాడు కేంద్రంలో కాంగ్రెస్, ఇతర పార్టీలు కలిసి పాలిస్తున్నారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ అక్కడ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అండతో దేశాన్ని పాలిస్తున్నాయి. కాబట్టి, వీరు, వారు ఒకటే. అసలు ప్రతిపక్షం అంటూ ఉన్నది బి.జె.పి. ఒకటే. కాబట్టి మా సలహా కూడ విని, చర్యలు తీసుకోండి. మీరు కూడ ఒక నిర్ణయానికి రండి.....

శ్రీ కె. బాపిరాజు:- మేము మేము కొట్టుకొంటూ చచ్చిపోతే, మీరు తినేద్దామని చూస్తున్నారు. మేము ఎప్పుడు కొట్టుకొని చావం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వారు ఇంతకుముందు చనిపోయారు. ఇప్పుడు మళ్ళీ చనిపోయే ప్రసక్తి లేదు. అధ్యక్షా, ఆల్మట్టి సమస్య గురించి ముఖ్య మంత్రిగారు మళ్ళీ ఒకసారి చొరవ తీసుకొని రాష్ట్రపతితో ప్రధానమంత్రికి ఏదయినా ఒక డైరెక్షన్ ఇవ్వడంకోసం ప్రయత్నించాలి. మనం కర్నాటక ముఖ్యమంత్రిని గాని, కర్నాటక ప్రజల్ని తప్పుపట్టడం లేదు. సమస్య పరిష్కారం కోసం ఆమోదయోగ్యమైన, ఆచరణ యోగ్యమైన నిర్ణయాన్ని రూపొందించాలి. దాని ఆలోచనకోసం ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోవాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఆల్మట్టి.....

**Mr. Speaker:- No. I don't allow. This is Special Mention.**

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను అన్ని వివరాల్లోకి పోకుండా కేవలం ఈ విషయానికే పరిమితమై మాట్లాడతాను.

అత్యున్నత స్థాయిలో ప్రధానమంత్రి సమక్షంలో ముగ్గురు ముఖ్యమంత్రులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వాళ్ళు సమావేశమయ్యారు. ఆ సమావేశంలోనే చాల అపశ్రుతులు వచ్చాయి. దాని తరువాత, ఒకటి తరువాత ఒకటి ప్రకటనలు వస్తూ పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. కర్నాటక ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన విషయంలో మాకు చాల బాధగా ఉంది. అధ్యక్షా, మేము ఆరోజే అన్నాం. ప్రధాన మంత్రిగారు సమావేశం నిర్వహించిన తరువాత, నల్గురు ముఖ్యమంత్రులతో ఒక కమిటీని వేసినపుడు, ఆ కమిటీ ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసినపుడు, ఆ కమిటీకి చట్టపరమైన అధికారం ఉందా, ఆ కమిటీ చేసే సిఫారసులు చెల్లుతాయా అనే అనుమానాన్ని వ్యక్తం చేశాం. దాని తరువాత వస్తున్న ప్రకటనలు చూస్తూ ఉంటే, కర్నాటక ముఖ్యమంత్రిగాని, కర్నాటకలో ఉన్న అధికార పక్ష శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతున్న విషయాలు గాని చూస్తూ ఉంటే, చాలా అనుమానాలు వస్తున్నాయి. ఇందాక బోడేపూడిగారు మాట్లాడుతూ 47 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీకి కూడ బాధ్యత ఉందని అన్నారు. మేము మా బాధ్యతలనుండి తప్పించుకోవడం లేదు. మేము చాల స్పష్టంగా చెప్పాం. కేంద్రంలో ఎక్కువకాలం మేము ఉన్నమాట వాస్తవమే. ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మేము ఆ రకంగా పరిపాలన చేశాం. ప్రజలు మీకు అవకాశం ఇవ్వలేదు. సార్, ఇప్పుడు మనం ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఉన్నాం. కేంద్రంలో కాని, రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు. అయినా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఆల్‌మట్టి డ్యామ్ నిర్మాణపు పనుల్ని నిలుపుదల చేయడానికి మేము అన్ని విధాల మీకు సహకరిస్తున్నాము. అధ్యక్షా, ఇప్పుడు ఎన్నో విమర్శలు పత్రికలలో వస్తున్నాయి. ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి. మా యొక్క స్టాండ్ మీకు చెప్పాలి. మేము శాసనసభలో కాని, శాసనసభ బయట గాని మేము రాజకీయం చేయలేదు. కాకపోతే ఒకటే మీకు మనవి చేస్తున్నాను - అయ్యా, మిమ్మల్ని శంకించడం లేదు గాని, మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో మీరు భాగస్వాములుగా ఉఅన్నరు. మేమంతా సహకరిస్తాం. మా పైన అభాండాలు వేసి మా పైన ఆరోపణలు
10.20 ఉ. చేయడానికి పెద్దలు ప్రయత్నం చేయవద్దు. మీ పైననే బాధ్యత ఉంది. మీకు పూర్తిగా సహకరించడానికి తయారుగా ఉన్నాం. ఈరోజు కర్నాటక ముఖ్య మంత్రి ప్రకటనలో గూడార్థం ఉంది. ప్రధానమంత్రి సమక్షంలో జరిగాయి. మంత్రి ప్రకటనలో గూడార్థం ఉంది. ప్రధానమంత్రి సమక్షంలో జరిగాయి. అందువల్ల కొన్ని అనుమానాలు వున్నాయి. త్వరపడండి. ఏ రకమైన ప్రయత్నం చేస్తారో చేయండి. కాని ఆల్‌మట్టి నిర్మాణాన్ని ఆపుచేయడానికి ఈరకంగా తీర్మానాలు చేస్తే సరిపోదు. మీరు ముందుకి సాగండి. ఆపుచేయండి. మాపైన మాత్రం అభాండాలు వేస్తే అది మంచిది కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా సున్నిత మైన సమస్యపైన మాట్లాడేరు. ఆరోపణలు, ప్రత్యారోపణలు, మనలో వున్న రాజకీయ

భేదాల పైన చర్చలు చేయడం సందర్భోచితమూ కాదు, సమస్యకు పరిష్కారముకాదని సవినయంగా సభ్యులందరికీ మనవిచేస్తున్నాను. ఒకే ఒక పరిష్కార మార్గం వుంది. దాని వల్ల మనకు అనుకూలంగా తప్పకుండా పరిష్కారం దొరుకుతుంది. ఏకోన్ముఖంగా, విశ్వాసపూర్వకంగా పోరాడితే సాధ్యపడుతుంది. ఇదివరకు ప్రధానమంత్రిగారు చెప్పారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడి, చర్చించుకుంటారని ఒక అభిప్రాయం చెప్పారు యిటీవల. ఆలస్యం లేకుండా మన ముఖ్యమంత్రిగారు మరొకసారి చొరవ తీసుకుని, కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రితో అధికారికంగా చర్చించి, చట్టబద్ధమైన పరిష్కార మార్గానికి ఉద్యుక్తం కావాలి. అది తప్ప మార్గం మరి లేదు. ఆలస్యం చేయడంవల్ల అక్కడ నిర్మాణం జరిగిపోతోంది. ప్రధానమంత్రి సలహాతో, చివరి సమావేశంగా దీనిని పెట్టుకుని, తరువాత చట్టబద్ధమైన, రాజకీయబద్ధమైన చర్యలకు ఉపక్రమిస్తే తప్ప న్యాయం జరగదు. ఆ దిశలోనే ఆలోచించాలి. అంతే తప్ప మనలో మనం రాజకీయాలు ఏకరువు పెట్టుకుంటే సమస్య పరిష్కారం కాబోదని సవినయంగా అందరికీ మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిప్యూటీ):– అధ్యక్షా, ఆల్మట్టి డ్యాం నిర్మాణం జరిగిపోతోందన్న విషయం వాస్తవం. కాంగ్రెసు వారు రెండవసారి వాకౌట్ చేసి వచ్చారు. వారు ఆవేదన తెలియచేశారు. ప్రతిపార్టీ వారూ మాట్లాడుతూ, ఆవేదన తెలిపి, నిర్మాణం ఆపాలని ఒక మాట మీద ఉన్నామన్నారు. సంతోషం. రాజకీయాలు చర్చించుకోకుండా, ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు పట్టుదలతో అన్ని కాగితాలు తెచ్చి, ముందు వుంచి, ఏ త్యాగానికైనా ముందుండి సిద్ధంగా వున్నామని చెప్పారు. అందరం కలిసి ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించాలే తప్ప, వేరేరకంగా మాట్లాడటం మంచిది కాదు. అలాగే ముఖ్యమంత్రిగారు అన్ని కార్యక్రమాలు చేస్తూ వున్నారు. ఇది జాతీయసమస్యగా రూపుదాల్చే పరిస్థితి వుంది. ముఖ్యమంత్రులంతా కలిసి కేంద్ర స్థాయిలో నిర్ణయించి, అన్ని పక్షాలతో కలుపుకుని వాస్తవాలు చెప్పి తీసుకువస్తున్నారు. దానిని అర్థం చేసుకుని చెప్పాలే తప్ప, ఏదో చేయండి అంటే, ఏమి చేయాలో చెప్పండి. మాకు, మీకు కూడా ఆవేదన ఉంది. రెజిగ్నేషను ఒకటే మార్గమా? దేవెగౌడకు మద్దతు విత్‌డ్రా చేసుకోవడమా? అర్థం కావడం లేదు. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ మా పార్టీ తరఫున పర్మిషను తీసుకుని మాట్లాడేమని చెబుతున్నారు. మేమిద్దరం అన్నాదమ్ములం పోట్లాడుకుంటున్నాం. ఈ వేళ జాతీయస్థాయిలో మీరు ప్రధానమైన ప్రతిపక్షం. అన్నదమ్ములు పోరాడుకుంటూ వుంటే న్యాయం ఎవరివైపు వున్నదో చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉంది. జాతీయస్థాయిలో ప్రతిపక్షనాయకులు ఈ పాలసీ మీద ఉత్పన్నం కాబోతున్న పరిస్థితిపై స్పష్టమైన అభిప్రాయం ప్రకటింపచేయాలని వారిని కోరుతున్నాను. కాంగ్రెసు నాయకులు కూడా చెబుతున్నారు. ప్రతిపక్షంగా వుండటమే కాకుండా బలమైన స్థాయిలో పి.వి. నరసింహారావు అక్కడ వున్నారు. ఆయన తమ పాలసీని స్పష్టంగా చెప్పాలి. అంతర్గత విభేదాలు విడనాడి, జాతీయ స్థాయిలో అందరూ కలిసి నిర్దుష్టమైన కార్యక్రమం గురించి ఆలోచించాలని కోరుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఆల్మట్టికి సంబంధించినంతవరకూ మా నాయకుడు చంద్రబాబునాయుడే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈరోజు మళ్లీ చాలామంది సభ్యులు వారి సూచనలు యిచ్చారు. మొదటినుంచి కూడా ఆంధ్రప్రదేశ్ వైపునుంచి కన్సిస్టెంటుగా ఒకే స్టాండు మీద వున్నాం. బచావత్ అవార్డు ట్రిబ్యునల్‌ను కర్నాటక వయొలేట్ చేశారు. దీనిపైన కన్సిస్టెంటుగా యాక్షను తీసుకుని, ఆల్మట్టి నిర్మాణాన్ని ఆపు చేయమని మొదటి నుంచీ అడుగుతున్నాం. అంతేకాకుండా, కర్నాటక వారు పైన వున్నారు కాబట్టి, మనం క్రింద వున్నాం కాబట్టి, మేము కట్టుకుంటాం అనే ధోరణిలో కట్టుకుంటున్నారే తప్ప బచావత్ అవార్డు ప్రకారం లెక్కబెట్టడం లేదు. ఈ విషయమై చాలాసార్లు ఆలోచించాం. క్రానలాజికల్‌గా ఆలోచిస్తే, కోదండరెడ్డిగారు చెప్పినట్లు, ప్రధానమంత్రిగారు పెట్టిన మీటింగు తరువాత, స్టీరింగ్ కమిటీలో మాట్లాడేము. నలుగురు ముఖ్యమంత్రులు అఫీషియల్‌గా ఇంజనీర్ల కమిటీని పంపించాలని నిర్ణయం తీసుకున్నారు. స్టేట్సులో వచ్చిన వారు 7 మంది అయితే, సి.డబ్ల్యు.సి. మరియు ప్లానింగు కమీషను మొత్తం 9 మందిని పంపించాలని నిర్ణయించడం జరిగింది. కాని పంపించిన తరువాత కేంద్రం మళ్లీ ఆలోచించి, విషయం కోర్టులో వుంది కాబట్టి, సబ్‌జుడిస్ అవుతుందనీ పంపవద్దని, వెనక్కు పోయారు. జ్యోతిబసుగారు ఒకటే చెప్పారు. కమిటీ విజిట్ చేసి రిపోర్టు యిస్తారు, తర్వాత యాక్షను తీసుకుంటారని ఆయన చెబితే కర్నాటకకు పోయాక కమిటీని తిరిగి పంపించారు. మాకు అక్కడ నో కాన్ఫిడెన్సు మోషనుంది, 28 తేదీ తర్వాత మళ్లీ పంపించమని చెప్పడం జరిగింది. పేపర్లలో కూడా వచ్చింది. ఇది యిలావుంటే, కర్నాటక ముఖ్యమంత్రి నాకు ఫోను చేసి, మనిద్దరం కూర్చుని మాట్లాడుకుందామని, సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. నేను రాజేశ్వరరావుగారికి విజ్ఞప్తి చేసేది, ఆ విధంగా సమస్య పరిష్కారం కాదు. ఇంకా కన్ఫ్యూజన్ పెరుగుతుంది. ఎత్తు ఎంత పెంచారు, వయొలేషన్ ఎక్కడ జరిగింది మొదలైన డిటెయిల్సు వస్తే తప్ప మేము మాట్లాడుకోడానికి గ్రౌండు లేదు. ఆ ఉద్దేశంతోనే చెప్పాను. నలుగురు ముఖ్యమంత్రుల కమిటీని మీరు ఆనర్ చేయండి. రిపోర్టు రానివ్వండి. రిపోర్టు వచ్చేక కూర్చుందాము. ఆంధ్రరాష్ట్రానికి, కర్నాటక రాష్ట్రానికి తెలియచేద్దాం. నిర్ణయం తరువాత చేద్దాం అని. తర్వాత, వాళ్ల చీఫ్ సెక్రటరీగారు మన సి.ఎస్.గారికి ఫ్యాక్సు పంపించి, స్కీమ్ బి ప్రకారం వాటర్ షేరు చేసుకుందాం అని అన్నారు. మనం క్లియర్‌గా కాదని రిప్లయి పంపించాము. నిన్న మళ్లీ కర్నాటక ముఖ్యమంత్రి ఢిల్లీలో మాట్లాడుతూ కమిటీకి సంబంధం లేదు. ఒక్క సి.డబ్ల్యు.సి. అయితేనే ఒప్పుకుంటామని అన్నారు నిన్న. కర్నాటక ప్రభుత్వానికి కన్సిస్టెన్సీ లేదు. మాటలు మారుస్తున్నారు. మనమైతే స్పష్టంగా వున్నాం. మొదటినుంచీ ఒకే మాట మీద ఉన్నాం. మీరు కట్టే ఆల్మట్టి డ్యాం ఇల్లీగల్ అని చెప్పాం. అయితే ఈవేళ కోర్టులో ఆర్గ్యుమెంట్సు అయిపోతున్నాయి. మనం పరాశరన్‌ని పెట్టాం. వారు నారిమన్‌ను పెట్టారు. జడ్జిమెంటు కూడా వచ్చే పరిస్థితి వుంది ఈరోజో రేపో. పొలిటికల్‌గా ఏమి చేయాలో ఆలోచించుకోవాలి. ప్రతీసారీ జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ మేమేదో తప్పు చేసినట్లు చెబుతున్నారు. ఆయన విషయాన్ని డైజెస్టు చేసుకున్నట్లు కనబడటం లేదు. మొత్తం డాక్యుమెంట్సు పెట్టాను. వాస్తవాలు చెప్పాను. మీరు నేను ఆర్గ్యు చేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరు. వాస్తవాలు నమ్ముతారు. సిన్సియారిటీ మీద ప్రజలు జడ్జిమెంటు యిస్తారు. తొందరపడవద్దని మనవిచేస్తున్నాను.

ఈరోజు మా ప్రధానమంత్రి అని మమ్మల్ని అన్నారు. మేమూ వున్నాం, మీరూ సపోర్టు చేస్తున్నారు. మేము లోపల వుండి, సి.పి.ఎం. యునైటెడ్ ఫ్రంటులో వుండి, మీరు బయట వుండి అన్‌కండిషనల్‌గా సపోర్టు చేయడం జరుగుతోంది. అది మీరు మరచిపోవద్దని
10·30 ఉ. మనవిచేస్తున్నాను. ఇది ఈ ఒక్క రోజులో వచ్చింది కాదు. 82 నుండి మొదలు కొని 89, 90, 96లో దేవెగౌడ గవర్నమెంటులో కూడా జరిగింది. ఆ రకంగా వరుసగా పర్మిషన్లు ఇచ్చారు. మనం అందరం కూడా అనైక్యతగా వుండి రాజకీయం చేసు కొంటున్నాము అనే అభిప్రాయం ప్రజలకు వస్తే వారు మనలను క్షమించరని తెలియ చేస్తున్నాను. ఈరోజు మళ్ళీ మాట్లాడాను. నిన్న పేపర్లో వచ్చింది — జ్యోతిబసుగారితో మాట్లాడాను, లల్లూప్రసాద్‌గారితో మాట్లాడాను. నలుగురు ముఖ్యమంత్రులు పంపుతాము అంటున్నారు. మీ మాట మీరు నిలబెట్టుకొంటారా లేదా, ఆపించుతారా, లేదా? కర్నాటక గవర్నమెంట్ మీమాట వినకపోతే స్పష్టంగా చెప్పండి, తరువాత ఏమి చేయాలో ఆలోచిద్దాము అని మాట్లాడాను. మళ్ళీ దీనిపై ఇంకొక రికమెండేషన్ కూడా ఇచ్చాను. ఇంకొక విషయం చెబుతున్నాను, ఈరోజు అందరం కలసి రాజకీయంగా పోరాటం చేయాలి. పార్లమెంటులో, మా మెంబర్లు 16 మంది ఉంటే, మీవాళ్ళు 21 మంది వున్నారు. సి.పి.ఐ., సి.పి.ఎం. వారు ఉన్నారు. మీరు ఢిల్లీలో, ఒకపాలసీ, హైదరాబాదులో ఒక పాలసీ చేస్తున్నారు. ఇక్కడకు సంబంధించి మరి ఈ మంత్రివర్గంలో....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఆల్మట్టి సమస్యను ప్రాధాన్యత ఉంది కాబట్టి, రాజ్య సభలో మా సభ్యులు బంగారు లక్ష్మణ్ మాట్లాడారు అని పేపర్లో కూడా వచ్చింది. మా సమయం తీసుకొని మరల మమ్ములను అంటారేమిటి సార్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— వెంకటేశ్వరరావుగారు చెప్పినదాంట్లో ఒక విషయం ఆలోచించాలి. మీపార్టీ నేషనల్ పార్టీ. కర్నాటకలో, ఆంధ్రలో కూడా మీపార్టీ ఉంది. వారు చేస్తున్నది పొరబాటని చేయవలసిన బాధ్యత మీకు ఉంది. ఇక మిత్రులు కాంగ్రెస్‌వారు వున్నారు — కర్నాటకలోనూ, ఆంధ్రలోనూ, వున్నారు, మీరు ఆలోచించండి. మన ఎం.పి.లను, నాయకులను, బి.జె.పి. కానివ్వండి, కాంగ్రెస్ కానివ్వండి పిలిపించి ఆలోచించండి. మీవైపునుండి మీరంతా సపోర్ట్ చేయవలసిన అవసరం ఉంది. కేంద్రంపైన, కర్నాటక పైన వత్తిడి తేవాల్సిన బాధ్యత మీపైన కూడా ఉందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేయాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. సి.పి.ఐ., సి.పి.ఎం. లకు నేషనల్ స్థాయిలో మంచిపేరు ఉంది. ఇది చాలా న్యాయమయిన సమస్య అనే ఉద్దేశ్యంతో, వారు పూర్తి సహకారం ఇస్తున్నారని తెలియచేస్తున్నాను. ఇంతవరకు నేషనల్ స్థాయిలో చేస్తున్నారు. ఇప్పుడు ఇక్కడ కూడా చేయాలని కోరుతున్నాను. రెండు, మూడు రోజులలో దీనిపై ఒక నిర్ణయం తీసుకొని, పొలిటికల్‌గా, లీగల్‌గా కూడా సంప్రదించుదాము. ఇందులో రాజీలేదు. రాజీలేని పోరాటం చేయాలని, చేస్తానని తెలియచేస్తూ, మీవద్ద సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా,....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ కావాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు క్లియర్ చేసిన తరువాత మళ్లీ క్లారిఫికేషన్ ఏమిటండి?

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ, స్పెషల్ మెన్షన్ క్రింద వారు సమాధానం చెప్పారు. మనకు హౌస్ ఇంకా చాలారోజులు వుంటుంది. అప్పుడు తీసుకొందాము. ఇప్పుడు మాత్రం వేరే బిజినెస్‌కు పోదాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పువ్వాడ నాగేశ్వరరావుగారు అన్నట్లు, ముఖ్య మంత్రిగారి చిత్తశుద్ధిని మేము శంకించడం లేదు. చిత్తశుద్ధి శంకిస్తున్నది మీరు. ఈ ఇష్యూ మీరు ఎందుకు లేపారు? ఇది మంచి పద్ధతి కాదు. మిత్రపక్షాలకు ముఖ్య మంత్రిగారు రెస్పాన్సిబుల్‌గా వుంటున్నారు కాబట్టి కేవలం ప్రభుత్వానికి సహకరించడం కోసం, సహాయం చేయడం కోసం ఈ విధంగా చెయడం మంచిది కాదు. ఈవైపున కూర్చొని శల్యసారధ్యం చేయడం మంచిపద్ధతి కాదు.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- శల్యసారధ్యం ఏమిటి సార్....

(అంతరాయం)

అధ్యక్షా, నేను మీకు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. As a Leader of our party, you have given me permission to speak. With due respect to the Chair. స్పెషల్‌గా మెన్షన్ చేయమన్నారు. చాలా తక్కువ సమయంలో విషయాన్ని సభ దృష్టికి తీసుకురావడం ద్వారా దీనికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నాము. దీనిపై మూడుసార్లు రిజల్యూషన్ కూడా పాస్ చేసుకొన్నాము. దీనిని సీరియస్‌గా దృష్టిలో పెట్టుకోవాలి. ఇది రాష్ట్ర అభివృద్ధికి సంబంధించింది కాబట్టి దీనిని సకాలంలో ముందుకు తీసుకువెళ్ళాలని రెయిజ్ చేశాను. ఇందులో శల్యసారధ్యం చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. విద్యాసాగరరావుగారు ఆ విధంగా మాట్లాడడం భావ్యంగా లేదు. నేను మాట్లేడప్పుడు ఎవరినీ కించపరిచే విధంగా మాట్లాడను. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం.... As rightly said by the Hon'ble Chief Minister, people are looking from outside and they will judge us tomorrow. ఎవరు ఏమి చేస్తున్నారు ఏపార్టీ ఏమిటి, కర్నాటకలో ఏమిటి, కేంద్రంలో ఏమిటి అని ప్రజలు చూస్తున్నారు. చీఫ్ మినిస్టర్‌గారిని కలవడానికి మమ్ములను జనార్ధన్‌రెడ్డిగారు పిలిపిస్తే వెళ్ళాము. ఎందుకంటే

ఆయన ప్రతిపక్ష నాయకుడు, ఆయనను గౌరవించవలసిన బాధ్యత కూడా మాకు వుంది. ఆయన అపోజిషన్ అని అనుకోలేదు. చాలా గాయపడే మాటలు అంటున్నారు కాబట్టి. ఇది మంచి పద్ధతికాదని చెబుతున్నాను. జనార్ధన్‌రెడ్డిగారు శల్యసారధ్యం చేస్తున్నారా? ఆయన వెళ్ళివచ్చారు, సంతోషించాము. ఆయన అపోజిషన్‌లో వున్నారు కాబట్టి కొన్ని కాగితాలు కూడా తెచ్చారు. ఆయన, నేను, బి. వెంకటేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు కూడా ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళాము. మూడుసార్లు తీర్మానం చేశాము. ఈరోజు న్యూ డెవలప్‌మెంట్ వచ్చింది ఇక్కడ ఒక మాట చెప్పి ఇంకొకచోట ఇంకొక మాట చెప్పవలసిన అవసరం లేదు. ఇక్కడ ఇస్యూ పరిష్కారం కాలేదు. న్యాయం జరగలేదు. మన రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగే విధంగా, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి Again, the situation has changed. The Chief Minister of Karnataka State is going back as he is not standing by his statement given earlier with regard to Almatti. కర్నాటక వారు ఎప్పటికప్పుడు మాటలు మారుస్తున్న పరిస్థితిలో ఏమిచేస్తారో, తదుపరి చర్యలు ఏమి తీసుకొంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఇక్కడ ఒకపాలసీ, అక్కడ వేరే పాలసీ అని చెప్పారు. అక్కడ ఉపేంద్రగారు కూడా పార్లమెంటులో మాట్లాడారు. అది పేపర్లలో వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.లు గట్టిగా, ఈ ఆల్మట్టి డ్యాం పని ఆపాలని నాలుగుసార్లు ప్రధానమంత్రితో మాట్లాడడం జరిగింది. ఆగష్టు 13 వరకు ముఖ్యమంత్రిగారితో పూర్తిగా సహకరించాము. ఆ తరువాత కమిటీ వేసినప్పుడు ఆ కమిటీకి లీగల్ రికమండేషన్స్ చేసే విధంగా చట్టం చేయాలని చెప్పాము. కానీ వారు చెప్పినట్లు జరిపించడం లేదు. అందువలన వారి నాయకత్వం మీద నమ్మకం లేదని మీదృష్టికి తెచ్చాము. అక్కడ పని ఆగడం లేదు. లీగల్ కమిటీ వేయాలి కానీ, అది లేకుండా ఇంటర్నల్ పార్టీ ఎఫెయిర్స్ నడిపిస్తే లాభం లేదు. నలుగురు చీఫ్ మినిష్టర్లతో కమిటీ వేయగా, చంద్ర బాబునాయుడుగారు చీఫ్ మినిస్టరుగా ఉండగా, దేవెగౌడ ప్రధానమంత్రిగా వుండగా, రాష్ట్రంలో రెండుసార్లు రిజల్యూషన్ చేయగా సి.డబ్ల్యు.సి. వారు ఏవిధంగా దీనికి పర్మిషన్ ఇచ్చారు? సెంట్రల్ గవర్నమెంట్ 15.5 ఎత్తు పెంచడానికి ఏదయితే పర్మిషన్ ఇచ్చారో అది మీరు ముఖ్యమంత్రి అయిన తరువాతే ఇచ్చారు. దీనిని ఏమంటారు చెప్పండి? దీనిని ఎట్లా ఆపాలో చెప్పండి. పని ఆపడానికి ఏమి చేస్తున్నారు? జ్యోతిబసు మీరు చెప్పి సమయం గడపకండి. పని ఆపడానికి ఏమిచేయాలో చెప్పండి. మేము గవర్నమెంటుకు సపోర్టు చేసినా,

10.40 ఉ. ఒక సిద్ధాంతంగా సపోర్టు చేస్తున్నాము. మీలాగ నలుగురు మంత్రులను పెట్టుకుని మేము పవర్ ఎంజాయ్ చేయడంలేదు. కాబట్టి మీరు ముఖ్యమంత్రి అయిన తరువాత గేట్ల హైట్‌కు 15.5 మీటర్ల వరకు పర్మిషన్ ఇచ్చారు. ఆ ఆర్డర్స్ క్యాన్సిల్ చేయించండి. ఏమి చెబుతారో చెప్పండి.

(అంతరాయం)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, కొంతమంది గౌరవ సభ్యులు ఏదో ఒకరి మీద కాస్త బురద చల్లితే బాగుంటుందని వ్యవహరిస్తున్నారు. మేము అట్లా కాదు. మీరు మిత్రపక్షం, అవకాశవాదమని చెబుతున్నారు. అవకాశవాదం లేదు. మేము తప్పు చేస్తే మిత్ర పక్షమైనా అందులో మినహాయింపు లేదు. గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తడుముకున్నట్లు, అక్కడ ఒక మాట, ఇక్కడ ఒక మాట చెప్పేది ఎవరు? జాతీయ పార్టీగా వ్యవహరించమని చెప్పాము. దానిని ఒదిలిపెట్టి మీరు అవకాశవాదులంటూ గుమ్మడికాయ దొంగగా వ్యవహరించడం మంచిది కాదు. అటువంటి రిమార్క్స్ మానుకోవాలని మనవిచేస్తూ, ముఖ్యమంత్రిగారు సరియైన దిశలో పయనిస్తున్నారు, ఇకముందు కూడా సరియైన దిశలో పయనించి సమస్యను పరిష్కరించమని చెప్పాను. అంతే తప్ప, అవతలివారి మీద బురద చల్లడం నా పని అనే పద్ధతి మానుకోవాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను మాట్లాడినపుడు చాలా స్పష్టంగా చెప్పాను. మళ్లీ జనార్ధన్‌రెడ్డిగారికి ఒక డౌట్ వచ్చింది. గేట్స్ పెట్టారు కాబట్టి అది ఏమి చేస్తున్నారని అడిగారు. ఈ విషయం మేము అడిగినపుడు ప్రధానమంత్రి అందరి ముందూ చెప్పింది ఏమిటంటే, నేను ప్రధానమంత్రిని అయిన తరువాత ఇచ్చిన పర్మిషన్స్ క్యాన్సిల్ చేస్తాను; అంతకుముందు ఇచ్చిన దానిని ఏమి చేస్తారు, కావాలని రాజకీయం చేస్తున్నారని అడిగారు. ఆయన చెప్పేదేమిటంటే, 1988లో నేను ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రిని కాదు. ఆనాడు కాంగ్రెసు గవర్నమెంటులోనే టి.ఎ.సి. క్లియర్ చేశారు. తరువాత వరల్డ్ బ్యాంకు కోసం ప్లానింగు కమీషన్‌కు పోకముందు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కోసం మళ్లీ క్లియర్ చేయడం జరిగింది. 1990లో ప్లానింగ్ కమీషన్‌లో, దీని హైట్ కాని, అన్నీ ఒప్పుకుంటూ అడ్వాన్స్ కెపాసిటీకి ఆ రోజు క్లియర్ చేశారు. 1996 జనవరిలో మన ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ప్రధానమంత్రి పి.వి. నరసింహారావుగారు ఉన్నపుడు సి.ఇ.ఎ. (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ) ఇన్ ప్రిన్సిపుల్, 1107 మె.వా. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడం కోసం, ఆరోజు మళ్లీ క్లియరెన్సు ఇచ్చారు. నేను అనేది, ఇవన్నీ జరిగాయి. These are all on records. నేనూ, మీరు మార్చలేము; ఇంకా కొన్ని ఉన్నాయి, అవన్నీ ఇక్కడ మాట్లాడకూడదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పర్మిషన్లు ఇచ్చినవి, ప్రైమ్ మినిస్టర్ క్యాన్సిల్ చేసినవి, మా గవర్నమెంటు ఇచ్చిన ఆర్డర్స్ అన్నీ టేబుల్ మీద పెట్టమనండి. ముఖ్యమంత్రిగారు హౌస్‌ను తప్పుదారి పట్టిస్తున్నారు. వివరాలు టేబుల్ మీద పెట్టండి. దానిని క్యాన్సిల్ చేస్తారా, చెప్పండి. అధ్యక్షా, నాకు మైకు ఇవ్వండి, మాట్లాడడానికి మాకు అవకాశం లేదు.

(అంతరాయం)

Mr. Speaker:- No, please. The Chief Minister is on his legs.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జనార్ధన్‌రెడ్డిగారు చెబుతున్నారు, ప్రధాన మంత్రిగారు క్యాన్సిల్ చేశారని, వారు క్యాన్సిల్ చేశారని నేను చెప్పలేదు, రికార్డు మీద ఉంది. ఆ రోజు ప్రధాన మంత్రి క్వశ్చన్ చేశారని చెప్పాను. ఆ రోజు ఖోడేపూడిగారు, పువ్వాడగారు, విద్యాసాగరరావుగారు వారందరి సమక్షంలోనూ చెప్పడం జరిగిందని చెబుతున్నాను. మీకు అర్థం కాకపోతే నేను ఏమీ చెప్పలేను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది తప్పు దోవ పట్టించడం. ఏ గవర్నమెంటులో ఎప్పు డెప్పుడు పర్మిషన్లు ఇచ్చారో, అవి హౌస్‌లో పెట్టించమనండి. పర్మిషన్లు క్యాన్సిల్ చేయ మనండి.

(అంతరాయం)

Mr. Speaker:- We should understand the basic principle of Parliamentary democracy. Please take your seat.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వాస్తవాలు ఇవన్నీ. 1996, జనవరి 17 నాడు సి.ఐ.ఎ. ఇన్ ప్రిన్సిపల్ క్లియరెన్సు ఇచ్చింది. కావాలంటే ఆర్డర్స్ కూడా పంపిస్తాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అల్మట్టి డ్యాం పనులు మొదలు పెట్టినప్పటినుండి ఏమి ఆర్డర్స్ ఇచ్చారో, అవి అన్నీ టేబుల్ చేయించమనండి.

Sri N. Chandrababu Naidu:- O.K. agreed.

Mr. Speaker:- It is not good at all. Please take your seat.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు వాస్తవాలన్నీ కావాలంటే హౌస్‌లో పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు. డాక్యుమెంట్సుతో సహా అన్నీ పెడతాను. అయితే జనార్ధన్‌రెడ్డిగారు ఎప్పుడు మాట్లాడినా, మంత్రులకోసం మేము అక్కడ ఉన్నామని, ఇప్పుడు కూడా మాట్లాడారు. ఇంతకుముందు విద్యాసాగరరావుగారు - మీరు ఎందుకోసం సప్మోర్టు చేస్తున్నారనే విధంగా మాట్లాడారు. ఆ విషయాలు నేను చెప్పదలచు కోలేదు. అది బాగుండదు. అవన్నీ ఈ హౌస్‌లో మాట్లాడుకుంటే....

(అంతరాయం)

అధ్యక్షా, నేను అనేది, అసెంబ్లీలోని కాంగ్రెసు ఫ్లోరు లీడర్స్ హుందాగా ప్రవర్తించవలసిన అవసరం ఉంది. ఇంతకుముందు భాష కాని---- ఆయన ఒకవేళ నా పొజిషన్‌లో ఉండి, నేను కాని ఆయనలా మాట్లాడితే ఏమి అయ్యేదో ఈ హౌజ్ నాకు తెలియదు.

(తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, మీరు కూడా సబ్జెక్టు స్టడీ చేసి, లేకపోతే, ఇలా చేయమని సజెషన్ ఇస్తే నేను చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఈరోజు ఒక ఇష్యూ వచ్చి, దీనిమీద ఇలా చేద్దామని, ఇది నెక్స్టు స్టెప్ అని మీరు చెప్పగలిగితే----

(తిరిగి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— రాష్ట్రాన్ని రక్షించనపుడు ఆయన ముఖ్యమంత్రిగా ఎందుకు?

(తిరిగి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, ఈనాడు — ఇప్పుడు ఎంతసేపు మాట్లాడినా కూడా జనార్ధన్‌రెడ్డిగారు----

(అంతరాయం)

మేమూ అదే డిమాండు చేశాము. అందరమూ అదే డిమాండు చేస్తున్నాము. Stop Almatti works immediately. టెక్నికల్ కమిటీకి పంపిద్దాము. రిపోర్టు రెండవ డిమాండు. కర్నాటక సి.ఎం. — మీరు కూడా ఆంధ్ర రాష్ట్రంలో, ప్రాజెక్టులు కట్టారు, ఆ ప్రాజెక్టులన్నీ ఇన్స్పెక్టు చేద్దామని అంటే నేను ఒప్పుకున్నాను. మేము బచావత్ ట్రిబ్యునల్ అవార్డును వయొలేట్ చేయలేదు. మా ప్రాజెక్టులన్నీ చూడండి. కృష్ణా నది మీద మీ ప్రాజెక్టులు చూద్దాము, ఎవరు వయొలేట్ చేస్తే, వారి మీద చర్య తీసుకుంటామని నేను బేషరతుగా ఒప్పుకున్నాము. జనార్ధన్‌రెడ్డిగారు మీరు స్టాప్ చేయించండని అన్నారు. ఎట్లా స్టాప్ చేయిద్దాము? అసెంబ్లీ మెంబర్లు అందరూ పోయి స్టాప్ చేయిద్దాము అంటే, రండి. ఆ రకంగా చేయిద్దాము. ఆ స్టాప్ చేయడానికే ఈ ప్రయత్నాలన్నీ. మీకు అది చాత కాకుంటే — ఏమి మాట్లాడుతున్నారు? You don't know it.

(తీవ్ర అంతరాయం)

సభా మర్యాదలు తెలియకపోతే, దయచేసి మిగిలిన ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు, వారి దగ్గర నేర్చుకుంటే మంచిది. సభా మర్యాదలున్నాయి. మీరు లేచినపుడు నేను కూర్చోవాలి. మేము లేచినపుడు మీరు కూర్చోవాలి. అది సభా మర్యాద. అది కూడా తెలియకుండా ప్రవర్తిస్తే, ఏమి పద్ధతి ఇది?

(తీవ్ర అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సభా మర్యాదలు ఆయన దగ్గర నేర్చుకునే అవసరం లేదు. ఏ విధంగా ప్రవర్తించాలి అనేది నాకు తెలుసు. మా ప్రవర్తన బాగుందా లేదా అనేది ప్రజలే చెబుతారు.

(తీవ్ర అంతరాయం)

10.50 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు ఇష్టము వచ్చినట్లు ప్రవర్తిస్తామని మాట్లాడితే ఎట్లా? నేను మరొకసారి తెలియజేసేదేమంటే ఈ సమావేశాలు ఇంకా చాలా రోజులు కొనసాగుతాయి కాబట్టి అక్కడ జరుగుతున్న పనులను మనం ప్రతిరోజు వాచ్ చేస్తున్నాము. తప్పకుండా కర్ణాటక ప్రభుత్వంపైన, కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చి ఆల్మట్టి డ్యాం పనులను ఆపుచేయడానికి అన్ని చర్యలు తీసుకొందామని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌కు వెళదాము.

(అంతరాయం)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. ఈ సభకి ఉపయోగపడే ఒక సూచన చెపుతాను.

(అంతరాయం)

Mr. Speaker:- Let us be very clear about this. Please Co-operate with the Chair. I request all the Members to understand the business of the day. You are speaking without understanding the business and without going to the business you are going on speaking. Lot of time is being wasted and people are the sufferers, please understand.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా. 19.8.96 నుంచి శాసనసభా సమావేశాలు ప్రారంభమైనాయి. ఆనాటినుంచి ఈనాటివరకు రైతుల గురించి కానీ, రైతు కార్మికుల గురించి కానీ ఈ శాసనసభలో చర్చలు జరగలేదు. ఈ ఆల్మట్టి డ్యాం సమస్యపైన మనం ఎంత చర్చించి వారికి చెప్పినా వారు కట్టి తీరుతారు. అయితే మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. మనం సుప్రీం కోర్టుకి వెళ్లి ఇంటీరియం ఆర్డర్స్ తీసుకోవాలా లేక ఏమి చేయాలన్న దృష్టితో మా యొక్క సలహాలు కూడా తీసుకోండి. Those who are interested in Almatti, you allow them to participate in the meeting. ఊరికే శాసనసభలో ప్రసంగాలు చేస్తే సరిపోదు. మీరు కానీ, మేము కానీ అరిచి గీ పెట్టినా, ప్రభుత్వం సపోర్ట్ విత్‌డ్రా చేసుకొన్నా వారు కట్టడం మాత్రం ఆపరు. ఇది దృష్టిలో పెట్టుకోండి. సుప్రీం కోర్టుకి అప్రోచ్ అవుదామా?

వేదే ఏ మార్గం అవలంభించాలన్నది ఆలోచించాలి. ఈ విధంగా మనం సభా సమయం వృథా చేసుకొంటూ పోతే సామన్య ప్రజలు మనలను క్షమించరు. వారు సమావేశాల ప్రొసీడింగ్స్‌ని అబ్జర్వ్ చేస్తున్నారు. దయచేసి ఆలోచించండి. మాలాంటి వారికి కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. కేవలం ముందు సీట్లలో కూర్చున్న వారికే ఇస్తే ఎట్లా? సభలో సామాన్య మానవులకు ఉపయోగపడే కార్యక్రమాలపై మాట్లాడి వారి ప్రయోజనాలను పరిరక్షించే విధంగా మాట్లాడితే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— డాక్టర్ రఘువీరారెడ్డిగారు చెప్పింది జాగ్రత్తగా ఆలోచించాల్సిన విషయమే. ఏ దార్గంలో వెళ్లాలో, ఎలా వెళితే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తినకుండా ఉంటాయో కూడా చూడాలి. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటే ఫ్యూచర్ జనరేషన్ మనలను క్షమించరు. ఈ ఆల్మట్టి డ్యాం విషయంపై ఎం.ఎల్.ఏ.లు, బయటి వారు ఎవరికైతే ఇంట్రెస్ట్ ఉందో వారు వచ్చి సూచనలు చెప్పవచ్చు. నేను సమావేశం ఏర్పాటు చేస్తాను. దీంట్లో ఉన్న యింప్లికేషన్స్ విషయాలు మొత్తం మాట్లాడుకొందామని తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):— గతంలో కూడా మనం ఇదే హౌస్‌లో రిజల్యూషన్ పాస్ చేశాము.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— రామస్వామిగారూ, శ్రీ రఘువీరారెడ్డిగారు చెప్పిన ఉద్దేశ్యం అది కాదు. ఈ ఆల్మట్టి డ్యాం సమస్యపై ఇతర శాసనసభ్యులతో కూడా చర్చించమని, వారు చెప్పే అయిడియాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. మీరూ చెప్పాలనుకొంటే చెప్పండి. మేము పరిగణనలోకి తీసుకొంటాము. అందరం కలిసి సమస్యను పరిష్కరిద్దాము.

మిస్టర్ స్పీకర్:— జీరో అవర్.

## జీరో అవర్

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):— అధ్యక్షా, ఇది విద్యుచ్ఛక్తి శాఖకి సంబంధించిన విషయం. గత 20 నెలలనుంచి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పంపు సెట్లకు గాను పోల్స్ వేశారు కానీ కనెక్షన్స్ ఇవ్వలేదు. ఎం.ఎల్.ఏ. కోటాలో వచ్చిన హామ్లెట్స్‌కి కూడా ఎలక్ట్రిఫికేషన్ చేయలేదు. ప్రజలు గ్రామ పంచాయితీలకు డబ్బు కట్టారు. అయినప్పటికీ ఇంతవరకు కండక్టర్సు, మ్యాచింగ్ మెటీరియల్స్, వైర్లు, ఇవ్వనందున రైతులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. బోర్డువారితో ఈ విషయం సంప్రదిస్తే వారు 'పర్చేజ్ హాలిడే' పెట్టడం జరిగిందని చెపుతున్నారు. మేము అడ్వయిజరీ కమిటీ

షెడింగ్స్ పెడితే ప్రజలు మమ్ములను నిందిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే 1200 కోట్ల రూపాయల పన్నులు వేసింది. ఇప్పటికైనా హరిజన, గిరిజనులకు ఇచ్చిన బావులకు వెంటనే కనెక్షన్స్ ఇప్పించండి. ఈ సమస్య మొత్తం రాష్ట్రంలో ఉంది. వెంటనే కేబుల్స్‌వైర్, కండక్టర్లు, మొదలైనవి అందజేయాలని కోరుతున్నాను.

11-00 ఉ. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, రెడ్యానాయక్‌గారు చెప్పిన మాట వాస్తవం. అయితే గత సంవత్సరం హైడల్ పవర్ లేని పరిస్థితులలో మొత్తం రాష్ట్రం అంతటా థర్మల్ పవర్ ద్వారానే పంటలను కాపాడటం జరిగింది. అలాగే కొత్త లైన్స్‌ను వేసే విధానాన్ని కొంత తగ్గించిన మాట కూడా వాస్తవం. 14 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయడం ద్వారా గత సంవత్సరం రైతాంగాన్ని కాపాడటం జరిగింది. ఇప్పుడు కండక్టర్లు యివ్వాలి. పవర్ సిట్యుయేషన్‌బట్టి అది స్టార్ట్‌కాగానే కొత్త లైన్స్ యివ్వడం జరుగుతుంది. గతంలో కండక్టర్స్ శాంక్షను చేయబడి, డబ్బు కట్టిన వారికి కండక్టర్స్ యిచ్చి, కొత్త లైన్స్ కూడా యివ్వడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, పంచాయితీ శాఖమంత్రిగారు ఈ విషయాన్ని ఆలకించాలి. ఈ రాష్ట్రంలో ప్రజాప్రతినిధులుగా వేలాది మంది ఎంపి.టి.సి.లు ఎన్నిక కావడం జరిగింది. వారు ఎన్నికై 18 నెలలు గడచినా యింతవరకూ వారికి ఎటువంటి హక్కులు, బాధ్యతలు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలలా కొనసాగడం జరుగుతోంది. వారు కేవలం మండల ప్రజాపరిషత్ సమావేశాలలో పాల్గొనడం జరుగుతున్నది అందువల్ల వారు సెప్టెంబరు 10వ తేదీన రాష్ట్రవ్యాపితంగా వున్న వేలాది ఎం.పి.టి.సిలు అసెంబ్లీకి ఊరేగింపుగా రాబోతున్నారు. కాబట్టి వారు యిక్కడికి రాకముందే ప్రభుత్వం వాళ్ళ సమస్యలకు న్యాయం చేయాలని, వారి న్యాయమైన సమస్యల డిమాండ్లను పరిష్కరించవలసిందిగాను మనవిచేస్తున్నాను. గతంలో కూడా వీరు — ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఎక్కడికి వెళితే అక్కడకు ఊరేగింపులుగా రావడమూ, అర్జీలు యివ్వడం జరిగింది. అందులో వారు వారికి గౌరవ వేతనాన్ని వేయి రూపాయలివ్వవలసిందిగా కోరారు. కనీసం 500 రూపాయలు అయినా యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అలాగే జె.ఆర్.వై., ఐ.జె.ఆర్.వై., ఇందిరా ఆవాస యోజన పథకాలలో, కనీసం 20 శాతం అయినా ఎం.పి.టి.సి.ల ద్వారా ఖర్చుపెట్టించే అవకాశం కల్పించాలి; ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న అస్సైన్‌మెంట్ కమిటీలలో వీళ్ళకు భాగస్వామ్యం కల్పించాలి. అలాగే సంక్షేమ పథకాలలో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో వీరిని కూడా భాగస్వాములను చేయాల్సిందిగా వారు కోరుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎం.పి టి.సిలకు 2 లక్షల రూపాయలు కేటాయించాలని అలాగే వృద్ధాప్యపు పింఛను, వికలాంగుల పింఛను యిచ్చే ఫారాలపై సంతకం చేసే అధికారం ఎం.పి.టి.సి.లకు కల్పించవలసిందిగా కోరుతున్నారు అలాగే పంచాయితీ మీటింగులకు వారిని శాశ్వత ఆహ్వానితులుగా చేయాలని వారు కోరుతున్నారు. ముఖ్యంగా ఈనాడు కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు రూరల్ డెవలప్‌మెంట్ కోసం ఖర్చుపెడుతున్నారు. ఆ స్కీములలో ప్రజా ప్రతినిధులుగా వీరిని ఇన్వాల్వ్ చేయించి

ఖర్చు చేయించినట్లయితే సత్ఫలితాలుంటాయని, ఈ విషయంలో మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- గౌరవ సభ్యులు రామకృష్ణగారు అన్యథా భావించవద్దని మనవిచేస్తూ, ఈ విషయం ఈ సభలో యిప్పటికి ఎన్నోసార్లు చర్చకు రావడం జరిగిందనీ, జీరో అవర్‌లో రావడం జరిగిందనీ....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మీ ప్రభుత్వం చర్య తీసుకోలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అయ్యా, బాల్‌రెడ్డిగారూ - తమకు తెలియదు. నేను తెలియజేసేదేమంటే, ఎం.పి.టి.సి.లకు వారి హక్కులు, విధానాలు, విధులు అన్నీ కూడా 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్పష్టంగా, లిఖితపూర్వకంగా చట్ట ప్రకారం మన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించడం జరిగింది. అలాగే వీరిని గ్రామ పంచాయితీలల్లో, శాశ్వత ఇన్వైయిటీలుగా చేస్తూ జి.ఓ. యిష్యూ చేయబడింది. యాక్టు చేశాము. ఈ సభ వారు కూడా దీనికి ఆమోదం తెలిపారు. అప్పుడు బాల్‌రెడ్డిగారు కూడా వున్నారు. వారం రోజుల క్రితం యిది జరిగింది. డి.ఆర్.డి.ఏ. బెనిఫిషరీస్‌ను సెలక్టు చేయడంలో వీళ్లను కూడా ఇన్వాల్వ్ చేయడం జరిగింది. ఫుడ్ కమిటీలు, ఫెయిర్ ప్రైస్ షాప్స్ కమిటీలలో, వీరిని ఇన్వాల్వ్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారి కృషివల్ల జె.ఆర్.వై. నిధులు మండలాలకు డైవర్ట్ చేయడం జరిగింది. రేపు నవంబరు ఫస్టున సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్ ద్వారా 15 శాతం డైరెక్టుగా మండలాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించబోతున్నది. అలాగే వారుచెప్పిన కోర్కెలన్నింటినీ మన్నించి ఆనరోరియం అన్నది 500 రూపాయల చొప్పున యివ్వాలంటే మనకు ప్రత్యేకమైన నిధులు లేవు. వున్న జనరల్ ఫండ్సును డైవర్ట్ చేయలేము. మొత్తం 14 వేల ఎం.పి.టి.సి.లు, 22 వేల సర్పంచులు, రెండు లక్షలకు పైగా వార్డ్‌మెంబర్స్ వున్నారు. వారందరికీ కూడా ఆనరోరియం యివ్వడానికి కోట్లాది రూపాయలు కావాల్సి వుంటుంది. అసలు వీళ్ళంతా వచ్చింది ప్రజా సేవ చేయడం కోసం. గ్రామాలల్లోని వారి సమస్యలను వినడానికి, మనకు చెప్పడానికి వారున్నారు. అలాంటప్పుడు ఈవిధంగా వారడగడం ఎంతవరు సమంజసమో గౌరవ సభ్యులు గుర్తించవలసిందిగా తెలుపుతున్నాను. సభ్యులకు ఈరోజు గౌరవం యివ్వాలన్న ఉద్దేశ్యంతోనే మండల ప్రజాపరిషత్ ఫండ్సును అదనంగా పెంచి, ఆ నిధులు ప్రాంతీయాభివృద్ధికి కేటాయించే అధికారం వారికి యివ్వడం జరిగింది. అలాగే మైనర్ ఇరిగేషన్, శానిటేషన్ వంటి వాటిని జిల్లా పరిషత్తుల నుండి మండలాలకు శాంక్షనింగు అథారిటీ మరలించడం జరిగింది. ఈ విధంగా మండలాలను స్ట్రెంగ్తెన్ చేయడం జరుగుతోంది. కనుక మండల టి.సిలు నిధులను వినియోగించుకొని ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిందిగానూ, ఈ విషయాలను గౌరవ సభ్యులు గమనించవలసిందిగానూ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):- అధ్యక్షా, గత విద్యా సంవత్సరంలో సత్తెన పల్లి నియోజకవర్గంలోని దేవర్లపూడి కుగ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంఘటనల గూర్చి తెలియచేస్తున్నాను. ఆ గ్రామంలో వున్న ప్రాథమిక పాఠశాలలో 60 మంది బాలికలు, 50 మంది బాలురు వున్నారు. ఆ పాఠశాల హెడ్ మాస్టరు ప్రభాకర రావు. అతను దాదాపు ఆ పాఠశాలలోని సగం మంది బాలికలను టచ్ చేసి, లైంగిక వేధింపు లకు గురి చేశాడు. అందులో ఒక 10 సంవత్సరాల బాలిక తల్లితో ఆ విషయం చెప్పుకొని బాధపడిన సందర్భంలో, ఆ బాలికను హాస్పిటల్‌కు తీసుకుని వెళ్ళి మేమందరం డాక్టరుతో చెకప్ చేయించడం జరిగింది. ఆ బాలిక అత్యాచారానికి గురి అయినట్లుగా అక్కడ రుజువు కావడం జరిగింది. ఆ తరువాత లేడీ డాక్టర్స్‌ను తీసుకువెళ్ళి ఆ పాఠశాలలో వున్న బాలికల నందరినీ పరీక్ష చేయించాము. అందులో దాదాపు 13 మంది పిల్లలపై అత్యాచారం జరిగి నట్లుగా రుజువు చేయబడింది. ఆ సందర్భంలో జిల్లా మొత్తం అట్టుడికినట్లు ఉడికి పోయింది. పత్రికలు చాలా పెద్ద ఎత్తున వార్తను ప్రచురించాయి. ఆ సందర్భంగా తల్లి తండ్రులు, జనాలు చాలా ఆందోళన చెందారు. ఇది సమాజం సిగ్గుపడవలసిన విషయం. ప్రాథమిక పాఠశాలలో సయితం ఆడపిల్లలు విద్యకోసం వెళ్ళలేని బాధాకర వాతావరణం నెలకొనడం శోచనీయం. ఆ సందర్భంలో మా జిల్లా మంత్రిగారు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారు కూడా అక్కడికి వచ్చారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి సీతా రామమ్మగారు కూడా సందర్శించి, ఆ కుటుంబాలకు, ఆ బిడ్డల భవిష్యత్తుకొరకు 25 వేల రూపాయలు యిస్తామని వాగ్దానం చేశారు. ఆ తరువాత ఆ బిడ్డలను ప్రత్యే పాఠశాలలలో చేర్పించి వారి విద్యకోసం బాధ్యత తీసుకుంటామని కూడా అన్నారు. ఆ రకమైనటువంటి

11.10 ఉ.

చర్యలు ఏవీ ఈనాటికీ జరగలేదు. వాళ్ళను సోషల్‌వెల్ఫేరు హాస్టల్సులో చేర్చే ప్రయత్నం చేయలేదు. వాళ్ళు చాలా పేద కుటుంబానికి చెందినవాళ్ళు. ఆడ పిల్లలకు ఆ రకమైన మచ్చ వచ్చిన తరువాత వాళ్ళ బాధలు ఎలా ఉంటాయో ఊహించవచ్చు. చేసిన వాగ్దానం అమలుచేసేదానికి మంత్రివర్యులు చర్యతీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా, నేను ఆరోజు వెళ్ళడం జరిగింది. అక్కడ ఉన్న దుర్ఘటనను మేము అందరం కూడ చూశాము. ప్రత్యేక పాఠశాలలో చేర్పించమని మేము కూడా చెప్పడం జరిగింది. అది నోటు చేసుకొన్నాను. ఈ సంవత్సరం ప్రత్యేక పాఠశాలలో చేర్పించడానికి నేను తగిన చర్యతీసుకొంటానని మీద్వారా భారతిగారికి సవినయంగా మనవిచేసుకొంటున్నాను.

శ్రీమతి పి. భారతి:- అధ్యక్షా, ప్రభుత్వం దగ్గరనుంచి 25 వేల రూపాయలు వాళ్ళకి ఇప్పించమని మంత్రిగారిని కోరాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా, నేను భారతిగారు ఒకసారి మాట్లాడుకొని తప్పకుండా ఈ సమస్య పరిష్కారం అయ్యేలాగ చర్య తీసుకొంటాము.

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, మేము ప్రజలచే ఎన్నుకోబడి ఈ ఆగస్టు హౌస్‌లో కూర్చొన్నాము. ఈ సమాజం యొక్క బాధలను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే అవి అన్నీ పట్టించుకొనే నాధుడు లేడు. చర్యతీసుకొనే నాధుడు లేనప్పుడు మేము ఇక్కడకు రావడం ప్రజలయొక్క సమస్యలను తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడం ఎందుకు? ప్రభుత్వం అర్థం చేసుకొని చేస్తూ ఉంటే లాభదాయకంగా ఉంటుంది. ఒకటికి నాలుగు సార్లు ఈ హౌస్‌లో మా తరపున, ఇతర సభ్యులు సింగిల్ లాటరీస్ గురించి ప్రభుత్వానికి చెబితే చీమకుట్టినట్లుగా కూడా లేదు. కొన్ని లక్షల పేద ప్రజలు దీనివల్ల సర్వనాశనం అయిపోతున్నారు. వెంటనే సింగిల్ లాటరీస్ మీద యాక్షన్ తీసుకొని పేద ప్రజలను రక్షించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే ఇంతవరకు కూడా ప్రభుత్వం దానిని ఏమీ పట్టించుకోవడంలేదు. రాజు తలచుకొంటే దెబ్బలకు కొరవా అన్నట్లు హోం మంత్రిగారు తలచుకొని దానిని ఆపడానికి ప్రయత్నం చేయాలి. అంతకుముందు చాలా మంది చనిపోయి నట్లు పేపర్లో వచ్చిన న్యూస్‌ను ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి చూపించాము. దాని మీద ఏమి చర్య తీసుకొన్నారని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, రామస్వామిగారు 2, 3 సార్లు ఈ శాసనసభలో చర్చకు తీసుకురావడం జరిగింది. గతంలో కూడా చెప్పాను. మొదట్లో దాని ఆపుచేయడం జరిగింది. చేసిన తరువాత వాళ్ళు హైకోర్టులో స్టే ఆర్డరు తెచ్చారు. ఒకటి, రెండు నెలలలో దానిమీద కోర్టు డెసిషన్ వస్తుంది. కొన్ని జిల్లాల్లో పోలీస్ అధికారులు ఆపి వేశారు. దానిమీద కంటెంప్టుకు పోవడం జరిగింది. ఒక సమగ్రమైన చట్టం తీసుకొని రాష్ట్రంలో సింగిల్ లాటరీస్ అన్నీ కూడా ఆపడానికి ప్రయత్నం తప్పకుండా చేస్తాము.

(అంతరాయం)

రామస్వామిగారు చెప్పింది నేను ఒప్పుకొన్నాను. పేద వాళ్ళు దీనితోటే కొందరు ఆస్తులు కోల్పోతున్నారు. వాళ్ళు హైకోర్టు స్టే ఆర్డరును అడ్డం పెట్టుకొని నడుపుతున్నారు. కొన్ని జిల్లాల్లో ఆపచేశారని సంబంధిత అధికారుల మీద కంటెంప్టుకు పోయినారు. ఆ విషయంలో తప్పకుండా చర్య తసుకొంటాము. నేను కాదు అనడం లేదు. చట్టాన్ని కూడా తీసుకొస్తాము.

شری ممتاز احمد خان :- جناب اسپیکر صاحب حالیہ بارش کی وجہ سے شہر حیدرآباد کی سڑکوں پر کئی گڑھے پڑ چکے ہیں۔
اسٹریٹ لائیٹ کا انتظام اچھا نہیں ہونے کی وجہ سے کئی لوگ گڑھوں میں گر کر زخمی ہو رہے ہیں۔ میرے حلقہ میں چنچل گوڑہ جونیر کالج کے پاس
گڑھوں میں پانی جمع ہو گیا تھا ان گڑھوں میں ماسٹر کلیم اور علیم جو ایک غریب آدمی جو ٹھیلہ پر مسٹر جیالال کے بیٹے تھے وہ گر کر مر گئے ہیں میونسپل
کارپوریشن ٹریفک ڈھنگ سے دیکھ بھال نہیں کر رہا ہے بستی کے اندر کئی موریوں پر ڈھکن نہیں ہیں۔ ان موریوں پر فوری ڈھکن ڈال دیئے
جائیں۔ سڑکوں پر جو گڑھے پڑ گئے ہیں ان گڑھوں کو ٹھیک کیا جائے۔ اسٹریٹ لائیٹ کا انتظام کرنا ضروری ہے کیونکہ بارش کے دن ہیں سڑکوں پر
کئی جگہ پانی بھر گیا ہے۔ اسٹریٹ لائیٹ برابر نہیں ہونے کی وجہ سے لوگ گڑھوں میں گر کر زخمی اور مرنے کا خدشہ ہے۔ یہ جو دو لڑکے مر گئے ہیں
ان کے والدین کو ایکس گریشیا دیا جائے۔

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, భారీ వర్షాల మూలంగా జరిగినటువంటి డ్యామేజెస్ గురించి కానీ ప్రాణ నష్టం గురించి కాని సిటీ శాసనసభ్యులతోను సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతోను మొన్న డిస్కస్ చేయడం జరిగింది. వారి వారి ప్రతిపాదనలు ఇచ్చారు. అధికార యంత్రాంగానికి స్పష్టమైనటువంటి ఆదేశాలు ఇచ్చి 3, 4 రోజులలో, ప్రభుత్వానికి ఒక రిపోర్టు సబ్మిట్ చేయమని చెప్పాము. ముఖ్యమంత్రిగారు కూడా ఎస్యూరెన్సు ఇచ్చారు. మేజర్ డ్యామేజెస్ జరిగితే అటువంటి దాని మీద అంచనాలు పంపమన్నాము. రిలీఫ్ మెజర్సు జిల్లా కలక్టరు టేకప్ చేయాల్సిన అవసరం ఉంది. కలక్టరుగారికి ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. నేను కూడా వారితో మాట్లాడడం జరిగింది. ఎంతమందికి ప్రాణనష్టం, ఆస్థి నష్టం జరిగినా వాటి అన్నిటికి కూడా రిలీఫ్ మెజర్ క్రింద టేకప్ చేసిన వాళ్ళకి ఇవ్వమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. అమలు జరగకుండా ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వ నోటీసుకు తీసుకురండి. మేము తగిన చర్య తీసుకొంటాము.

11.20 ఉ.

Sri Asaduddin Owaisi:- Sir, the issue which I am raising pertains to the Minister for Higher Education. For the residents of Old City, there is only one Government Women's Degree College. The Hon. Minsiter for Higher Education was kind enough to inspect that College a month ago. The College building was in a dilapidated condition. There are leakages in the roof. Because of the pathetic conditions prevailing in the College, the U.G.C. is not permitting additional faculties in the College and the grants are also not being released. Despite the Minister visiting the College and noticing the facilities which are lacking there, nothing has happened so far. There is Junior College also in the same premises. The Minister has inspected that also. Inspite of the Minister's inspection nothing has happened. The Minister has promised certain things and all these things have come in the newspapers. But, nothing has happened so far. I request the Minister for Higher Education to look into these things and see immediate action is taken.

Sri Basheeruddin Babukhan:- Sir, it is true that I have visited and also assured the students and staff of the Degree and Junior Colleges. The building in which the Hussaini Alam Degree and Junior Colleges are located belongs to Q.Q.S.U.D.A. They have......

Sri Mohd. Amanullah Khan:- It is their building.

Sri Asaduddin Owaisi:- Why is he raising the question of Q.Q.S.U.D.A.?

Sri Basheeruddin Babu Khan:- Sir, I am not being allowed to complete.

Sri Mohd. Amanullah Khan:- Sir, he is misleading the House.

Sri Basheeruddin Babu Khan:- I am not misleading. Your guidance is not required.

Sri Mohd. Amanullah Khan:- You require the guidance of senior people

Mr. Speaker:- This is Zero Hour.

Sri Asaduddin Owaisi:- On the pretext of Q.Q.S.U.D.A., there is no development.

Sri Mohd. Amanulla Khan:- Where is the question of Q.Q.S.U.D.A.?

Mr. Speaker:- Have patience. Let him answer. This is Zero Hour. You are not entitled to get answer. If you want anything, you come in another form.

Sri Basheeruddin Babu Khan:- Sir, the building in which the Hussaini Alam College is located does belong tc Q.Q.S.U.D.A. However, I have inspected the building. It is totally in a dilapidated condition. The Q.Q.S.U.D.A. does not have funds. I have requested them to take up the repairs....

Sri Asaduddin Owaisi:- The Q.Q.S.U.D.A. has no Administrator nw. Why can't the Education Department do it?

**Mr. Speaker:-** Then, I have to ask the Minister not to reply.

**Sri Mohd. Amanulla Khan:-** You have visited. You are misleading the House.

**Sri Basheeruddin Babu Khan:-** I am not misleading anybody.

**Mr. Speaker:-** If you go on raising so many issues during Zero Hour, then I will have to ask the Government not to reply. You have to understand about Zero Hour.

**Sri Basheeruddin Babu Khan:-** I have issued instructions to the Board to take up the repairs because it is only the Intermediate Board that has some funds. The building will be repaired and additional building also will be constructed from the Board funds so that the old building can be used by the Degree College and the building constructed can be used by the Junior College. With regard to protection, I have written to the police officials to provide a Constable or a Home Guard because it is a Women's College. I am trying to make bus arrangement also. Wall also will be constructed to protect the entire property.

**Sri Mohd. Amanulla Khan:-** Sir......

**Mr. Speaker:-** You give notice under another Rule. I will admit.

**శ్రీ ప. పురుషోత్తమరావు:-** అధ్యక్షా, ఇది గిరిజన శాఖ మంత్రిగారికి సంబంధించినది. వారు తేరు. 1986-87 సంవత్సరములో, అదిలాబాదు జిల్లాలో, ప్రత్యేక పరిస్థితులలో, వెయ్యిమంది గిరిజన ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. దాదాపు 10 సంవత్సరాలు అయినా వారికి ఇప్పటివరకు ప్రతి నెల జీతాలు చెల్లించడం కాకుండా ఆరు నెలలకొకసారి, మూడు నెలలకొకసారి, రెండు నెలలకొకసారి చెల్లించడం జరుగుతోంది. దీనికి కారణం ఏమిటంటే వారికి ట్రెజరీ ద్వారా జీతభత్యాలు ఇవ్వకుండా, ఐ.టి.డి.ఏ.కు ప్రభుత్వం పంపడం, ఐ.టి.డి.ఏ. వారు ఉన్నప్పుడు ఆరు నెలలకు, మూడు నెలలకు డ్రా చేసి ఇవ్వడం జరుగుతోంది. ఈ గిరిజన ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. గత

ఎన్నో సంవత్సరాల క్రితం వారు హైదరాబాదుకు కూడా వచ్చి రిప్రజెంట్ చేయడం జరిగింది. ఇప్పటికి కూడా అక్కడ ధర్నాలు జరుగుతున్నాయి. వెయ్యిమంది ఉపాధ్యాయులు ప్రత్యేక పరిస్థితులలో, ఎన్.టి. రామారావుగారు నక్సలైట్ ప్రాంతాలలో గిరిజనులకు విద్య కావాలని చెప్పి వారిని ఏర్పాటు చేయడం జరిగింది. వారందరికి నెలవారీగా ట్రెజరీ ద్వారా జీతాలు ఇప్పించాలి. లేనిచో తీవ్రమైన ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పటికైనా వారికి ట్రెజరీ ద్వారా ప్రతి నెల జీతాలు ఇప్పించాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the matter has been noted. We will consider.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం):- నా నియోజకవర్గ పరిధిలో ఎన్.హెచ్. 43 ఉంది. దాని మీద మొన్న 17వ తారీఖున ఎక్కువ వర్షాలు పడడంతో, ఇద్దరు మైనర్ బాలికలు కొట్టుకుని వెళ్ళిపోయారు. మహదేవ వెంకటలక్ష్మి, మహదేవ సింహాచలం 15, 13 సంవత్సరాల అమ్మాయిలు కొట్టుకుపోయారు. కలక్టర్‌గారు రూ. 2 వేలు ఎక్స్‌గ్రేషియగా ఇవ్వడం జరిగింది. సుమారు లక్ష రూపాయలు వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ ఎన్.హెచ్. మీద బ్రిడ్జి లేకపోవడం వల్ల 1990-91 లో ఒక ఆర్.టి.సి. బస్సు కొట్టుకుపోవడం జరిగింది. అక్కడ బ్రిడ్జి కోసం ప్రపోజల్స్ 1990-91లో ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అది ఒక కోటి ఇరవై లక్షల రూపాయలకు ప్రపోజల్ పెట్టడం జరిగింది. కాని ఇంతవరకు ఆ బ్రిడ్జి శాంక్షన్ కాలేదు. అది జైపూర్‌కు లింక్ రోడ్డు, ఒరిస్సా - ఆంధ్రకు లింక్ రోడ్డు. ఆ బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాలు ఎక్కువపడితే నాలుగైదు గంటల సేపు ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడి ట్రాన్స్‌పోర్టుకి కష్టమవుతోంది. ఆ బ్రిడ్జి శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. ఈ మైనర్ బాలికలు సినిమా విడిచిపెట్టాక వస్తూ ఉంటే కొట్టుకుపోయారు. చాలా పూర్ ఫామిలీనుంచి వచ్చారు. వారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- రాష్ట్ర వ్యాప్తముగా ఈ మూడు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల మూలంగా చనిపోయినటువంటి వ్యక్తులు గురించి నిన్న 304 లో డిస్కషన్ జరిగింది. ఈ రోజు అధ్యక్షుల వారు అనుమతిస్తే డిస్కషన్‌కి మేము సిద్ధముగా ఉన్నాము. దీనిపైన సోదరిమణి అడిగినట్లు చనిపోయిన వారందరికి రూ. 50 వేలు సి.ఎమ్. రిలీఫ్ ఫండ్‌నుంచి ఇవ్వాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాని ప్రకారంగా వారు చెప్పిన వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ గాదె లింగప్ప (గూటి):- అధ్యక్షా, గుంతకల్లు స్పిన్నింగ్ మిల్స్ దాదాపు ఆరు సంవత్సరాలుగా మూతపడి ఉండడం వల్ల 63 మంది కార్మికులు ఆకలిచావులతోను, ఆత్మహత్యలతోను చనిపోవడం జరిగింది. 1992 నుంచి మిల్లు మూతపడి ఉంది. అయితే గతములో, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి, మరి తెలుగు దేశం ప్రతిపక్షములో ఉన్నప్పుడు ఆ కార్మికులను ఆదుకోవాలనే ఉద్దేశముతో, జిల్లా వ్యాప్తంగా కార్మికులు

భిక్షాటన కార్యక్రమం మిల్లు తెరిపించాలనే ఉద్దేశముతో ఒక ఉద్యమం చేయడం జరిగింది. దాని ఫలితంగా ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ భాస్కరరెడ్డిగారు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేసి ఇది చారిత్రాత్మకమైన మిల్లు, దీనిని తెరిపించాలనే ఉద్దేశముతో కేంద్ర ప్రభుత్వంతో మూఫ్ చేస్తే ఆ రోజు రూ. 7 కోట్లు కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర కోట్లు మేచింగ్ గ్రాంటు ఇస్తే మిల్లు తెరిచి కార్మికులకు ఉపాధి కల్పించినట్లు అవుతుంది. మరి ఈ ప్రభుత్వం ఏ మాత్రము చర్య తీసుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారు ఉరవకొండకు వచ్చినప్పుడు 15 రోజులలో మిల్లు తెరిపిస్తామని చెప్పి చెప్పడం జరిగింది. మరి ఈనాటి వరకు మిల్లును తెరిపించ కార్మికులు ఈరోజు దాదాపు వెయ్యి మంది ప్రొసెషన్‌గా అసెంబ్లీ దగ్గరకు రిప్రజెంటేషన్ ఇవ్వడానికి వస్తే వారిని పోలీసులు లాఠీలతో కొట్టి అరెస్టు చేసి కంట్రోలు రూమ్‌లో పెట్టారు. మహిళలనే భావన కూడా లేకుండా వారిని చిత్రహింసలపాలు చేసి కనీసం అన్నం కూడా లేకుండా నిర్బంధిస్తూ ఉన్నారు. మరి ముఖ్యమంత్రిగారు దీనిమీద ఏదో విధంగా ప్రకటన చేసి ఆ కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రధానంగా సభదృష్టికి తీసుకు వస్తున్నాను.....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there are two problems which he is talking about. The first one relates to Guntakal Spinning Mills, which I have noted, and the Government will take necessary action. The second part is with regard to the right to storm the Assembly. I don't think it is right in any democracy to storm the Legislature.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- ఈమధ్య కడప జిల్లాలో పడిన వర్షాల వల్ల కె.సి. కెనాల్‌లో భాగమైన చాపాడు కెనాల్‌కు మూడు చోట్ల గండిపడి 10 రోజులక్రితం తెగిపోయింది. దానికి సంబంధించిన అధికారులను కెనాల్ మీదకు తీసుకొని పోయి చూపించినా పూడ్చడములో చాలా నిర్లక్ష్యం జరుగుతోంది. మూడు సంవత్సరాలనుంచి అక్కడ కంటిన్యూయస్‌గా తెగిన చోటనే తెగిపోతూ ఉంది. గత మూడు సంవత్సరాలుగా తెగిపోయిన కెనాల్ క్రింద పైరులు వేసుకోలేక రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. కనీసం మెట్ట పైరులు వేసుకోమని చెపితే వాటికి కూడా నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఆ పని కొన్ని వేల రూపాయలతో అయ్యే పని. సుమారు 20 రోజులు, నెల రోజులలో పూడ్చే దానికి సమయం తీసుకుంటూ ఉంటే ఆ కెనాల్ క్రింద అయకట్టుదారులైన రైతుల పరిస్థితి ఎంత అధ్వాన్నముగా ఉందో ఒకసారి ఆలోచిస్తే తెలుస్తుంది. సంబంధిత మేజర్ ఇరిగేషన్

11.30 ఉ. మినిస్టర్‌గారు ఉన్నారు. కాబట్టి వెంటనే నాలుగైదు రోజులలో దానిని పూడిపించడానికి ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు:- అధ్యక్షా, కె.సి. కెనాల్‌కు ఏర్పడిన గండి గురించి వివరాలు సేకరించిన వెంటనే రిపేర్ చేయిస్తామని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, గుంతకల్లునుంచి 700 మంది వచ్చారు....

Mr. Speaker:- I cannot deviate from the procedure. I have permitted the concerned M.L.A. Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కన్సర్న్డ్ ఎం.ఎల్.ఏ. చెప్పవచ్చు. కాని అది కార్మికుల సమస్య....

Mr. Speaker:- This is Zero Hour please.

## అర్జీల సమర్పణ

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఉమామహేశ్వరరావు అనే జైల్ వార్డెన్ అవినీతికి వ్యతిరేకంగా పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడుతుంటే అతనిని రాజమండ్రినుంచి హైదరాబాదుకు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే హైదరాబాదులో మౌలాలిలోగల ఓపెన్ ప్రిజన్ వ్యవసాయ క్షేత్రం ఉంది, 240 ఎకరాల ఆ వ్యవసాయం క్షేత్రంద్వారా వచ్చే ఆదాయాన్ని కొందరు కాజేస్తుంటే ఆ విషయాన్ని ఆయన బయటపెట్టినందుకు కాను ఆయనను కరీంనగర్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే అతను అక్కడి జైలులో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతుంటే తిరిగి అక్కడినుంచి జగిత్యాలకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పుడు అతనికి ప్రాణ భయం ఉంది, అతనికి ప్రాణాపాయం ఉంది కాబట్టి ఈ విషయంలో, ఎంక్వయిరీ జరిపించాలని తమద్వారా పిటిషన్ కమిటీకి పిటిషన్‌ను సమర్పిస్తున్నాను. దీనిని పిటిషన్ కమిటీకి పంపించి తగిన విచారణ జరిపించి అతనిపై జరిగే ఆగడాలను అరికట్టాలని కోరుతున్నాను.

(స్పీకర్‌గారికి పిటిషన్ అందజేయబడినది)

Mr. Speaker:- The House is adjourned for half-an-hour for Tea.

(The House then adjourned at 11.32 a.m. for Tea-break)

(టీ విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం. 12-00 లకు సమావేశమయినది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304. విఠల్‌రెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, అధిక వర్షాలవల్ల నష్టం సంభవించింది. చాలా మంది చనిపోయినారు. నిన్నటి ఈ అంశానికి కంటిన్యుటీ ఉండాలి. చాలా ప్రధానమైన అంశం. దానిని తీసుకోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, we are on the fourth day of Budget Discussion. Only two Hon'ble Members have spoken on the Budget so far. We have only six-day Budget Discussion. If the same is not followed strictly this House will be losing an opportunity of discussion on Budget. Whichever order you like, we will do the business. But if the business is not completed then we will cut a sorry figure, Sir.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- రాష్ట్రంలో నాలుగు రోజులనుంచి విపరీతంగా వర్షాలు కురవడం వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం అయింది. నిన్న తమరు పర్మిషన్ ఇచ్చారు చర్చకు. మా పార్టీనుంచి గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడారు. కంటిన్యూ చెయ్యండి. దీని తరువాత మరొకటి తీసుకోవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పిటీషన్లు ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, గుంతకల్లు మిల్లు కార్మికుల పిటీషన్ ఇస్తున్నారు. 5 సంవత్సరాలనుంచి మిల్లు మూతపడి ఉంది. 1000 మంది కార్మికులు పని చేస్తున్నారు. 100 మంది ఇప్పటివరకూ ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆకలి చావులు సంభవించాయి. అనంతపూర్‌నుండి ఇక్కడకు వచ్చారు. అసెంబ్లీలో తమరిని కలసి, ఇవ్వాలనుకుంటే అరెస్టులు చేశారు. వెంటనే తమరు డైరెక్షన్ ఇచ్చి వారిని విడుదల చెయ్యాలి. కాంగ్రెస్ గవర్నమెంట్‌లో వారి ఉపాధికి రూ. 7 కోట్లు ఇచ్చారు. ఆదేం చేశారు? ఇప్పటివరకు చేతికి రాలేదు. పిటీషన్ ఇస్తున్నాను. చర్యతీసుకోండి.

(ఉపసభాపతిగారికి పిటీషన్ పంపారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ నెల 21.8.96న చాదర్‌ఘాట్‌వద్ద ఎం.సి.హెచ్. ప్రహారీ గోడ కడుతుంటే పంచలోహాల విగ్రహం దొరికింది. అది గవర్నమెంట్ మునిసిపల్ ల్యాండ్. అయినా వక్ఫ్ బోర్డు వారిదని తప్పుడు డాక్యుమెంట్సు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకుముందు శాసనసభలో చర్చ వచ్చింది. వెంటనే కలెక్టరుగారు ఆ విగ్రహాన్ని భక్తులకు ఇవ్వాలి. ఆ స్థలం కార్పొరేషన్‌ది. గతంలో 25 సంవత్సరాల క్రితమే గవర్నమెంట్ బిల్డింగ్ కట్టారు. ఆర్యసమాజం స్కూల్ ఉంది. ప్లే గ్రౌండ్ ఉంది. లయన్స్ క్లబ్ ఉంది. అందుకు సంబంధించిన డాక్యుమెంట్సు ఉన్నాయి. మీకు పంపుతున్నాను. కార్పొరేషన్‌కు చెందాలి. విగ్రహం వెంటనే ఇవ్వాలి. మందిరం కట్టాలి.

(ఉపసభాపతిగారికి డాక్యుమెంట్ పేపర్సు పంపడం జరిగింది)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, ....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి..... బాల్‌రెడ్డిగారు చెప్పింది రికార్డులలోనికి పోనిస్తే, వక్ఫ్ బోర్డు గురించి కూడా మేము చెప్పవలసింది ఉంది. మాకు కూడా మీరు అవకాశం ఇవ్వాలి. పంచలోహ విగ్రహం విషయం అయిపోయింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, విజయవాడ డెయిరీ ఎంప్లాయీస్‌కు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇచ్చే డి.ఎ. ఇవ్వడం లేదు. రాష్ట్రంలో గల పాడి పరిశ్రమలోని ఉద్యోగులకు డి.ఎ. చెల్లింపు లేదు. విజయవాడ మిల్క్ ప్రాజెక్టు వారికి గత రెండు సంవత్సరాలనుంచి డి.ఎ. ఇవ్వడం లేదు. దీనిపై అనుగుణంగా ఆదేశాలివ్వాలి.

(పిటిషన్ ఉపసభాపతిగారికి పంపారు)

## రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొనివచ్చిన విషయము

## రాష్ట్రంలో వచ్చిన తుఫానువలన కలిగిన నష్టం గురించి
(కొనసాగించబడినది)

శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్ (తాడికొండ):– అధ్యక్షా, బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల రాష్ట్రంలో చాలా చోట్ల వర్షపాతం ఎక్కువయి ప్రజలు ఇబ్బందులకు గురికావడం జరిగింది. దీనిపై అన్ని పత్రికలల్లోను చాలా పెద్దగా వ్రాయడం జరిగింది. ప్రభుత్వంనుంచి కూడా నిన్న, ఈ రోజు కొన్ని వివరణలు వచ్చాయి. ముఖ్యంగా గుంటూరు జిల్లాలో పది మంది ఈ వరదలకు చనిపోవడం జరిగింది. నా నియోజకవర్గం తాడికొండలో ఆ పది మందిలో నలుగురు అకాల మరణానికి గురి అయినారు. ఇది ఈ ఒక్క సంవత్సరంలో జరిగిన పరిస్థితి కాదు. ప్రతి సంవత్సరం ఈ విధంగా వరదలు రావడం, గుంటూరు జిల్లా ఎన్నో ఇక్కట్లకు గురి కావడం సర్వసాధారణం అయినది. గత సంవత్సరం కూడా వరదలు వచ్చాయి. మా జిల్లాకు సంబంధించిన భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారు సీతారామమ్మగారు, మేము అంతా తిరిగాము. కొన్ని సహాయ కార్యక్రమాలు జరిగాయి. 1977 దివి తుఫాను మొదలుకొని 1977–79–90 సంవత్సరాలలో ఈ జిల్లాకు జరిగిన నష్టం చాలా చాలా అపారం.

12.10 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా బిజినెస్ ఉంది. ప్రసాద్‌గారు త్వరగా కానివ్వండి.

శ్రీ టి.ఎం.ఎన్.వి. ప్రసాద్:– బిజినెస్ చాలా ఉందని అంటే ఇది మాట్లాడవద్దు అంటే ఏమి న్యాయం చేయగలుగుతాము?

ఈ పరిస్థితులలో మనకు తెలుసు. రైతాంగం కరక్టుగా పంటలు వేసుకునే టైమ్‌లోనో, లేక పంటలు చేతికి వచ్చే టైమ్‌లోనో, ఇలాంటి పరిస్థితి వస్తున్నది. మెట్ట ప్రాంతంలో పెసర, మినుము చేతికి వచ్చే పరిస్థితి ప్రత్తి, పసుపు పొలాల్లో ఉన్నాయి. లేత దశలో ఉన్నాయి. అవన్నీ మునిగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అలాగే ప్రతి సంవత్సరం ఈ ఆకలి చావులు చాలా సర్వసాధారణం అయిపోయాయి. మనిషి చచ్చిపోకుండా నివారించడానికి బదులుగా మనిషి చచ్చిపోతే రూ. 5, 10 వేల ఇద్దామా అన్న చర్చ చాలా దురదృష్టకరమైన విషయం. మనిషి చచ్చిపోకుండా ఇటువంటి కెలామిటీస్ వచ్చినప్పుడు ఏ విధమైన చర్యలు తీసుకోవాలన్న ఆలోచన లేకుండా పోతున్నది.

ఈరోజు మినిస్టరుగారు ఇచ్చిన దానిలో, disbursed ex-gratia as per norms అన్నారు. నార్మ్స్ అన్నది 5 వేల నుంచి 10 వేల రూపాయలవరకు దయాదాక్షిణ్యాల మీద ఇష్టం వచ్చినట్లు ఇస్తున్నారు. ఇంతకుముందు రెవిన్యూ మంత్రిగారు రూ. 50 వేలు ఇస్తామని చెప్పారు. చచ్చిపోయిన మనిషికి డబ్బు ఇవ్వడం ప్రాముఖ్యం కాదు. వరదలలో చనిపోకుండా ఏ విధమైన చర్య తీసుకోవాలి అన్నదానికి ప్రాముఖ్యతనివ్వాలి. పూర్ పీపుల్, బలహీనవర్గాల వారు, దళిత వర్గాల వారు నివసించే ఇళ్ళు కొట్టుకు పోవడం, వారు కొంతకాలం ఇళ్ళల్లో ఉండే అవకాశం లేకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. మా నియోజకవర్గంలో పెదకాకాని టి.వి. పాలెంలో అక్కడ మంచినీళ్ళ చెరువు పంటపొలాల్లో నీరు అంతా ఏకమయ్యి మంచినీళ్ళు తాగడానికి వీలుకాని పరిస్థితులలో నివసిస్తున్నారు. గుంటూరు జిల్లాలో వాగులు నాగార్జునసాగర్ ఆయకట్ క్రింద చాలా ఉన్నాయి. వాటిని రెగ్యులరైజ్ చేసే పరిస్థితి లేదు. మొన్న ఆర్.టి.సి. బస్ నర్సరావుపేట గుంటూరు మధ్యలో పడిపోయి 12 మంది దుర్మరణం పాలయ్యారు. దీనితోపాటు ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం 10 మంది వరదలకు గురయ్యారని నోట్ ఇచ్చారు. అంటే మొత్తం 22 మంది ఈ వరదలవల్ల గుంటూరులో చనిపోయారు. ఆర్.టి.సి. బస్ కాబట్టి రూ. 50 వేలు ఇచ్చేదానికి ఒప్పుకున్నారు. ఇటువంటి పరిస్థితులలో బస్‌లు నడిచే దారిల్లో రోడ్లను బాగుచేయడం, వాగులను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఇళ్ళ నష్టం, పంటల నష్టం, ప్రాణ నష్టం ప్రతి సంవత్సరం జరుగుతుంటే దానిని గురించి సరయిన ఆలోచన ప్రభుత్వానికి ఉంటే ఇప్పటికయినా ప్రణాళికాబద్ధంగా అక్కడున్న వాగులను రెగ్యులరైజ్ చేయాలి. మాచెర్ల–గుంటూరు మధ్య, వినుకొండ–గుంటూరు మధ్య పెద్ద పుణ్యక్షేత్రమైన అమరావతి–గుంటూరు మధ్య

రోడ్లలో నాగార్జునసాగర్ క్రింద తవ్విన కాలువల పైన వంతెనలు కట్టడం తప్ప ప్రమాదకరమైన వాగుల గురించి పట్టించుకోవడం లేదు. వాగులు కాజ్‌వేల్లో ఉన్నాయి. ప్రతి సంవత్సరం కొట్టుకుపోతున్నాయి. ఆర్. అండ్ బి. వారు సరయిన చర్యలు తీసుకోక పోవడంవల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వరదలు వస్తే రోడ్డు ప్రక్కన ఇండికేటర్స్ కూడా లేని దౌర్భాగ్య పరిస్థితిలో కనీసమైన సదుపాయాలు ఇండికేటర్స్ కూడా లేని పరిస్థితుల్లో బస్సులు, లారీలు ఎటువెళ్ళాలో తెలియక నీళ్ళల్లోంచి పోతుంటే ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యతీసుకోవలసిన అవసరం ఉంది. పల్లపు ప్రాంతాలలో నివాసం ఉండే బడుగు బలహీన వర్గాల వారికి మెరక వేయడానికి కనీసం సోషల్ వెల్ఫేర్ ఫండ్స్ తరలించి మెరక వేయడానికి ప్రయత్నం చేస్తే ఇళ్ళు వరదలో కొట్టుకుపోకుండా నివారించే పరిస్థితి ఉంటుంది. 10, 15 రోజులనుంచి వారికి కూలి పనులు లేక ఇబ్బంది పడుతున్నారు. అధ్యక్షా, తమకు తెలుసు. బీదవర్గాల వారు వ్యవసాయ కూలీలు చేనేత కార్మికులు వర్షాలు పడితే పనులు లేక బాధపడతారు. ఏ రోజు పనిచేస్తే ఆరోజు పొట్ట గడుపుకొనే పరిస్థితి. 10, 15 రోజులలో పనులు పునర్నిర్మాణం చేసేలోగా వారికి కావలసిన ఆహారధాన్యాలు సప్లయ్ చేయాలి. మంచినీళ్ళకు చాలా ప్రాబ్లమ్ ఉంది. మొత్తం ఉన్న వాటరంతా పాడైపోయిన పరిస్థితులలో ఆరోగ్య సూత్రాలకు సంబంధించిన కార్యక్రమాలు తీసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్:— మనుషులకు సంబంధించిన సమస్య. మంచినీటి సమస్య. కనీసం మంచినీళ్ళయినా వీరికి సప్లయ్ చేయాలి. కలక్టర్‌గారితో, ఆర్.డి.ఓ. గారితో మాట్లాడితే రిపోర్టులు తెప్పిస్తాము అంటున్నారు. కాని రిపోర్టు వచ్చేంతవరకు ఆగడం సరయిన పద్ధతి కాదు. రిపోర్టులు తెప్పించుకోండి కాని ఇమీడియట్ మెజర్స్ తీసుకోండి. పత్రికలలో రూ. 10 కోట్ల నష్టం జరిగిందని గుంటూరు జిల్లాకు చాలాకాలం నుంచి ఇలాగే నష్టం వస్తున్నదని పత్రికలలో ప్రకటన వచ్చింది. నష్టం రూ. 10 కోట్ల కంటే ఎక్కువే ఉంది. తప్పకుండా ఇక్కడినుంచి అధికారులతో ఒక కమిటీని అక్కడకు పంపించండి. దానిని సమగ్రంగా విచారించి ఇమీడియట్‌గా ఇచ్చే రిలీఫ్ కాకుండా, పర్మనెంట్ రిలీఫ్ వరదలు వస్తే, వర్షాలు వస్తే ఏ విధంగా ప్రజలను ఆదుకోవాలో ఆ విధంగా పర్మనెంట్ మెజర్స్ తీసుకోవాలని, ఇమీడియట్‌గా డిస్ట్రెస్ పబ్లిక్‌ని ఇబ్బందులకు గురయిన ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాము. ఇప్పుడిస్తున్న ఎక్స్‌గ్రేషియా కూడా మానవుడి ప్రాణం పోతే తిరిగి రాదు కనుక వారి పైన ఆధారపడిన కుటుంబాల వారికి చిన్న వారయితే పెద్దవారికి, పెద్దవారయితే చిన్న వారికి రూ. 50 వేలనుంచి లక్ష రూపాయల వరకూ పెంచుతూ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాము. వరదలవల్ల నష్టం పొందుతున్న రైతులను ఆదుకోవాలని, రోడ్లు వేయాలని కోరుతున్నాను. రైతాంగాన్ని ఆదుకోకపోతే భవిష్యత్తులో వచ్చే దిగుబడులు ఉండవు. కాబట్టి వారిని ఆదుకోవాలని స్మాల్

బిల్డింగ్స్ మిగతా వాటిలో ప్రత్యేకమైన బడ్జెటు కేటాయించి ఎలాట్‌చేసి తప్పకుండా ఈ జిల్లాను మా ప్రజలను ఆదుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, మా రాయలసీమలో ఈ సంవత్సరంలో తుఫాను, వరదలు రావడం రెండవ సారి. మంత్రిగారు ఇచ్చిన వివరాలు పరిశీలిస్తే ప్రభుత్వ యంత్రాంగం ఎంత వెనుకబడి ఉందో అర్థం అవుతోంది. వార్తా పత్రికలలో మృతుల సంఖ్య 24 అని వచ్చింది. ఇచ్చిన రిపోర్టులో 19 మంది అన్నారు. మన యంత్రాంగం ఇంకా స్పందించలేదేమో తగిన రిపోర్టులు గవర్నమెంట్‌కి పంపలేదనిపిస్తున్నది.

డ్యామేజ్ రిపోర్టు కూడా నిన్న మనకు వివరాలు రాలేదు, ఈరోజు వివరాలు ఇస్తామన్నారు. జిల్లాలో అధికార యంత్రాంగం ఉంది. వైర్‌లెస్ మెసేజ్ తెప్పించవచ్చు. కరీంనగర్, చిత్తూరు రెండు జిల్లాల గురించి చెబుతున్నారు తప్ప మిగతా వివరాలు లేవు. చాలా పెద్ద ప్రమాదం జరిగింది. 24 మంది చనిపోయారు. మా కర్నూలు జిల్లాలో 5 మంది చనిపోయారు. వీరు చాలా పేద వారు. మట్టి మిద్దెలలో ఉంటారు. వర్షాలు వస్తే మట్టి తిరిగి మిద్దెలు క్లొలాప్స్ కావడంతో చనిపోయారు. వీళ్ళ చూస్తే 12, 8, 5, 3 సంవత్సరాల వారు. ఇట్లా బాలలు ఎంతో భవిష్యత్తు ఉన్న వారు కూడా దీనిలో చనిపోవడం జరిగింది. మిగతా రాష్ట్రం అంతా చాలామంది వాగులలో, వరదలలో కొట్టుకుపోవడం జరిగింది. ప్రాణ నష్టంతోబాటు చాలా ఇళ్ళ కూలిపోయాయి. మన వారు పార్షియల్ డ్యామేజ్ పేరుతో రూ. 250 లు, 300 లు ఇచ్చే పరిస్థితి ఉంటోంది. అట్లా కాదు. రాయలసీమ ప్రాంతంలో ప్రధానంగా మట్టి మిద్దెల వల్ల చాలా ఇళ్ళ కూలిపోయాయని వార్తలు వచ్చాయి. వారంతా నిరాశ్రులైన పరిస్థితి ఉంటుంది. ప్రాణ నష్టంతోబాటు నిలువ నీడ లేక షెల్టర్లు పోగొట్టుకున్న వారు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు.

చెరువులు తెగిపోవడం జరిగింది. దానివల్ల పంటలు పోయాయి. మరమత్తులు చేయకపోతే ఫ్యూచర్‌లో కూడా పంటలకు పెద్ద నష్టం జరుగుతుంది. వేసిన నార్లు కుళ్ళిపోయే ప్రమాదం ఉంది. ఆ రకంగా రైతుకు పెద్ద నష్టం జరిగింది. భవిష్యత్తులో రాబోయే పంటలకు కూడా చాలా ప్రమాదం ఈ వరదల వల్ల వచ్చింది.

పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఎమ్మిగనూరు, గుంటూరు చూస్తున్నాము. గతంలో జూన్‌లో వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాలను సందర్శించారు. చనిపోయిన వారికి లక్ష రూపాయలు ప్రకటించారు. కేంద్రం కూడా స్పందించింది. కేంద్రంనుంచి, రాష్ట్రంనుంచి లక్ష రూపాయలు ఇచ్చారు. ఇప్పటివరకూ ఈ పరిస్థితిలో ఎలాంటి ప్రకటన రాలేదు. కేంద్ర ప్రభుత్వం రూ. 50 వేలు ఇస్తామని అంటున్నారని చెప్పారు. వాస్తవ పరిస్థితులు చెప్పాలి. కేంద్రం వారు రూ. 50 వేలు ఇస్తే మ్యాచింగ్ గ్రాంట్‌గా మరో రూ. 50 వేలు ఇచ్చి ప్రభుత్వం స్పందించాలని, పరిహారం ఇవ్వాలని

కోరుతున్నాను. తెగిపోయిన చెరువుల మరమత్తులకు సంబంధించి – గతంలో మా జిల్లాలో ఒకసారి వరదలు వచ్చి చెరువులు తెగిపోయాయి. ఇంతవరకు ఆ రిపెయిర్స్ ఖర్చులు యివ్వ 12.20 ఉ. లేదు. రైతులు కదిలి స్వయంగా చేసుకున్నారు. ప్రభుత్వం డబ్బు యిస్తామని చెప్పి యివ్వలేదు. ప్రభుత్వం మరలా చేసుకున్న పనులకు కూడా యిస్తామని వాగ్దానం చేసింది. మరలా స్పందిస్తామని చెబుతున్నారు. యుద్ధప్రాతిపదిక మీద కదల వలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఒక విషయం గమనించవలసి వుంది. రైతులు కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా చేసుకున్న పనులకు కూడా యింత వరకు యివ్వలేదు. ప్లానింగ్ బోర్డులో తీర్మానంకూడా చేశాము.

రహదార్లకు సంబంధించి, చాలావరకు రహదార్లు కొట్టుకుపోయాయి. చిత్తూరు జిల్లాలో కొట్టుకుపోయిన రహదార్లను గురించి మాత్రమే ఉదహరించారు. కానీ అన్ని జిల్లాలలోను రహదార్లు కొట్టుకుపోయాయి. ఎన్నో రోడ్లకు గండ్లు పడ్డాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వంనుండి నేచురల్ కెలామిటీస్ ఫండ్ క్రింద ఎక్కువ మొత్తంలో రాబట్టవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం యివ్వాలి. వరదల మూలంగా స్టాగ్నేటెడ్ వాటర్ ఏర్పడి జబ్బులు వచ్చే ప్రమాదం కూడా వుంది. త్రాగునీటి కొరత కూడా ఏర్పడుతుంది. చాలా గ్రామాలకు బ్లీచింగ్ పౌడర్ కూడా సప్లయ్ చేయలేక పోతున్నారు. ఇందువల్ల అతిసార వ్యాధి వ్యాపిస్తుంది. రెండు, మూడు మాసాల క్రింద రాష్ట్రమంతా అతిసార వ్యాధివచ్చి పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం కదిలి వైద్య బృందాలను పంపి ముందు జాగ్రత్తచర్యలు తీసుకొని సహాయం చేయాలి. ఈ వర్షాల కారణంగా వ్యవసాయ కార్మికులకు, పట్టణాలలోని మురికివాడలలో వుండే పేదలకు పనులు లేకుండా పోయాయి. ఈ విషయంలో కూడా ప్రభుత్వం స్పందించి తగు సహాయం చేయాలి. కూలిపోయిన గృహాలకు సంబంధించి, ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద గ్రామాలలో గృహాలు కట్టిస్తున్నారు. కానీ పట్టణాల్లో ఆరకంగా చేయడం లేదు. పట్టణాల్లో కూడా ప్రత్యేక మినహాయింపు యిచ్చి పర్మనెంట్ హౌసింగ్ స్కీమును తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ) :– అధ్యక్షా, గత మూడు రోజులుగా రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా, భారీవర్షాలు పడి 24 మంది మరణించడం దురదృష్టకరం. గత మూడు రోజులుగా ఏర్పడిన తుఫాను, భారీ వర్షాల కారణంగా ఏర్పడిన ప్రమాదం విషయంలో ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు వెనువెంటనే ప్రత్యేక సమావేశం జరిపి, తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేసినందుకు రాష్ట్ర ప్రజల తరఫున అభినందనలు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు, తుఫానులు సంభవించినప్పుడు నష్టపడేది ఎక్కువగా కోస్తా జిల్లాలు. ముఖ్యంగా తీర ప్రాంతాలలో వుండే మత్స్య కార్మికులు ప్రప్రథమంగా ఉపాధికోల్పోయే పరిస్థితి ఆసన్నం

అవుతుంది. వారు పనిలేక నిరాధారులయ్యే పరిస్థితి వుంది. తుఫాను ప్రాంతంలో వున్న మత్స్య కార్మికులను ఆదుకోడానికి అవసరమైన చర్యలను తీసుకునేందుకు ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. మత్స్య కార్మికులకోసం గతంలో కూడా గృహాలను కట్టించారు. గత మూడు సంవత్సరాలుగా తుఫానులు సంభవించినప్పుడు కేంద్రం యిచ్చే కోటాను యింత వరకు యివ్వలేదు. కేంద్ర ప్రభుత్వం కానివ్వండి, రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, తుఫానులు వచ్చినప్పుడెల్లా మత్స్యకార్మికులు తమ ఇళ్ళను, ఉపాధిని కోల్పోవడం, ప్రభుత్వం నష్టపరిహారం యివ్వడం జరుగుతోంది. ఆ రకంగా కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. తుఫాను ప్రాంతాలకు చర్యలు చేపట్టేందుకు రెవిన్యూ సిబ్బంది, తుఫాను తగ్గిన నాలుగైదు రోజుల తరువాత పోయే పరిస్థితి వుంది. అలా కాకుండా ప్రతి నెల యం.ఆర్.ఓలు నేమరల్ కెలామిటీస్ విషయంలో సమావేశాలు జరపాలి. ఇప్పుడు మొక్కుబడిగా మాత్రమే జరుగుతున్న పరిస్థితి వుంది. ఆ విధంగా కాకుండా వుండాలి. తుఫానులు సాధారణంగా జూలై, నవంబర్ మధ్య వస్తాయి. ఈ ఆరు మాసాల కొరకు యం.ఆర్.ఓను లోతట్టు ప్రాంతాలలో యిన్ఛార్జ్‌గా వేసి, తుఫాను రాకముందే సరుకులు, ఆరోగ్యం విషయంలో ఆ గ్రామాలలో చర్యలు తీసుకోవడం ప్రారంభించాలి. ఒక నెల ముందుగానే, అంటే ఆగస్టు మాసం రాకముందే కిరోసిన్, వంటసరుకులు డీలర్ దగ్గర వుంచాలి. కమ్యూనికేషన్ లేని లోతట్టు ప్రాంతాలలో ఒక మాసం ముందుగానే చర్య తీసుకున్నట్లు అవుతుంది.

వాగుల విషయం చెప్పారు. పల్లపు ప్రాంతాలలోని వాగులలో తరచు ప్రమాదం జరగడం మనం చూస్తున్నాం. ఆర్. అండ్ బి. వారు రోడ్ల ప్రక్కన పెట్టే ప్రమాద హెచ్చరికల మాదిరిగానే వాగుల దగ్గర కూడా పెట్టాలి. వాగు లెవెల్, పరిస్థితి తెలియక కార్లు, బస్సులు అందులో ప్రవేశించడం, నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడం జరుగుతోంది. ఎక్కువ ప్రమాదాలు వాగుల దగ్గరే జరుగుతున్నాయి. ముందు జాగ్రత్తచర్యగా అధికారులు తుఫాను ప్రాంతాలలోని వాగుల దగ్గరకు వెళ్ళి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. మంత్రిగారు తప్పకుండా తుఫానుకు దెబ్బతిన్న రోడ్ల విషయంలోను, గృహాల విషయంలోను అవసరమైన నిధులను కేటాయించాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో పడ్డ భారీ వర్షాల కారణంగా పంట నష్టం కావడమే కాకుండా రోడ్లు కూడా పాడైపోయాయి. అదే విధంగా హైదరాబాదు సిటీలో వేలాది ఇళ్ళు కూలిపోయాయి. ప్రభుత్వం వారు పాక్షికంగా కూలి పోయినట్లుగా చెప్పారు. 1100 పైన ఇళ్ళు కూలిపోవడం జరిగింది. మునిసిపల్ శాఖ మంత్రిగారు చెప్పిన విధంగా మీటింగ్ పెట్టినప్పటికీ ఎవరూ వెళ్ళినట్లు కనబడడం లేదు. ముఖ్యమంత్రిగారు ఆదేశాలు యిచ్చినప్పటికీ ఎవరినీ ఆదుకోవడం లేదు. కలెక్టర్లు, ఆదుకుంటున్నట్లుగా చెబుతున్నారు. బాపూనగర్, మారుతీనగర్, లంగర్‌హౌస్ మొదలైన చోట్ల ఇళ్ళు

కూలిపోయాయి. వర్షాలు ప్రతి ఏటా వస్తూనేవుంటాయి. వర్షాలకు వరద కాలువల నిర్మాణం చేయాలి. వరద కాలువల నిర్మాణం చేయకుండా మూసీకి అడ్డంగా వుండి, యిబ్బందులు రావడం వల్ల, నీరు పోకుండా వుండి, లోలెవెల్‌లో వున్న బస్తీలు మునిగి పోతున్నాయి. మూసీని కనపడానికి, వరద కాలువల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదిక మీద చేపడితేనే హైదరాబాదు సిటీలోని ప్రజలను కాపాడగలుగుతాము. భారీ వర్షాల కారణంగా కరెంటు స్తంభాలు కూలిపోవడం, వైర్లు తెగడం, తద్వారా ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం వుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 19 మంది మాత్రమే చనిపోయినట్లు చెబుతున్నారు. కనీసం 25 నుండి 30 మంది దాకా చనిపోయినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికీ ప్రభుత్వంనుండి సరియగు సమాధానం రావడం లేదు. రైతులకు తగు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. ఇళ్లు కూలిపోయిన పేద ప్రజానీకానికి సహాయం చేయాలని తమద్వారా కోరుతున్నాను. చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 1 లక్ష ఎక్స్‌గ్రేషియా యివ్వవలసిందిగా కోరుతున్నాను. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు పంపించినట్లుగా ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి చెబుతున్నారు. వారి దగ్గర బడ్జెట్ వుండాలి. జిల్లాకు కోటి రూపాయల చొప్పున మంజూరుచేస్తే కానీ సహాయ చర్యలు అమలు
12.30 మ. జరగవు. డబ్బు లేనప్పుడు ఎక్కడ పని చేస్తారు. జిల్లాల్లో వున్న కలక్టరుకు ఆదేశాలు ఏరకంగా ఇస్తారో, ఇవ్వండి. కార్పొరేషన్‌కు కూడా నిధులు సమకూరుస్తే వరదలు వచ్చినపుడు కాలువలు నిర్మించడానికి అవకాశం కలుగుతుంది. ఉదయం చూశారు – డ్రైయినేజీ మీద వున్న కవర్సు పోతే చనిపోయే పరిస్థితులు వున్నాయి. కార్పొరేషన్‌లో, ఉన్న రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. డ్రైనేజి ఓవర్‌ఫ్లో అవుతున్నాయి. వాటన్నిటికి కూడా వెంటనే పని చేయాలంటే, డబ్బు అవసరం వున్నది. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు అంటున్నారు. హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్సు అండ్ సీవరేజ్ బోర్డు దగ్గర డబ్బు లేదు అంటున్నారు. జిల్లా కలెక్టరుకు యిచ్చినట్లు కార్పొరేషన్‌కు కూడా కోటి రూపాయలు, వాటర్‌వర్క్సు వారికి కోటి రూపాయలు అదనంగా యిస్తే కొంతవరకు పనులు జరుగుతాయని మీద్వారా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం అప్రమత్తంగా వుండడానికి ఎమర్జెన్సీలో, 24 గంటలు పనిచేసే విధంగా జిల్లాల్లో సైక్లోన్ సమయాల్లో పెట్టినట్లు, పట్టణాల్లో కూడా పెట్టడం మంచిదని కోరుకుంటూ యీ అవకాశం యిచ్చినందుకు మళ్లీ ఒకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:– ప్రకృతి వైపరీత్యాలు, ఫ్లడ్స్, తుఫానుకు గ్రామాలల్లో, వ్యక్తులు మరణించినప్పుడు నామమాత్రంగా యీ కాంపెన్సేషన్‌ను యిచ్చి చేతులు దులుపు కొంటున్నారు. ముఖ్యంగా థండర్ బోల్టు పడి చనిపోవడం జరిగింది. ఎంతమంది చని పోయిన కూడా 5 వేల రూపాయలు యివ్వాలని జీవో, వున్నది. 5 వేలు ఏ మూలకు సరిపోదు. మీకు తెలుసు. పెద్దవారికి ఇవ్వకపోయినా సరే. చనిపోయేది ఎక్కువగా వ్యవసాయ కూలీలు, పేదవారు మరణిస్తారు. పేదవారికి 5 వేలు యిచ్చి చేతులు దులుపు కుంటె ఎంతవరకు సమంజసము? మొన్న జీరో అవర్‌లో, చెప్పడం జరిగింది. ఈ రోజు

నిజామాబాదు జిల్లాలో ఒక వ్యక్తి పిడుగువల్ల మరణించారు. నా నియోజకవర్గంలో 9 మంది రెండు రోజుల్లో చనిపోయారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోతే న్యాయం కాదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా రెవిన్యూ మంత్రిగారిని కోరేది ఏమిటంటే, పిడుగువల్ల మరణించినవారికి కాంపెన్‌సేషన్‌ను ఎన్‌హాన్సు చేసి లక్ష రూపాయలు యివ్వవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– వర్షం వల్ల బాగా నష్టపడిన జిల్లాలున్నాయి. వారిని మాట్లాడనీయండి? గుంటూరు జిల్లాలో 14 మంది చనిపోయారు. అన్ని పార్టీలకు రెండు నిమిషాలు ఇవ్వండి?

డాక్టర్ డి. ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలోనేమో ఒక ప్రక్క వరదలు, ఒక ప్రక్క కరువు వుంది. ఇంత వర్షం పడినా కూడా గవర్నమెంటువారు ఇచ్చిన స్టాటిస్టిక్సు ప్రకారం నిజామాబాదు జిల్లాలో, మెదక్ జిల్లాలో, మహబూబ్‌నగర్ జిల్లాలో 59 పర్సెంటు వర్షపాతం నమోదు అయింది. అధ్యక్షా, యీ కరువులు, వరదలు వస్తున్నాయి. ముఖ్యంగా వరదల పరిస్థితి చాలా తీవ్రంగా వున్నది. చాలామంది చనిపోయారు. చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వడం లేదు. చాలా తక్కువ యిస్తున్నారు. ముఖ్యంగా, యీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రౌడీ షీటర్స్‌కు, పోలీసుల కాల్పుల్లో మరణించినవారికి రూ. 50 వేలు కాంపెన్‌సేషన్ యిస్తున్నారు. నా మనవి ఏమిటంటే, ప్రకృతి వైపరీత్యాల వల్ల వల్ల చనిపోయిన ముఖ్యంగా బీదవారికి యిచ్చే కాంపెన్‌సేషన్ పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేకాకుండా యీ వరదలవల్ల నష్టపోయే వ్యక్తులు నివసించే గృహాలు కూలిపోవడం, చాలామంది చనిపోవడం జరుగుతోంది. కూలిపోయిన గృహాల విషయంలో, రిలీఫ్ మంజూరు చేసే విషయంలో కూడా రెవిన్యూ అధికారులు వివక్ష చూపుతున్నారు. కొంతమంది రెవిన్యూ అధికారులు అయితే పార్టీపరంగా నిర్ణయించి పార్టీ కార్యకర్తలు ఎవరు వుంటె వారికి కాంపెన్‌సేషన్ ఇస్తున్నారు. ఇది వాస్తవంగా జరిగే విషయం. దయచేసి రెవిన్యూ శాఖ మంత్రి తెలుసుకోవాలి. దీనినిః పార్టీ పక్షపాతం లేకుండా పరోక్షంగా కూలిపోయిన ఇళ్లకు కొంతవరకు సహాయం చేయాలి. ఎ.వి.ఎస్. రెడ్డిగారు కమిటీ రిపోర్టు ఇచ్చారు. అమలు చేస్తున్నామన్నారు. ఇంతవరకు తీసుకున్న చర్య తెలుపలేదు. కొంతవరకు మేలు అవుతుంది. ప్రత్యేకంగా ఎందుకు మనవిచేస్తున్నాను అంటే, అది మంచిపద్ధతి కాదు. రెవిన్యూ కోడ్ ఎలా వుందంటె, పరోక్షంగా నష్టపోయిన గృహాలకు రూ. 250 యిస్తున్నారు. ఆ డబ్బులు కూడా యివ్వడం లేదు. ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేక ఇవ్వడం లేదు. మీరు ఏమైనా ఇవ్వవద్దు అని ఆదేశాలు ఇచ్చారా? దీన్ని క్లారిఫై చేయండి? ముఖ్యంగా యీ వరదల వల్ల మా కడప జిల్లాకు వున్న ఏకైక జీవనాధారం కె.సి. కెనాల్ – దానికి గండ్లు పడడం వల్ల చుక్క నీరు రావడం లేదు. కెలామిటీ రిలీఫ్ కొరకు ఇల్లా యంత్రాంగం వద్ద డబ్బు లేదు – మా దగ్గర డబ్బు లేదు అంటున్నారు.

ప్రత్యేక రిలీఫ్ ఏర్పాటుచేసి దయచేసి రెవిన్యూ అధికారులు నోటు చేసుకోవాలి. కె.సి. కెనాల్‌కు పడిన గండ్లను పూడ్చాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:– తుఫాను, భారీ వర్షాలకు సంబంధించినంతవరకు గత ఏడాది ఒకసారి సంభవించింది. యీ ఏడాది మొదట్లో కురవడంవల్ల రాష్ట్ర వ్యాప్తంగా నష్టం జరిగింది. నష్టాలను భర్తీచేయలేని పరిస్థితి వుంది. చాలా ఆందోళనకరంగా ఉంది. నేను ఒకే ఒక విషయం మెన్షన్ చేస్తాను. విజయవాడ నగరానికి వరద వస్తుందనే అభిప్రాయం తెలుసుకున్న తరువాత నిన్న గాక మొన్న విజయవాడ గ్రామానికి వెళితే, నందిగామ ప్రాంతంలో మరియు జగ్గయ్యపేట, మేయిన్ రోడ్డు మీద వెళ్ళలేని పరిస్థితి వుంది. గంటల తరబడి హైవే మీద కొన్ని వందల వాహనాలు రాత్రివరకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. చాలా తీవ్రమైన పరిస్థితి ఉంది. అట్లాగే, నష్టపోయిన వారికి రూ. 500 ఇస్తున్నారు. మొత్తం సర్వస్వం కోల్పోయినవారికి కనీసం యిచ్చే పరిస్థితి లేదు. అందు వల్ల వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని న్యాయమైన రీతిలో సహాయం అందచేయాలి.

శ్రీమతి పి. భారతి:– ఇవాళ ప్రకృతి వైపరీత్యాలు రావడం ఎవరి నేరమూ కాదు; సహజంగా వస్తుంటాయి. 1994లో విపరీతమైన వరదలు రావడం వల్ల, అట్లాగే తుఫానులు రావడంవల్ల గండ్లు పడ్డాయి; వాటిని ఇప్పటికీ పూడ్చలేదు. చెరువులు వగైరా నిండి అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వుండే పేద ప్రజానీకం రైతులు యీ ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా నష్టపోతున్నారు. మొత్తం సామాజికంగా నష్టం జరగవచ్చు. నాలుగు, అయిదు రోజులు కురిసిన వర్షాలవల్ల పొడి బట్ట, పొడి గుడ్డ, ఇంత పొడి నేల వుండదు. ఎక్కడైనా యింత వండుకుందామంటె ఎండుపుల్ల వుండదు. వారి అవస్థ వర్ణనాతీతం లోతట్టు ప్రాంతంలో వుండే యిటువంటి పేద ప్రజానీకాన్ని ఆదుకునే కార్యక్రమం వెంటనే చేపట్టాలి. ఎక్కడో భోజనాలు పెడతామని రెండు రోజులు ఏ సత్రంలోనో వుంచుతారు ఆర్.డి.ఓ.గారు. తరువాత ప్రభుత్వం బట్టలు యిస్తున్నారు. వారు చాలా బాధలో వుంటారు; పొడి నేల వుండదు; పొడి బట్టలు వుండవు. కాబట్టి వారికి కాస్త ఆర్థిక సహాయం చేసి మానవతా దృక్పధంతో ఇవ్వాలి. ఈ సందర్భంలో, రెవిన్యూ డిపార్టుమెంటు వారు వెంటనే సహాయం చేయాలి. శాస్త్రం ఎలా వుందంటె, 'ఇళ్ళు కాలిపోతుంటే బొగ్గులు దొరుకుట లేవు' అనేవిధంగా తుఫాను, వరదలు వచ్చి వారికి దరిద్రం ఎక్కువ అవుతుంటె, మన పంట పండుతుందనే ఆలోచన చేసే మహానుభావులు

12.40 బి... ఉన్నారు. ఇటువంటి సందర్భాలలో వారి పంట పండుతుంది. పేదవారికి, బాధితులకు అందేదానికంటె ప్రభుత్వం కేటాయించే నిధులు, ఆర్థిక సహాయం, అక్కడ పంపిణీ చేసే వారికి, అందులో ఎక్కువ భాగం ముడుతూ వుంది. మూడు వంతులు వారికి, ఒక వంతు పేదవారికి దక్కుతోంది. గౌరవ సభ్యులు సుబ్బరాజుగారు ప్రస్తావన చేసినట్లు ఇళ్ళు కూలిపోతే రూ. 500 మాత్రమే యిస్తున్నారు. పాక్షికంగా కూలిపోతే రూ. 250 యిస్తున్నారు. రెవిన్యూ వారు ఒక ప్రక్క మాత్రమే క్రుంగింది అంటారు.

మాట్లోటి వారు చెప్పినా, రికార్డుల్లో వుండదు. పేదవారిలో అద్దెకు వుండేవారు ఎక్కువగా వుంటారు. ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపురం వుంటూ వుంటారు. వారిల్లో ఇంటి యజమానికి మాత్రమే యిస్తారు. అద్దెలకు వుండే వారికి రూపాయి కూడా యివ్వరు. ప్రకృతి వైపరీత్యం కారణంగా ఏర్పడిన నష్టానికి రాష్ట్రం యావత్తు అట్టుడికినట్లు ఉడుకుతోంది. రోడ్లు, రహదార్లు, ప్రయాణ సౌకర్యాలు కూడా లేవు. పేద ప్రజానీకం తినడానికి తిండిలేక, నాలుగు రోజులుగా పస్తువుంటున్నారు. ఇటువంటి వారు నూటికి 60 మంది దాకా వున్నారు. అంతే కాకుండా యిచ్చే నష్టపరిహారాన్ని పెంచాలి. అధ్యక్షా, మరో విషయం చెబుతాను. గుంటూరునుండి మాచెర్ల మీదుగా హైదరాబాదుకు వచ్చే రూటు వుంది. ఆ రూటులో నాలుగైదు రోజులుగా రోడ్డు కట్ అయింది. కాజ్ వేలో నాలుగైదు అడుగుల ఎత్తున నీరు పారుతూ రోడ్డు బ్లాక్ అయింది. అటువంటి కాజ్‌వేల విషయంలో ఆర్. అండ్ బి. డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడి వాటిని హై లెవెల్ బ్రిడ్జెస్‌గా నిర్మించడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):- అధ్యక్షా, నేను కన్సిల్ సభ్యునిగా వున్నప్పటి నుండి ప్రస్తావిస్తూనే వున్నాను. నేను ముఖ్యంగా రెండు పాయింట్స్ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. స్కైక్లోన్, లోప్రెజర్ ప్రతి సంవత్సరం వస్తూనే వుంది. లోప్రెజర్ వస్తే తప్ప వర్షాలు కురవని పరిస్థితి వుంది. గత 15 సంవత్సరాలుగా చెబుతేవున్నా ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి వుంది. స్కైక్లోన్ ప్రోన్ ఏరియాగా కోస్తా జిల్లాలను డిక్లేర్ చేయాలి. అలా కాకుండా ప్రతి సంవత్సరం ఇళ్ళు కట్టామని, అవి పడిపోయాయని అనడం, డ్రెయిన్స్ పూడిపోయాయని అనడం జరుగుతోంది. ఇది చాలా మేజర్ యిస్యూ. కోస్టల్ ఏరియాలో ప్రతి సంవత్సరం, డ్రెయిన్స్ సరిగా లేకపోవడం వల్ల రైతాంగం నష్టపడు తోంది. విద్యుత్ రిపెయిర్స్‌కూడా తాత్కాలికంగా చేస్తున్నారు. రోడ్లు వేయడం, అవి వరదల్లో కొట్టుకుపోవడం, ప్రభుత్వానికి విపరీతమైన నష్టం రావడం జరుగుతోంది. కోస్టల్ బెల్ట్‌ను స్కైక్లోన్ ప్రోన ఏరియాగా డిక్లేర్‌చేసి, స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేసి చేస్తే తప్ప ఆ ఏరియా బాగుపడదు. 1994లో, అప్పుడు వచ్చిన వరదలకు యిస్టీ తుంగభద్ర డ్రెయిన్, పర్లి డ్రెయిన్ వర్క్ చేయకపోగా, అప్పుడు పడిన గండ్లను పూడ్చకపోవడం, డబ్బు యివ్వకపోవడం జరుగుతోంది. 1994లో ఏర్పడిన గండ్లను యింతవరకు పూడ్చకపోతే ఎలా?

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, ఈ భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలియచేస్తున్నాను. పేద ప్రజానీకానికి తక్షణ సహాయం అందించడానికిగాను చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అధ్యక్షా, కోనసీమ పరిస్థితిని వివరిస్తాను. అక్కడ ఏటి గట్లు వరదలవల్ల బలహీన పరిస్థితిలో వుండడంవల్ల గండ్లు పడుతున్నాయి. లక్షలాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. కోనసీమ ప్రాంతంలోని ఏటి గట్లను బలపరచడానికి

చర్యలు తీసుక్కోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఔట్ స్లూయిసెస్ భారీ వర్షాల కారణంగా మూసుకుపోయి ముంపు ఏర్పడే ప్రమాదం వుంది. ఈ విషయం మంత్రిగారు దృష్టిలో వుంచుకోవాలి. గతంలో వారంరోజులు ఏకధాటిన వర్షం కురిస్తే, పేదవర్గాల వారికి ప్రభుత్వం బియ్యం పంపేది. పేదవర్గాలకొరకు ఆ కార్యక్రమాన్ని తిరిగి చేపట్ట వలసిందిగా కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వంలో గతంలో ఇంటికి 5 కిలోలు ఉచితంగా యిచ్చేవారు. ఆ కార్యక్రమాన్ని తిరిగి తీసుకోవాలి.

ఫ్లడ్ కంట్రోల్ యిన్ఫర్మేషన్ సెంటర్ వుంది. వారేమి చేస్తున్నారో తెలిసే పరిస్థితి వుంది. వాగుల్లో బస్సులు కొట్టుకుపోయే పరిస్థితి వుంది. ఫ్లడ్ కంట్రోల్ యిన్ఫర్మేషన్ సెంటర్ వారి సేవలను ఉపయోగించుకొని ఇటువంటి వాగుల దగ్గర సిగ్నల్స్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. వి.ఎ.ఓ., లేదా ఎం.ఆర్.ఓ.గారి సేవలను ఉపయోగించుకొని, వచ్చే పోయే వారికి సలహాలు యిచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):- అధ్యక్షా, ....

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులంతా తమకు మాట్లాడడానికి అవకాశం కావాలని కోరుతూ లేచి నిలబడ్డారు)

క్రొత్త సజెషన్స్ యిస్తే ఫరవాలేదు. పాయింట్స్ రిపీట్ అవుతూ వున్నాయి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, మా జిల్లాలో చాలా నష్టం జరిగింది.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- అధ్యక్షా, మాకు అవకాశం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు మంత్రిగారిని చెప్పనీయండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

అందరూ దయచేసి కూర్చోండి. సహకరించండి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- మా సమస్యలు, మేము చెప్పేది వినకుండా మంత్రిగారు ఏమి జవాబు చెబుతారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి, అవకాశం యిస్తాను.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- మాకు న్యాయం జరగడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను న్యాయం చేస్తాను, మీరు కూర్చోండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రతి పార్టీకి తిరగి అవకాశం యిస్తూ పోతే ఎలా? క్లారిఫికేషన్స్ అడగమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరూ కూర్చోండి. అవకాశం యిస్తానన్నాను కదా.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఉత్తర కోస్తా ఆంధ్రలో విశాఖపట్నం సమీపాన అల్పపీడనం ఏర్పడిన కారణంగా, 28.8.1996 తేదీ ఉదయంతో అంతమయ్యే గత మూడు రోజులనుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా భారీగా వర్షాలు పడ్డాయి. దక్షిణ కోస్తా ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలోను, ఉత్తర తెలంగాణా జిల్లాలలోను వర్షపాతం అధికంగా నమోదయింది. రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో 1 నుండి 13 సెంటీమీటర్ల మేరకు వర్షపాతం నమోదయింది.

ఈ భారీ వర్షాల కారణంగా, గుంటూరు జిల్లాలో 10 మంది, కర్నూలు జిల్లాలో 5 మంది, మెదక్ జిల్లాలో ముగ్గురు, నిజామాబాదు జిల్లాలో ఒకరు - మొత్తం 19 మంది మరణించినట్లు తెలిసింది.

చిత్తూరు జిల్లాలో రోడ్లు, డ్రైనేజిలు మున్నగు వాటికి విస్తృతంగా నష్టాలు వాటిల్లినట్లు తెలిసింది. చిత్తూరు మునిసిపాలిటీకి రూ. 57.10 లక్షలు, మదనపల్లి మునిసిపాలిటీకి రూ. 8 లక్షలు నష్టం వాటిల్లింది. ఆస్తులకు నష్టాలు వాటిల్లినట్లు కూడ ఆయా జిల్లా అధికారులు తెలియచేశారు. ఖమ్మంలో 15 గృహాలు పాక్షికంగాను, 2 గృహాలు పూర్తిగాను దెబ్బతిన్నాయి. కరీంనగరులో 6 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. హైదరాబాదులో 1,111 గృహాలు పాక్షికంగాను, 7 గృహాలు పూర్తిగాను దెబ్బతిన్నాయి.

కరీంనగరు జిల్లా కలెక్టరు, తమ జిల్లాలో 2882 ఎకరాల మెట్ట పంటలకు, 123 ఎకరాల మాగాణి పంటలకు నష్టం వాటిల్లిందని తెలియచేశారు.

ఏయే రంగంలో ఏమేరకు నష్టం వాటిల్లిందో నిర్ధారించేందుకు ఇప్పటికే బృందాలను ఏర్పాటుచేసి, వారికి పనులను అప్పగించడం జరిగిందని అందరు కలెక్టర్లు తెలియచేశారు. సవివరమయిన నివేదిక అందిన తరువాత, ఆర్థిక సహాయ, సహకారాలను అందించేందుకు అవసరమయిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది. నష్టాలకు గురి అయిన వారికి తక్షణ

సహాయాన్ని అందించి, ఈ విషయంలో తీసుకొన్న చర్య గురించి ప్రభుత్వానికి సవివరమయిన నివేదికను పంపవలసిందిగా ప్రభుత్వం ఇప్పటికే జిల్లా కలెక్టర్లందరినీ ఆదేశించింది.

రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణా జిల్లాలలో భారీ వర్షాలు పడే అవకాశం వున్నందు వలన, వచ్చే 24 గంటలల్లో ఏదేని తదుపరి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా నివారించేందుకు తదుపరి ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవలసిందిగా కూడ కలెక్టర్లను ఆదేశించడం జరిగింది.

12.50 మ. అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు మాట్లాడారు. ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నమే రాష్ట్ర మొత్తంగా జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసి, లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజల్ని, గతంలో తుపానులు వచ్చినపుడు కలిగిన అనుభవాల్ని దృష్టిలో ఉంచుకొని, సురక్షిత ప్రాంతాలకు తరలించి, ఆస్థి, ప్రాణనష్టం లేకుండా చర్యలు తీసుకోవలసిందిగా మేము అందరి కలెక్టర్లకు చెప్పడం జరిగింది. దానికనుగుణంగానే, మీరు కూడ చూశారు - ఇంత పెద్ద వర్షాలు కురిసినా, వరదల్లో కొట్టుకొనిపోయినట్లుగా గాని, ప్రభుత్వ అలసత్వం వల్ల ప్రజలు చనిపోయినట్లుగా గాని ఎక్కడా నివేదికలు అంద లేదు. అయితే ఇళ్ళు కూలిపోవడం వల్ల గాని, అదే విధంగా మొన్న మెదక్ జిల్లాలో చేపలు పట్టుకోవడానికి వెళ్లి చనిపోవడం గాని జరిగింది గాని, ఇతరత్రా నివేదికలు అందలేదు. దీనికంతటికీ కారణం ప్రభుత్వం ముందుగానే పకడ్బంధీగా చర్యలు తీసుకోవడమేనని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

ఇకపోతే, కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యంగా బద్దం బాల్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఇటువంటి సమయాల్లో కలెక్టర్ల దగ్గర డబ్బులు రెడీగా ఉంచా లని సూచించారు. కలెక్టర్ను దగ్గర ఇప్పటికే టి.ఆర్. 27 క్రింద ఉన్న డబ్బును ఇటు వంటి విపత్కర సమయాల్లో ఖర్చు పెడుతున్నారు. డబ్బు లేక పని ఆగిపోవడం గాని, రిలీఫ్ మెజర్స్ చేపట్టకపోవడం గాని జరిగిన సంఘటన ఎక్కడా లేదు. ఆల్‌రెడీ మేము పేద ప్రజలకు 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నాం. నేను కూడ జిల్లా కలెక్టర్లతో రాత్రి, ఈ రోజు ఉదయం మాట్లాడాను. వాళ్ళు కూడా ఎప్పటికప్పుడు ఫ్యాక్స్ మెసేజీలు పంపుతున్నారు. అదే విధంగా ఎక్కడెక్కడ క్రాఫ్ డామేజెస్ జరిగాయో, వాటిని అంచనా వేసి, నివేదికలు పంపించమని చెప్పడం జరిగింది. క్రాఫ్ డామేజస్‌కు కూడ తప్పనిసరిగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

ఇకపోతే, చనిపోయిన వారి గురించి కూడ కొంతమంది గౌరవసభ్యులు నష్టపరిహారం చెల్లించాలని చెప్పారు. ఈ విషయం గురించి నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. వారు కూడ అంగీకరించి, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ 50 వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ క్రింద ఇవ్వడం జరుగుతుంది. మిగతా

50 వేల రూపాయలను ప్రైమ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ క్రింద రిలీజ్ చేయవలసిందిగా వారిని కూడా కోరతాం. అవి రాగానే లక్ష రూపాయలు ఇవ్వడానికి తప్పనిసరిగా ప్రభుత్వం చర్య తీసుకొంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ, వారి జిల్లాలో పిడుగు పడి పేద ప్రజలు చని పోయినట్లు చెప్పారు. ఈ విషయాన్ని వారు జీరో అవర్‌లో లేవనెత్తారు. నేను రిపోర్టు తెప్పించుకొన్నాను. అందులో వాస్తవం ఉంది అని తెలుసుకొన్నాను. వారికి కూడా ఛీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ క్రింద 50 వేల రూపాయలు తప్పనిసరిగా ఇప్పిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

ఇకపోతే, చాలమంది మాట్లాడుతూ, ఇళ్ళు కూలిపోయిన వారి సంగతి కూడ చెప్పారు. ఏయే గ్రామాల్లో ఇళ్ళు కూలిపోయాయో, అక్కడ తప్పనిసరిగా ఇందిరా ఆవాస్ యోజన క్రింద వారికి పర్మినెంట్ హౌజెస్ కట్టించడానికి మేము చర్యలు తీసుకొంటాం. మీరు కూడా చూశారు - గతంలో ఫ్లడ్స్ వచ్చినపుడు ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరా ఆవాస్ యోజన క్రింద 30 వేల ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో కూడ రిపోర్టులు తెప్పించుకొని, ఎఫెక్టెడ్ పర్సన్స్ అందరికీ ఐ.ఏ.వై. క్రింద ఇళ్ళు కట్టించ డానికి ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

అదే విధంగా మరి కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ఇస్తున్న నష్టపరిహారం తక్కువగా ఉందని చెపుతున్నారు. పాక్షికంగా ఇళ్ళు దెబ్బతిన్న వారికి గతంలో 500 రూపాయలు ఇచ్చే వాళ్లం. ఇప్పుడు దానిని 1000 రూపాయలకు పెంచి ఇస్తామని తెలియ చేసుకొంటున్నాను. అన్ని జిల్లాల్లో జిల్లా యంత్రాంగం రాత్రింబగళ్ళు కష్టపడి పని చేస్తున్నారు. రాత్రి 12 గంటలవరకు జిల్లా కలెక్టర్లు నివేదికలు పంపుతున్నారు. జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. ఎక్కడ ఏ సంఘటన జరిగినా, ఎప్పటికప్పుడు వాళ్ళు గవర్నమెంట్‌కు ఇంటిమేట్ చేస్తున్నారు. వారి లెవెల్‌లో వారు అన్ని చర్యలు ప్రభుత్వపరంగా చేపడుతున్నారని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేసుకొంటున్నాను. ఇకపోతే, క్రాప్ డామేజెస్ విషయంలో రిపోర్టులు వచ్చిన తరువాత రైతాంగానికి కూడ తప్పనిసరిగా నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పార్టీకి ఒక్కరికే క్లారిఫికేషన్. వరద రాజులరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు):- అధ్యక్షా, మొన్న వర్షాలకి పంటలు పోయి, రైతులు నష్టపడ్డారు. వారి గురించి ప్రభుత్వం ఏమీ చెప్పలేదు. మా ప్రొద్దుటూరు పట్టణంలోకి జమ్మలమడుగునుండి నీళ్ళు వచ్చి పడతాయి, దానివల్ల చాల

నష్టం జరిగింది. గత ప్రభుత్వం డైవర్షన్ కెనాల్ పనులు చేపట్టింది కాని, ఈ ప్రభుత్వం వచ్చాక నిధులు ఇవ్వని కారణంగా, ఆ కెనాల్ పనులు ఆగిపోయాయి. దానివల్ల జమ్మల మడుగునుండి వరదనీరు ప్రొద్దుటూరు పట్టణంలోకి వచ్చి పడుతున్నది. ఈ వరద నీరు వల్ల, ఉల్లి, పసుపు, వేరుశగన పంటలు బాగా దెబ్బతిన్నాయి. ఈ పంటల నష్టానికి సంబంధించి మంత్రిగారు తమ సమాధానంలో ఏమి చెప్పలేదు. అదే విధంగా కె.సి. కెనాల్‌కు కూడ గండ్లు పడిన విషయాన్ని ఇంతకుముందే జీరో అవర్‌లో చెప్పడం జరిగింది. రోడ్లు దెబ్బతిన్నాయి. రాకపోకలకు చాల ఇబ్బందిగా ఉంది. రైతులు విపరీతంగా నష్టపోయారు. దీనికి మంత్రిగారు రిప్లయ్ ఇవ్వాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, సభ్యులు చెప్పింది ఇరిగేషన్‌కు సంబంధించినది. నేను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లతాను. గ్రాంట్స్‌కు సంబంధించినంత వరకు, ఫండ్స్‌కు సంబంధించిన పనుల్లో ఎక్కడా కూడ ఏలాంటి గ్రాంట్ నిలుపుదల చేయ లేదు. ముఖ్యమంత్రిగారు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అల్‌రెడీ మున్సిపల్ ఏరియాల్లో 10 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. చాలావరకు వర్క్స్ టేకప్ చేశారు. మీరు కూడ చూశారు. కాకపోతే ఆ మొత్తం సరిపోకపోవచ్చు. నేను ఒప్పుకొంటాను. అయితే ఎక్కడెక్కడ డామేజ్ జరిగిందో అక్కడ వర్క్స్ అన్నింటిని రెగ్యులర్ ప్రోగ్రామ్స్ క్రింద తీసుకొంటున్నారు. పోతే సభ్యులు అడిగిన డైవర్షన్ కెనాల్ గురించి నేను సంబంధిత అధికారులతో మాట్లాడి దానికి సరైన చర్య తీసుకొంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

1.00 ఉ. శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఒక ప్రతిపాదన గవర్నమెంటు గమనించాల్సి వుంది. వరదలు ఎక్కువగా గోదావరినుంచే వస్తున్నాయి. వీటికి కారణం గతంలో పడిన గండ్లను పూడ్చకపోవడం. ప్రకృతిపరంగా వచ్చే వరదల వల్ల నష్టపోకుండా శాశ్వత నిర్మాణాలు యింతవరకూ చేపట్టలేదు. శాశ్వత నిర్మాణం కోసం యిచ్చంపల్లి, శ్రీరాం సాగర్ వరద కాలువల నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి అయినా పూర్తిచేస్తే వరదలు రాకుండా వుంటాయి. గండ్లు పూడ్చడానికి, వరదలను తట్టుకోడానికి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, గతంలో చెరువులు తెగిపోయిన వాటికి డబ్బులు యివ్వలేదు. ఇప్పుడైనా యిస్తారా యివ్వరా? మళ్లీ తెగిపోయాయి. రైతుల ఇబ్బంది పడు తున్నారు. మొన్న జూన్‌లో లాంచీ మునిగిపోయినపుడు కర్నూలులో కొందరు చనిపోయారు. శవాలు దొరికితే నష్టపరిహారం యిచ్చారు. లేని వారికి లేదు. వరదలలో కొట్టుకుపోయిన వారు దొరకలేదంటే ఎట్లా? చనిపోయినట్లు పేపర్లలో కూడా వచ్చింది. కాబట్టి చనిపోయిన వారికి, ప్రూఫ్ దొరికిన పక్షంలో శవాలు దొరకకపోయినా రిలాక్సేషను యిచ్చి నష్టపరిహారం చెల్లించాలి. దర్యాప్తు చేసి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, 1995లో వచ్చిన అధిక వర్షాలవల్ల జరిగిన నష్టాలకు ప్రభుత్వం జి.ఓ. యిచ్చింది డబ్బు రిలీజు చేశారని. కలెక్టర్లు మున్సిపాలిటీలకు దాఖలుపరచలేదు. ఫైనాన్సు డిపార్టుమెంటు వారు ఫండ్సు స్క్వీజు చేశారని చెబుతున్నారు. ఇది ఎట్లా వుందంటే పిల్ల పుట్టినపుడు డబ్బు వేస్తే పెళ్లికొచ్చినట్లుంది. నష్టాలు పడిన మున్సిపాలిటీలకు డబ్బు ఎడ్జస్టుమెంటు కావడం లేదు. అధిక వర్షాలవల్ల నష్టపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా బూరుగుపూడి, కోరుకొండ ప్రాంతాలలో వర్షాలవల్ల గత సంవత్సరంలో కాలువలు గళ్ళుపడి, వాటికి రింగుబండ్లు వేయకపోగా, మళ్లీ నిన్న వర్షాలవల్ల యింకా నష్టపోయారు. గండ్లు పూడ్చడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే మున్సిపాలిటీలకు ఎప్పటిలోగా డబ్బు రిలీజ్ చేస్తారు?

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, మంత్రిగారు రూ. 50 వేలు ముఖ్యమంత్రి నిధి నుంచి, రూ. 50 వేలు ప్రధానమంత్రి నిధినుంచి మొత్తం లక్ష రూపాయలు యిస్తామని చెప్పారు. టైము చెప్పలేదు. ఎన్ని రోజులకు యిస్తారు?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- స్పీకర్ సార్. వరదల వల్ల ప్రాణనష్టం అనేది ప్రతియేడూ రెగ్యులర్ ఫీచర్ అవుతోంది. దీనిని ఆపడానికి ప్రికాషనరీ మెజర్సు ఈ ప్రభుత్వం తీసుకుంటుందా? గతంలో పి.వి.పి. పెట్టినపుడు దానిని బాగా నడిపించడానికి సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సును డెప్యూట్ చేశారు. ఈరోజు నేచురల్ కెలామిటీస్ ఏర్పడినందున హెడ్ క్వార్టర్సునుంచి సీనియర్ ఆఫీసర్సును డెప్యూట్ చేసి రిలీఫ్ ఆపరేషన్సు మానిటర్ చేయడానికి చర్యలు తీసుకుంటారా? పంట నష్టం గురించి ప్లానింగ్ రిఫరెన్సుగా చెప్పారే గాని స్పెసిఫిక్‌గా చెప్పలేదు. పంట నష్టం గురించి ఎసెస్ చేశారా? క్రాప్ నష్టాన్ని భర్తీచేయడానికి ఏ విధంగా సహకారం అందిస్తారు? ఎరువులు యిస్తారా, డబ్బు యిస్తారా, ఏ విధంగా ఆదుకుంటారు? వరద నీటివల్ల త్రాగునీరు మొత్తం అంతా కలుషితం అయింది. ఇమీడియెట్ రిలీఫ్ యివ్వడానికి చెప్పాలి. అలాగే మెడికల్ విషయానికొస్తే రకరకాల జబ్బులు వ్యాపించే అవకాశం వున్నందున, దానిని అరికట్టేందుకు వైద్య నిపుణుల బృందాలను పంపిస్తారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ సభ్యులు రామస్వామిగారు డబ్బు ఎప్పటిలోగా యిస్తారని అడిగేరు. ఇమీడియెట్‌గా ఇస్తాం. ప్రధానమంత్రి సహాయ నిధినుంచి ఎప్పుడు వస్తుందో చెప్పలేము. వారికి వ్రాస్తాము, రాగానే యిస్తాము. మా నుంచి రూ. 50 వేలు యిమీడియెట్‌గా యిస్తాం. జిల్లా కలెక్టర్లకు చెబుతాం వెంటనే పే చేయమని.

తెగిపోయిన గండ్ల రిపేరు వర్క్సు గురించి రూ. 26 కోట్లు మంజూరు చేశాం. జిల్లాలకు రిలీజు చేశాం. జిల్లాలలో అవి ఏ స్టేజిలో వున్నాయో ప్రస్తుతం నా వద్ద

సమాచారం లేదు. జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ సంబంధిత శాఖలు – పంచాయత్‌రాజ్, ఆర్. అండ్ బి. మునిసిపాలిటీలకు రిలీజు చేశాం.

గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ ఫైనాన్సు శాఖ వారు ఆపి వేశారని అన్నారు, అది ఇమిడియెట్ రిలీజు చేయడానికి ఏర్పాటు చేస్తాము.

(ఇంటరప్షన్స్)

క్రాప్ డామేజెస్ గురించి అడిగేరు. 24 గంటలలోపున పంపలేము. అదే విధంగా సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికార్లను డెప్యూట్ చేయాల్సిన అవసరం లేదు. మనకు కావలసిన సమాచారం వచ్చివుంది. కలెక్టర్లు జిల్లాలల్లో పర్ఫెక్టుగా పనిచేస్తున్నారు. ఈ పనులకు అటెండ్ అవుతున్నారు. వారు చాలు మరల ఎవరినీ యిక్కడనుంచి పంపనక్కరలేదు. వారిని చేయనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 304 ను సోమవారం నాటికి వాయిదా వేశాం. ఇపుడు బడ్జెట్ డిస్కషన్.

1996–97 సంవత్సరమునకు బడ్జెట్‌పై సాధారణ చర్చ (నాల్గవ రోజు)

శ్రీ పి. రామయ్య :– అధ్యక్షా, ఆర్థిక మంత్రి బడ్జెటు ప్రసంగం చేశారు, మాకు కాగితాలు యిచ్చారు. ఆయన చాలా కష్టపడ్డాడు ఈ ప్రసంగానికి. దీనిని రూపొందించడానికి కూడా. అయితే ఆయన అగమ్యగోచరంనుంచి బయట పడలేదు. ఒక చీకటి గుయ్యారం వంటి వ్యవస్థ రాష్ట్రంలో నేడు వుంది. దీనినుండి బయటపడడానికి

1.10 మ. మార్గం కావాలని వెతుకులాడే ప్రయత్నం చేశారని చెప్పక తప్పదు. వారి అవస్థ, మన బాధ్యతలు, ఆర్థిక వ్యవస్థ, మనకు వచ్చిన చిక్కులు, ఇది ఏదో ఈ ప్రభుత్వం తెచ్చిపెట్టుకున్నది అనడానికి వీలులేదు. గతంనుండి వచ్చిన ఈ పాపాలపుట్ట ఇప్పుడు ఈ ప్రభుత్వం నెత్తిన పడింది. దీనినుండి బయట పడేదానికి ఆలోచన చేయాలి. మన రాష్ట్రం వరకు మనం ప్రత్యేకించి లేము. భారత యూనియన్‌లో ఒక భాగంగా, భారత ఆర్థికవ్యవస్థకు లోబడి వున్నాము. దాని ప్రభావం మన ఆర్థికవ్యవస్థపైన కూడా పడుతుంది. ఆర్థిక వ్యవహారాల పైన కూడా పడుతుంది. అటువంటప్పుడు దేశంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి విధానాలు అవలంభించిందో, దాని పర్యవసానం అది మంచి ఫలితాలు అయితే మంచి, దుష్ఫలితాలు అయితే దుష్ఫలితాలు వస్తాయి అని గమనించాలి. మన వార్షిక ప్రణాళికలో, ఆర్థికమంత్రిగారు 2987 కోట్ల రూపాయలు వరకు తెచ్చాము, ఓట్ ఆన్ ఎకౌంట్ కంటే పెరిగింది అని మురిసిపోతున్నారు. వాస్తవంగా మురిసిపోవలసిన అవరం లేదు. కారణం ఏమిటంటే ధరలు విపరీతంగా పెరిగాయి. ఇన్‌ఫ్లేషన్ గత నాలుగేండ్లనుండి

అంటే 1991 నుండి 1995 వరకు చూస్తే ఇన్ఫ్లేషన్ 10.5 వరకు ఉంది. అది గమనించి ఈ పెరుగుదల ఏవిధంగా అరికట్టాలనేది ఆలోచించాలి. సెంట్రల్లో చేసిన విధానాలు వలన 1990-91 నాటికి విదేశీ అప్పు 1 లక్ష 63 వేల కోట్ల రూపాయలు వున్నది. ఇది 1995 నాటికి 100 శాతం కంటే ఎక్కువ పెరిగింది. అంటే 3 లక్షల 15 కోట్లు అయింది. ఇందులో రూపాయిని డీవాల్యూ చేశారు. దీనివలన మన రూపాయి విలువ పడిపోయి, డాలరు విలువ పెరగడంతో ఈ అప్పు కూడా పెరిగేదానికి అవకాశం ఉంది. ఇక విదేశాలలో తెచ్చుకొన్న అప్పుకాకుండా స్వదేశంలో తెచ్చుకొన్న అప్పు 6 లక్షల కోట్ల పైన ఉంది. అది చూస్తే 10 లక్షల కోట్లుగా పెరిగి ఈ రోజు మన ఆర్థికవ్యవస్థ ఉంది. మన భారత ప్రజానీకం అప్పుల్లో కూరుకొని ఉంది. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం ఇది. కాబట్టి దీనిని ఆలోచించవలసిన అవసరం కూడా ఉంది. ఇది కాక బ్లాక్మనీ, నల్లడబ్బు ఒక లక్ష కోట్ల రూపాయలపైన దేశంలో ప్యారలల్ ఎకనామిక్ అంటే సమాంతర ఆర్థిక వ్యవస్థగా చలామణి అవుతోంది. దీని దుష్ఫలితం ఆర్థికవ్యవస్థ మీద పడుతోంది. మన రాష్ట్రంలో 7 లక్షల కోట్ల రూపాయలు బ్లాక్మనీగా చలామణి అవుతోందని అంచనా వేశారు. దీనిని ప్రభుత్వం గమనించిందా లేదా అని అడుగుతున్నాను. ఇటువంటి చిక్కులు ఎట్లా వచ్చాయంటే కేంద్రం నూతన ఆర్థిక విధానం అనే పేరుతో, తెచ్చిన చిక్కులు తప్ప ఇంకొకటి కాదు అని గమనించవలసిన అవసరం ఉంది. ఈ దుష్ఫలితాలు మన భారత ప్రజానీకాన్ని పట్టుకొని భారత సావరినిటీ మీద దాడి జరుపుతోంది. దీనిని తప్పించుకోడానికి గట్టి ప్రయత్నం చేయవలసి ఉంది.

ప్లానింగ్ కమీషన్ లెక్కల ప్రకారం 1991-94 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగులు పెరగలేదు. అయితే ఇంతకుముందు మూడున్నర కోట్లు ఉంటే ఇప్పుడు నాలుగున్నర కోట్లకు పెరిగింది. మన రాష్ట్రంలో 4 లక్షల మంది వున్నారు, ఈ పరిస్థితిలో, దీనిని బట్టి మన రాష్ట్ర పరిస్థితిని గమనించవలసి ఉన్నది. ఆహారధాన్యాల ఉత్పత్తి చూస్తే మన రాష్ట్రంలో 1988-89 లో 128 లక్షల టన్నులు ఉంటే, 1992-93 లో 123 లక్షల టన్నులకు దిగిపోయింది. 1994-95 లో 117 లక్షల 83 వేల టన్నులు ఉంటే, 1995-96 లో 113.28 లక్షల టన్నులుగా వచ్చింది. దీనిని బట్టి ఏమనుకోవాలి? ఇందులో నీటిపారుదల స్థూలమయిన ఏరియా తగ్గుతూ వస్తోంది. 1991-92 లో 43.51 లక్షల హెక్టార్లు ఉంటే, 1994-95 లో 39.59 లక్షల హెక్టార్లు మాత్రమే వుండి దాదాపు 9 శాతం తగ్గింది. ఎందువలన? మెయిన్టెనెన్స్ లేదు. కేటాయింపులు లేవు. రిలీజ్ లేనందున కాలువల మెయిన్టెనెన్స్ లేక ఏరియా కూడా తగ్గిపోతోంది. ఇది కూడా గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో సామాన్య రైతాంగం, కష్టపడే రైతాంగం సంఖ్య కూడా తగ్గిపోతోంది. 1981లో 32.74 శాతం ఉంటే, ఇప్పుడు 27.74 శాతానికి అంటే 5 శాతం తగ్గింది. అదేవిధంగా కష్టపడి పనిచేసే రైతు కూలీల సంఖ్య ఆ రేషియోలో పెరుగుతోంది. 36.79 శాతం నుండి 40.86 శాతంవరకు వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరిగింది. అంటే 4 శాతం. దీని అర్థం ఏమిటి అని చూచినపుడు రైతాంగం దివాళా తీస్తున్నారు. వాళ్లకు వున్న కుంట, చెక్క అమ్ముకొని గతిలేక

కూలీలుగా రావలసిన అవసరం ఏర్పడుతోంది. ప్రభుత్వం దీనిని కూడా గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఇది కాక సామాన్య రైతాంగం యొక్క ఋణభారం పెరుగుతోంది. మీరు లెక్కలు చెప్పినట్లు కోఆపరేటివ్ సొసైటీలు వారికి వందల కోట్ల రూపాయలు ఋణంగా ఇచ్చారు. ఇచ్చిన మాట వాస్తవం. రైతాంగం అప్పులలో దిగబడిపోతున్నారు. గత రెండేండ్లనుండి మన రాష్ట్రంలో కోఆపరేటివ్ షెడ్యూలు బ్యాంకులు ఇచ్చిన ఋణం మొత్తం 7598 కోట్లు. దీనివలన సామాన్య రైతు మరింత దిగజారిపోతున్నాడు.

ధరల విషయం చూడండి. విపరీతంగా పెరుగుతోంది. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం వినిమయ ధరల సూచి పెరుగుదల చూస్తే, వ్యవసాయ కార్మికుల వినిమయ ధరలు ఆల్ ఇండియా లెవెల్లో 7.4, మన రాష్ట్రంలో 8.9 శాతం ఉంది. వ్యవసాయ కార్మికుల ధరల సూచి పెరుగుతోంది. పారిశ్రామిక కార్మికుల వినిమయ సూచి చూస్తే ఆల్ ఇండియా లెవల్లో 8.5 శాతం, మన రాష్ట్రంలో 9.5 శాతం ఉంది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. నాన్ మాన్యుయల్ అంటే వైట్ కాలర్స్ వినిమయ సూచి చూస్తే ఆల్ ఇండియా లెవెల్లో 9.7 ఉంటే, మన రాష్ట్రంలో 13.3 ఉందని గమనించాలి. తలసరి ఆదాయం తగ్గుతోంది కానీ సమానం కావడంలేదని, పెరగడం లేదని ఆలోచన చేయాలి అట్లాగే మన రాష్ట్రంలో ప్రభుత్వ అప్పు 1995-96 కు 15 వేల 718 కోట్ల వరకు పెరిగింది. దీనిమీద వడ్డీ అంచనా వేస్తే 1890 కోట్ల 83 లక్షల చెల్లించాల్సిన అవరం ఉంది. అది రెవిన్యూ ఖర్చుతో 15.68 శాతం. ఇవన్నీ గమనించి ఆలోచించాలి. ఇవి కాక దీనినుండి బయటపడడానికి ప్రపంచబ్యాంకు అనేది ఒకటి ఉంది. దానినుండి ఆర్థిక వ్యవహారాల చలామణి జరుగుతోంది. దీని ఫలితంగా మనకు పెద్ద ముప్పు వాటిల్లుతోంది. దీనివలన విదేశీ అప్పు పెరిగి దానిని తీర్చలేక రాష్ట్ర ప్రభుత్వం తల్లడిల్లుతూ ఉంది. తల వంచుతూ వుంది. ఈ ఋణానికి చిత్రికలు పట్టారు. పై మెరుగులు దిద్దారు. ఇది తల వంపులు కాదు స్వేతపత్రం అని చెప్పారు. జారీచేశారు. ఒక విషయానికి సంతోషించాలి. ఈ శ్వేతపత్రం ధైర్యంగా ప్రజలముందుకు వచ్చినందుకు సంతోషం. ఈ పత్రాల ఎక్కువ వారి మీద పెట్టబడిందని ఆలోచించాలి.

1-20 మ. నిజమే, కష్టాలు చెప్పారు, బాధలు చెప్పారు. ఈ విధంగా నష్టాలు వస్తున్నాయి, ఈ రంగాలల్లో అని చెప్పారు. అది అర్థం చేసుకోవడానికి పనికి వస్తుంది. ఆ చెప్పింది ఎందుకంటే, ఈ ఊబినుంచి ఎట్లా బయట పడాలనే, శాస్త్రీయమైన జవాబుకోసం, సూచనలకోసం, వనరుల సమీకరణకోసం తీసుకునే సూచనలకోసం కాదని మాత్రం వారి చర్యలు చూస్తే అర్థమవుతోందని మనం గమనములో పెట్టుకోవాలి.

అన్ని కళ్లకూ కనపడేది రెండు రూపాయలకు కిలో బియ్యం. కనపడేది రైతులకు ఇచ్చే రూ. 50/- సబ్సిడీ. ఇంకా కనపడేది మధ్య నిషేధం, ఎస్టాబ్లిష్‌మెంట్. ఇవే మనకు కనపడేది. ఎవరు చెప్పారంటే ప్రజల నెత్తిన వేశారు. ఏ ప్రజలను అడిగారు? వ్యవసాయ

కార్మికుడిని అడిగారా? పేద రైతును అడిగారా? చేనేత కార్మికుడిని అడిగారా? గీత కార్మికుడిని అడిగారా? అడవులలో ఉండే గిరిజనులను అడిగారా? వాళ్లవి సూచనలు కాదా? ఎవరు మీకు కనపడేది? వారే మీకు కనపడుతున్నారు. వారికి ఇచ్చేది, అంతో, ఇంతో ఏదో సహాయం వారికి వస్తూ ఉంటే, దానిని వీరగ్గొయ్యడానికి మీరు సిద్ధపడ్డారు. మీకు కళ్ల ముందు కనపడకుండా ఉండేది, పెద్ద పెద్ద వారు, క్షణంలో కోటీశ్వరులు అయ్యేవారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- మిమ్మల్ని కూడా అడిగారు. వైట్ పేపర్స్ మీద అందరినీ అడిగాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మమ్మల్ని అడిగే ముందు, కనీసం తెల్లకార్డు ఉన్నవారిని - మీకు బియ్యం తగ్గిస్తున్నాము అనేమాట కానీ, తగ్గించాలా అనేమాట కానీ వారినీ అడగాలి. మమ్మల్ని అడిగారు. ఇది చేయబోతున్నామని కాకుండా ఏదో గుంభనంగా పెట్టి అడగడం జరిగింది. అసలు విషయం చెప్పి అడిగి ఉంటే బాగుండేది. అయినప్పటికీ, మేము ఇచ్చిన సూచనలను పాటించలేదు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, తమరే చూశారు. ఒక ఫుల్ సెషన్, వైట్ పర్ పెట్టి సమస్య ఉంది, సలహాలు ఇవ్వమని అడిగాము. కొందరి దగ్గరనుంచి సలహాలు వచ్చాయి. చాలామంది దగ్గర రాలేదు. అంతే తప్ప, అంతకుమించి ఏమీ లేదు.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారు - ఇంటరప్షన్ కాదు కానీ - వారు చెప్పారు, మమ్మల్ని కూడా అడిగారు. మేము కూడా చెప్పాము. మేము ఏది చెప్పామో అది పరిగణించినట్లయితే మంచిదే. వారిని అడిగారా అని అడుగుతున్నాము. మేము వారి విషయాలు, వారి బాధలు, వారి కోరికలు అన్నీ ప్రతిబింబించాము. మీ ముందు పెట్టాము. పెట్టలేదా? చెప్పండి. అదీ పాయింటు. మేము చెప్పాము, కొన్ని సూచనలు చేశాము. ఎంట్రీ టాక్సు పెంచండని చెప్పాము. ఆ ఎంట్రీ టాక్సు వాహనాల మీదనే పెట్టారు. మార్కెట్ సెస్‌లు పెంచమని, వనరులు వస్తాయని చెప్పాము. పెద్దపెద్ద వారందరినీ ఒదిలిపెట్టారు. అదీ పాయింటు.

కాంట్రాక్టులున్నాయి. ప్రభుత్వ కొనుగోళ్లు ఉన్నాయి. వాటిమీద భారీగా అవినీతి చలామణి అవుతోంది. ఈ అవినీతిని తగ్గించండి, వందల కోట్ల రూపాయలు వస్తుంది. కానీ అది చేయలేదు. ఇరిగేషను, పంచాయతీరాజ్ డిపార్టుమెంట్లలో, ఎన్ని వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు జరుగుతున్నాయి? అన్నీ సక్రమంగాజరుగుతున్నాయా? బయట వారి జేబులలోకి పోతున్నాయి. ఈ అవినీతిని అరికడితే, మిగతావారు ఆ నిధులను భోజనం చేయకుండా మన బొక్కసానికి రావడానికి అవకాశం ఉంటుంది. ఆలోచించమని చెప్పాం. పెద్దపెద్ద యంత్రాలు, పరికరాలు కొనుగోళ్లలో కుంభకోణాలు జరుగుతున్నాయి. అంతే కాకుండా అటవీ సంపద కొల్లగొట్టబడుతోంది. పెద్దపెద్ద వారేమో ఫారిన్ వ్యాపారాలు

చేస్తారు, ఫారెన్ ఎక్స్ఛేంజ్‌తో లాభాలు తీసుకుంటారు. వేల కోట్ల రూపాయలు పోతూ ఉంటే, ప్రభుత్వం వారి జోలికి వెళ్ళకుండా మూసుకుని కూర్చుంది. ముగ్గురాళ్ళు, బెరైట్స్, గనులు, రంగురాళ్ళు – ఇలా ఎన్నో వున్నాయి. వాటి జోలికిమీరు ఎందుకు పోలేదు? వనరులు చూపించమని అన్నారు. మేము చెప్పాము. వేటి జోలికి మీరు ఎందుకు పోలేదు? మీకు కనపడిందల్లా పేదవారు. ఏ పరిస్థితుల్లో అడుగుతున్నామంటే.... ఇప్పటికైన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఉన్న విషయాలను గమనించండి. మీరు చేసిన నిర్వాకం చూడండి. మీరు పన్నులు వేయవద్దని చెప్పలేదు. అదనపు వనరులు సేకరించవద్దని చెప్పలేదు. ఎవరు భరించగలుగుతారో, వారి మీద వేయండి. చమటోడ్చి, తమ రక్తాన్ని ధారపోసి దేశ ఉత్పత్తులను పెంచే కష్ట జీవులపై వేయకండి. ఎవరికి భరించగలిగిన శక్తి ఉందో, వారిమీద మీకు ఎంత శక్తి ఉంటే, అంతమేరకు వేయండి; వసూలు చేయండి; రాష్ట్రాభివృద్ధిని సాధించండని చెబితే మీరు వారి జోలికి పోలేదు. ఇక్కడ కూటికి, గుడ్డకు లేనివారు మాత్రం మీ కంటికి కనపడ్డారు తప్ప ఇంకెవరూ కనపడలేదు. ఇదేమి విచిత్రమని అడుగుతున్నాను.

తునికాకు కోసేవారున్నారు. వారికి 80 పైసలు, 85 పైసలు ఇస్తున్నారు. అలా కాదు, కనీసం 120 పైసలు ఇవ్వండని అడిగాము. ఇచ్చారా? ఒక 5 పైసలు ఏదో మొగ మాటానికి పెంచారు. మా కోరిక, వారి ఆర్తనాదం ప్రభుత్వం దృష్టికి రావా?

అడవులల్లో మైనర్ ఫారెస్టు ప్రొడ్యూస్ అయిన చింతపండు, మేపుళ్ళు, విప్పపువ్వు, బంక, వంటి ఫలసాయాలను సేకరించి అమ్ముకునేవారున్నారు. వారు సేకరించే ఈ అటవీ ఫల సాయాన్ని గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ కొనాలి. కాని, వారు కష్టపడి సేకరించే వస్తువులకు జి.సి.సి. ఇచ్చే ధరలు చాలా తక్కువగా ఉన్నాయి. గిట్టుబాటు కాదు. ఆ గిరిజన సంస్థ వారిని దోపిడి చేయడానికి పూనుకున్నది. ఆ ధరలైనా పెంచండంటే పెంచరు. అవే సరుకులను బయట మార్కెట్‌లో విపరీతమైన ధరలకు అమ్ముకుంటున్నారు. ఇది మీకు చిన్న సమస్య. కాని మాకు అది జీవితాలకు సంబంధించిన సమస్య. వారు పొట్టపోసుకునే సమస్య. వారికి పెంచలేదు. తునికాకు సంగతి చెప్పాను. వారి భూములను కొల్లగొడుతూ ఉంటే, ఆ భూములకు రక్షణ కల్పించే చట్టాలను కాపాడేవారు అందుకు పూనుకోకపోగా తమ భూములను రక్షించుకోవడానికి వచ్చే వారి మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకి పంపిస్తున్నారు. 304 లో చర్చకు రాబోతోంది, అప్పుడు ఆ వివరాలను చెబుతాము.

వెస్టు గోదావరిల్లో బుట్టాయగూడెం సంఘటన ఏమిటి? ఎవరు ఆత్మ రక్షణ కోసం ఎదిరించారో, వారి మీద కేసులు పెట్టి జైలుకి పంపించారు. ఏమిటి ఆ విచిత్రం? అటువంటి వారికిచ్చే రూ. 2.00 బియ్యంపై అధిక ధరలను వారి నెత్తిన రుద్దుతారా? అందులో 5 కె.జి.లు తగ్గిసారా? ఇదెక్కడి న్యాయం. వ్యవసాయ కార్మికులు 1 కోటి 20 లక్షల మంది ఉన్నారు. మన రాష్ట్ర జనాభాల్లో వారి భాగం చూడండి? వారికి ఇచ్చింది ఏమిటి?

ప్రభుత్వం వారి పరిస్థితిని వాస్తవిక దృష్టిలో చూసినట్లయితే, వారికి-పోషకాహారం లేదు. వారి ఆదాయాలు పెరగలేదే? వారి వంటి మీద గుడ్డ లేదే? ఒక్కొక్క స్త్రీ.... మనం పొద్దున్న లేస్తే మహిళలు, మహిళలని ఉపన్యాసాలిస్తాం. అటువంటిది వ్యవసాయ కార్మిక స్త్రీలు, గిరిజన స్త్రీలు, వారి పరిస్థితిని పట్టించుకోనాలా అక్కరలేదా? ఒక్కొక్క స్త్రీ ధర్మ లుంగీ పట్టుకుని, ఉన్న చీర ఉతుక్కుని అది ఆరిన తరువాత చీర కట్టుకునే పరిస్థితిలో, వ్యవసాయ కార్మిక స్త్రీలున్నారు. గిరిజన ప్రాంతాలలో, గట్ల దగ్గర కూర్చుని బట్ట చెంగు ఉతుక్కుని, అది ఆరిన తరువాత మిగిలిన బట్ట ఉతుక్కుని వేసుకునే పరిస్థితి ఉంది. వ్యవసాయ కార్మిక స్త్రీల పరిస్థితి గురించి ఏమాలోచించారు? రెండు రూపాయల బియ్య మంటాము, లోన్ అంటాము, మరొకటంటాము. వీటితో పరిష్కారం అవుతుందా?

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను గురించి ప్రభుత్వం ఒక జి.ఓ. ఇచ్చింది. గుడ్డి కంటె మెల్ల నయమని ఆ జి.ఓ. కాస్త ఉపయోగకరంగా ఉంటుందని ఇస్తే, జి.ఓ. ఇచ్చి 6, 7 నెలలు గడచినా, అది కలెక్టర్ల దృష్టికి పోలేదు. జిల్లాలో ఉండే లేబర్ ఆఫీసర్ దృష్టికి పోలేదు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం జి.ఓ. వచ్చింది, ఈ జి.ఓ. అమలు జరపకుంటే మీరంతా ఐక్యంకండి, సంఘటితంకండి, సమ్మెలు చేయండని చెప్పాము. అట్టడుగువర్గాల వారు తమ బ్రతుకుల గురించి ఆందోళన పడుతుంటే, మాకు జి.ఓ. రాలేదని కలెక్టరు చెప్పడం, మాకు జి.ఓ. రాలేదని లేబర్ ఆఫీసర్ చెప్పడం – ఇదెక్కడి పరిస్థితని అడుగుతున్నాను. ఇక సంక్షేమ పథకాల గురించి కూడా నేను చెబుతాను.

1.30 మ. సంక్షేమ పథకాలు కూడా కొని అవగాహనా లోపాలతో అమలౌతున్నాయి. గత చరిత్ర చూసినట్లయితే ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని లాఠీ దెబ్బలు లేకుండా, జైళ్లకు పంపించకుండా, పాలకవర్గం వారు పేదలకు ఇవ్వలేదు. ఇవన్నీ వర్గ పోరాటం యొక్క ఉప ఉత్పాదకాలే. గత చరిత్రలోకి వెళ్లి చూస్తే ప్రజాతంత్ర ఉద్యమం, కమ్యూనిస్టు ఉద్యమం, మొదలైన ఉద్యమాల వల్లనే ఇవన్నీ సాధించాము. అధ్యక్షా, రెండు రూపాయల కిలో బియ్యం పథకం 1983లో పెట్టారు. కానీ 1973 ప్రాంతములోనే విపరీతంగా బియ్యం ధరలు పెరిగాయి. ఆ సమయములో, వ్యవసాయ కార్మికుల సంఘం, రైతు కూలీ సంఘం రూపాయికి కిలో బియ్యం, ప్రభుత్వానికి ఇవ్వడం చేత కాకపోతే మేము అందచేస్తామని చెప్పాము. ఆనాడు వెక్కిరించారు. కృష్ణా జిల్లాలోని గన్నవరంలో, మేము మిల్లర్స్ దగ్గరకు వెళ్లి భూస్వాముల దగ్గరకు వెళ్లి వారిచ్చే రేటుకంటే అదనంగా రేటు ఇచ్చి ధాన్యం కొనుగోలుచేసి, మిల్లాడించి దాదాపు 30 గ్రామాలకు పైగా మేము రూపాయికి కిలో బియ్యం అందించాము. కానీ ఆనాడు ప్రభుత్వం చేసిన పనేమిటి? మేము చేయాల్సిన పని మీరు చేస్తారా అని ఆగ్రహించి మా కార్యకర్తలను, నాయకులను జైళ్లకు పంపారు. ప్రభుత్వం తలచుకొంటే నేడు కిలో బియ్యం రెండు రూపాయలకే ఇవ్వవచ్చు. మార్గాలు చాలా ఉన్నాయి. రెండు రూపాయలు కిలో బియ్యం ధర పెంచారు. అలాగే గతంలో 25 కేజీలు ఇచ్చేవారు నేడు 20 కేజీల బియ్యమే ఇస్తున్నారు. 5 కేజీల బియ్యాన్ని తగ్గించారు. అది లేకుండా చేయండని ప్రజలు అంటే జనాల కోర్కె మీకు వినబడడం లేదా అని అడుగుతున్నాను. దీనివల్ల 450 కోట్ల రూపాయలు ఆదా అవుతోందని అంటున్నారు. రెండు వందల

కోట్ల రూపాయల రాయితీ ఇస్తే మీ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోతాయా? 2500 కోట్ల రూపాయల పన్నులు వ్యవసాయ కార్మికుల పైన వేశారు. దీనితో మీరు రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చేయగలుగుతారా అని ప్రశ్నిస్తున్నాను. మీరు ఆలోచించండి. మీరు పేద ప్రజల యొక్క కోపాన్ని పరిగణనలోకి తీసుకోండి. ఇలా ప్రజల యొక్క నడ్డి విరగ్గొడుతూ ఉంటే, వారిపైన భారం వేస్తూ ఉంటే మేము చూస్తూ ఊరుకోము అని స్పష్టం చేయదలచు కొన్నాము. మా శక్తి మేరకు, వారి ఆగ్రహానికి, కోపానికి, అంగీకారంగా మేము ఉద్యమిస్తాము, పోరాడతామని తెలియచేస్తున్నాను. అక్కడే కాదు ఇక్కడ కూడా పోరాడతాము. ఏ రూపములో, పోరాడాలో, మాకు బాగా తెలుసు. అది మా హక్కు. అందుకని ప్రభుత్వం అన్ని విషయములు పరిగణనలోకి తీసుకోవాలి.

నేను ఈ విషయాలన్నీ ఒక అవగాహనతో చెపుతున్నాను. ఈ వైపునుంచి మీరు దృష్టి సారించాలి. సామాన్య ప్రజలపైన అధిక భారము మోపడంతో, మీరు అభివృద్ధి సాధించలేరు. ఈ విధంగా అయిదేళ్ళు చేసుకొంటూ వెళితే అభివృద్ధి మీకు సాధ్యం కాదు. ఇంకా దిగజారి పోతుంది. ఒక ప్రత్యామ్నాయ విధానం మనం చూడాల్సి ఉంది. ఆ ప్రత్యామ్నాయ విధానంలోనే పశ్చిమ బెంగాల్ రాష్ట్రం పయనిస్తోంది. కానీ మన రాష్ట్రం ఎటు పోతోందో చూడాల్సిన అవసరం ఉంది. పశ్చిమ బెంగాల్లో, మా లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ఉందని నేను చెప్పడం లేదు. ఒక క్రొత్త వరవడిలో, వారు పోతున్నారు. వరల్డ్ బ్యాంక్ వారికి లోబడి మనం ప్రాజక్టులు చేస్తున్నాము. మీరు ల్యాండ్ రిఫాంల పేరు చెపితేనే భయపడుతున్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు చూసుకొని ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 1995 సెప్టెంబరు నాటికి వారు భూసంస్కరణల, ఇతర వ్యవసాయ సంస్కరణల ద్వారా అభివృద్ధి చెందారు. 20 వేల ఎకరాల భూమి ఇచ్చారు. అందు 57 పర్సెంట్ ఎస్.సి., ఎస్.టి.లు ఉన్నారు. 37 లక్షల 14 వేల మందికి కౌలు చేసుకోవడానికి భూమి ఇచ్చారు. దాదాపు 57 లక్షల కుటుంబాలు పశ్చిమ బెంగాల్లో ఉంటే 33.77 లక్షల ఎకరాల భూమి వారికి వారి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. కేవలం భూమి ఒక్కటే కాదు, ఇన్పుట్స్ ఇచ్చారు. సొసైటీలు ఏర్పాటుచేసి సదుపాయాలు కల్పించారు, ఎరువులు ఇచ్చారు. నీటి పారుదల సౌకర్యాలు కల్పించారు. ప్రత్యామ్నాయ సోర్సెస్ వచ్చాయి. కష్ట జనులకు, సామాన్య ప్రజానీకానికి ప్రత్యామ్నాయ వసతులు కల్పించారు. అలా పెంచడం వారికే కాదు మన జాతికి కూడా ఉపయోగపడుతుంది. ఆహారధాన్యాల ప్రొడక్షన్ 135 లక్షల 50 వేల టన్నులకు పెరిగింది. నేషనల్ శాంపిల్ సర్వే లెక్కల ప్రకారం చూస్తే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో, 30 వేల కోట్ల రూపాయలు గ్రామీణ ప్రజల ఆదాయం పెరిగింది. ఆ రాష్ట్రం సాధించిన సత్ఫలితాలు, అది జాతికి, రాష్ట్రానికి ఎలా ఉపయోగపడుతున్నాయో ఆలోచించాల్సిన అవసరం ఉంది, వారు 8 వేల కోట్ల రూపాయల ఇండస్ట్రియల్ ప్రొడ్యూస్ కొనుక్కోగలుగుతున్నారు. మన రాష్ట్రంలో, అసలు ఈ భూసంస్కరణలు లేవు. ఈ బడ్జెటు ప్రసంగంలో, ఆర్థిక మంత్రి ఈ భూసంస్కరణల విషయమై ఒక్క మాట అయినా పేర్కొన లేదు. మన రాష్ట్ర పరిస్థితి చూసి నట్లయితే 1975 నాటికి 16 లక్షల ఎకరాల మిగులు ఉందని చెప్పారు. ఇంకా కొన్ని లక్షల ఎకరాలు కోర్టు కేషేలలో, ఉన్నాయి. మీరు క్లాసిఫికేషన్ చేయండి. 1975 లో,

వచ్చిన చట్టం ఉంది. భూమిని క్లాసిఫై చేసి చట్టం తీసుకువచ్చినట్లయితే అయిదారు లక్షల ఎకరాలపైన వచ్చే అవకాశం ఉంది. సుప్రీం కోర్టు ఒక డైరెక్షన్ ఇచ్చింది. తెల్ల కాగితాలపైన, సిగరెట్ డబ్బాలలో ఉన్న కాగితాలపై వ్రాసుకొన్నటువంటి వ్రాతలు చెల్లవని చెప్పింది. మేము పదేపదే డిమాండ్ చేసినప్పటికీ మీరు పారిపోతున్నారు. ఇవన్నీ మీ ఆలోచన లోకి రావు. భూ సంస్కరణల విషయమై మీ వైఖరి ఏమిటి? చట్టాన్ని సవరించి అమలు

1.40 మ. జరుపుతారా లేదా చెప్పండి. రాష్ట్రంలో 1990-91 లెక్కల ప్రకారం 10 ఎకరాల పైన కమతాలు కలిగిన కౌలుదారులు 18 శాతం వున్నారు. రెండున్నర ఎకరాల భూమి కలవారు 16 శాతం మంది వున్నారు. అయితే భూములన్నీ దాదాపు 60 శాతం దాకా పెద్దల చేతులలోనే వున్నాయని తెలియచేస్తున్నాను. ఎన్నికలు వస్తున్నాయన్న సందర్భంలో, మొన్న ఫిబ్రవరిలో, 70 వేల, 90 వేల ఎకరాల బంజరు భూమి ఉంది, దానిని పేదలకు పంచుతాము అన్నారు. మంచి ప్రోగ్రాము అది. అయితే నిజాంషుగర్స్‌కు చెందిన భూములు, చల్లపల్లి బంజరు ల్యాండ్స్ పేదలకు పంచారు. ఆ తరువాత దానిని కొనసాగించ లేదు. ఈ ప్రోగ్రాములో ఎంతమందికి భూములు పంచడం జరిగింది? మీకు గుర్తుందా లేదో గానీ భూములు మూజువాణి కావలసి వుంటుంది. పెద్ద రైతులు భూములను కౌలుకు ఇచ్చి ఎకరాకు 18నుండి 22 బస్తాల వరకు సేకరించడం జరుగుతుంది. ఇది ఏమేరకు పేద రైతులకు ఈ ప్రభుత్వం రక్షణ కల్పించడం అని నేను అడుగుతున్నాను.

ఇక దేవాదాయ భూముల సంగతికి వస్తే, మోతుబరి తను లీజు చెల్లించి, భూమిని సబ్ లీజుకు యివ్వడం జరుగుతోంది. వ్యవసాయం అతను చేయడు. శ్రీ రామారావుగారి ముఖ్యమంత్రిత్వంలో, సింహాద్రి సత్యనారాయణగారు దేవాదాయ మంత్రిగా వున్నప్పుడు మేము ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. కౌలుదారులను రికార్డు చేయమని మేము చెప్పాము. పెద్దలను తొలగించమని కోరాము. అప్పుడు రికార్డు చేయించి వున్నట్లయితే సమస్య ఇప్పుడు యిలా వుండేది కాదు. సమస్యలు పరిష్కరించక పోవడం మంచి పద్ధతి కాదు. ప్రజలు మీపై చాలా ఆగ్రహంగా వున్నారు. వివిధ రూపాలలో మేము ఆందోళనను బలపరుస్తున్నాము.

పారిశ్రామిక రంగంలో కూడా అనిశ్చిత పరిస్థితులున్నాయి. చాలా పరిశ్రమలను నష్టాలతో నడుస్తున్నాయని మూసి వేస్తాం అంటున్నారు. అసలవి ఎందుకు నష్టాలలో మునిగి పోయాయో పరిశీలించి, పరిష్కారాలను ఆలోచించి, ఆ నష్టాలను పూడ్చడానికి మార్గాలను వెతకండి. కార్మికులకు ఉపాధి పోకుండా ఏర్పాటు చేయండి. అలా కాకుండా పరిశ్రమల ప్రైవెటైజ్ చేయడం రాష్ట్ర ఆర్థిక రంగానికి శ్రేయస్కరం కాదని మీద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. ప్రత్యామ్నాయాలను వెతకండి, రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగుపరచి, ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచండి. The Industrial climate for investment.... మనం 22వ స్థానంలో వున్నాము. కనుక హ్యూమన్ రీసోర్సెస్‌ను కాపాడి, పేద రైతుల జీవన పరిస్థితులను మెరుగుపరచి, ప్రజలను ఏ విధంగా అభివృద్ధి పంథాలో నడపాలో ఆలోచించవలసిందిగా తమద్వారా మనవిచేస్తున్నాను.

ఇరిగేషన్ మిగతా డిమాండ్స్ వున్నాయి. వాటిని గురించి చర్చించడానికి యిప్పుడు కాలాతీతం అయింది. మిగతా సభ్యుల డిమాండ్స్ గూర్చి తెలియపరుస్తారు. కనుక మీకు ప్రత్యామ్నాయ విధానాలు అనుసరించడం తప్ప మరేది కూడా మీకు మంచిది కాదు. మీరు ఇంతకుముందు కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అనుసరిస్తున్నారు. వాళ్ల చెప్పులోనే కాళ్ళు పెట్టి నడిచే విధానం మీకు శ్రేయోదాయకం కాదు. నూతన విధానాలను, నూతన అప్రోచ్‌ను చేయండి. వ్యవసాయోత్పత్తికి ఆర్థిక వనరులను అధికం చేసి కోటాను కోట్ల పేదల పరిస్థితులను బాగుచేసేందుకు, పారిశ్రామికంగా ముందుకు పోయేందుకుగాను, మూసిపేత పద్ధతులను వదలి, పరిష్కారమార్గాలను అవలంభించి, ప్రత్యామ్నాయ విధానాల ద్వారా ముందుకు పోవలసిందిగాను, రాష్ట్ర, దేశ అభివృద్ధికి పాటుపడవలసిందిగానూ విజ్ఞప్తి చేస్తూ, అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హౌస్‌ను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి శుక్రవారం ఉదయం 8.30 గం.లకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం 1.50 నిమిషములకు వాయిదా పడింది)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."